


25 న.పై
23-12-59



ప య న ం

ఫొటో: ఆర్. ఉదయభాస్కర్, రాజమండ్రి.


ప్రత్యేక త్రిగుణాచర్యతో
గూడియున్న మెక్లీన్స
పెరాక్సయిడ్ టూత్ పేస్టు
చాలా బాగుగా
* శుభ్రపరచును!
ప్రత్యేకంగా మెక్లీన్స్‌లోనున్న
'లైపాయిడ్' సాల్వెంట్ మీ పళ్ల
మీద యేర్పడు చుండే – మురికిని
క్రిములను గలిగియుండే పొర
పొరను నిర్మూలించును. ఈ
పొరను కరిగించుటవల్ల మెక్లీన్స్
మీపళ్లను బాగుగా శుభ్రపరచును.
1
చాలా బాగుగా
* తెలుపుజేయును!
మెక్లీన్స్‌లోనున్న ప్రసిద్ధమైన
"పెరాక్సయిడ్" మీ పళ్లకు
గల వికృతమైన మాగులను,
గారపట్టిన రంగును తొలగిం
చును—అందువల్ల వాటిని మెరిసే
టట్లు తెల్లగా జేయును.
2
మెక్లీన్స
*
బాగుగా కాపాడును!
మీరు మెక్లీన్స్‌ను వ్యయముగా
వాడి దానియొక్క సుప్రసిద్ధ
మైన రుచిని ఆస్వాదనమును కను
గొనండి. ఇది పనుచిగుళ్లను
ఉత్తేజ పరచి, దంతక్షయమును
కలిగించే క్రిములను నిర్మూ
లించును.
3
బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును +
బాగుగా కాపాడును
ఈ మూడు గుణముల సుప్రసిద్ధమైన కూడిక మీకు త్రిగుణ
చర్యను గలిగించును, ఇది మెక్లీన్స్‌లోమాత్రమే ఉన్నది!
అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంత
మైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స కొనండి!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 15

23-12-59
బుధవారం

వికారి మార్గశిర బహుళ అష్టమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం : పద్మశ్రీవారి శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యంలో ఎస్. వరలక్ష్మి.

ఉత్తరాలు

!

"ఏ హాయ్ కనిపించ దేమా డే ళాక్!" కార్టూన్ చాలా బావుంది. 1959 లో వచ్చిన కార్టూన్లలో ఇదేగొప్పది. దీన్ని (ఆ తెలుగువాక్యాన్ని అనువదించి) వివిధభాషల పత్రికల్లో వేయించమని కోరిక. తెలుగులో ఇంత చక్కని కార్టూన్ రావడం నిజంగా ఆశ్చర్యమే. క. వి. గారికి ధన్యవాదాలు.

వి. యస్. శర్మ
(న్యూఢిల్లీ)

శ్రీ. లేటవ నాగరత్న సత్యం గారు కళ్ల ప్రాముఖ్యంపై చాలా బాగా వ్రాశారు. సినీతారలను అధికంగా చూసి నందువల్లనూ, గ్రహణ సమయాలలో సూర్యుణ్ణి ఏక తతో చూడుటవల్లనూ, డిటెక్టివ్ నవలలు వ్యామోహంగా విధి విరామం లేకుండా చదువుటవల్లనూ నేత్రదృష్టి మందగించిన వారనేకులను మనం ప్రస్తుతం చూస్తూనే వున్నాము. కోటిబోమ్మాళి "సుశీల" వ్రాసినదాన్ని బట్టి చూస్తే పురుషద్వేషి అనుకోవాలి. కాని ఆమె ఆంధ్ర దినపత్రికలో సంపాదకీయానికి పైన ఉండే కందపద్యాన్ని ఓసారు తిలకించి మరీ వ్రాయాలి. అయినా పరనింద దోషం సుమండీ!

బి ట్రా సూర్యనారాయణ మూర్తి. (కాకినాడ)

పునర్జన్మ

మిస్ ముంతాజ్ బేగం, కాకినాడ. తన లేఖలో 'అందరూ పెళ్ళి అనే విషయం మీదనే వ్యాసాలు రాస్తున్నారు. అంతకన్నా ఇతరవిషయాల మీదవ్యాసములు వ్రాయటం చేతకాదా? లేక, ఇంకే వ్యాసములు కనబడలేదా?' అని వ్రాశారు. కాని చేతకాక కాదు. మీరు ముఖ్యంగా ఒక విషయం గ్రహించాలి. ఏమిటంటే, ఈ నాగరిక యుగంలో, అనేకమందికి పెండ్లి పెద్ద సమస్య. అందుకు కట్నం ఒక పెద్ద కారణం. అందు చేత పెళ్ళి అంటే రెండు అక్షరాలే కాదు నిజంగా ఈ కాలంలో పెళ్ళి స్త్రీకి రెండవ జన్మవలె తయారైంది.

మాల్యావరపు జగదీశ్వరి.
(సిద్దిపేట మెదక్ జిల్లా)

(64-పేజీ చూడండి)

పెల్లుబికే ఉత్సాహం—
—ఒళ్ళుమండించే ధరలు

శీతకాలం అనికూడా సందేహించకుండా, మండిపోతున్నాయ్ రాజధానిలో ధరలు.

ఈ ధరల వేడికి దుకాణాల్లో వస్తువులు మరీ మరీ సంకోచం చెందుతున్నాయ్. చివరికి చూస్తే - సైన్సు మేష్టర్లు చెప్పిందంతా అబద్ధంలాగే కనుపిస్తోంది.

ఈ మాట గట్టిగా చెప్పడానికి వీల్లేదు: ఈ వారం 'కబుర్ల'లో చదివినవారు, చదివితే చదివేరు, మరెక్కడా అనకండి. వింటే, అధికారులు 'అట్టే' వస్తువులకి ధరలే లేవు' అనవచ్చు 'ధరలు ఇంతేనా ఉన్నదికి ఇంకా పెరగాలి!' అనచ్చు. ఇంకో ప్రమాదం ఉంది. సెక్రటరీలను పిలిచి చూడవోయ్ సెక్రటరీ(లు)! ధరలు పెరిగాయంటున్నారు. సహాలక సంఘాల ద్వారా పంచి పెట్టించు' అనచ్చు. అంతే! పంచదార లాగే కనపడకుండా పోతాయ్ వస్తువులు.

రాజధాని కబుర్లు

ప్రతినిధి

అక్టోబర్, 1956,లో— అంటే ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు - మూట ఇరవై శేర్ల బియ్యం ధర 56రూ: ఈ డిసెంబర్‌లో అదే బియ్యం రు 90కి 92కి మధ్య అమ్ముతూంది. ఇది కేను రాసే సమయానికి! మీరు ఇది చదివే సమయానికి ఇంకా ఎక్కువ కావచ్చు. కందిపప్పు అప్పుడు రూపాయికి 4 శేర్లు. ఇప్పుడు శేరు 81 నయాపైసలు. చింతపండు అప్పట్లో రూపాయికి 4 శేర్లు: ఈనాడు శేరు 2 రూపాయిలు. (కన్నీళ్ళున్నవారు కార్చండి; గుండెలుండి, తప్పలేదను కుంటే, బాదుకోండి!) వెల్లం రూపాయికి రెండు శేర్లు ఇచ్చి, మిర్చి శేరు రూపాయన్నరకిస్తే అప్పట్లో, ఇప్పుడు ఆ రెండూ శేరు 94 నయాపైసలకి, రు 2.75 న.పై.లకి ఇస్తున్నారు. రూపాయికి పదే శేర్లు దొరికే ఉల్లిపాయలు, నాలుగు శేర్లు దొరుకుతున్నాయ్ ఇప్పుడు. శేరు అరరూపాయికి దొరికే పల్లీ (వేరుశెనగ)గుండ ఈనాడు శేరు రు 1.47 న. పైసలైతేగాని దొరకడం లేదు. ఎక్కువైపోయిన వైత్యం ఎక్కిస్తోంది. రూపాయికి దొరికే ధనియాలు రూపాయన్నరకి, రూపాయి డెబ్బైఐదు నయాపైసలకి దొరుకుతున్నాయి.

ఈ వస్తువులు ఉదాహరణకి తీసుకున్నాను. రాజధానిలో ధరల పరిస్థితినిబట్టి పౌరులూ ఉదాహరణకే కొనుక్కుంటున్నారు వస్తువులు. వాసన చూడ్డానికే ఉపయోగిస్తున్నారు.

అంచనాలు తప్పుదారిని పెడతాయి మనల్ని సాధారణంగా. అంచనాలు వేసే, మనల్ని ఈ పరిస్థితికి తెస్తున్నారు పాలకులు. ఆరడుగుల పొడవువాడు, నాలుగడుగుల పొడవువాడు కలిసి పోతూంటే, సరాసరి కట్టి, 'ఫరవాలేదులే! నాలుగున్నర అడుగులే లోతుంది నది. మునగరు నడవండి' అని ప్రోత్సాహించేసి పంపించాట్ట ఒక సంఖ్యాశాస్త్రవేత్త. ఇవన్నీ తెలుసుంటే, రాజధాని పౌరుల అలవాట్లను ఆ మామూలీగా అంచనా వేసి, ఐదుగురుగల కుటుంబానికి రు 26.75 నయాపైసలకి లభ్యమయ్యే వస్తువులు ఈ నాడు రు 41.88 న.పైలకు దొరుకుతున్నాయని లెఖ్ఖ వేశాను. ఎంతో ఎక్కువ కాలేదు ధరలు: మాటికి 56 శాతం మాత్రమే!

అంత లెక్కేసి—ధరలు తగ్గాయంటుం కేమో చూడాలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

'భూతద్దంలోకి....'

ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ఆంధ్రాభ్యుదయోత్సవాలు డిసెంబర్ నెలలో జరుగుతాయి. ఉత్సవాలన్నీ మనల్ని అభ్యుదయ పథంలోనికి కొనిపోతే, మనం అంతా ఈ పాటికి అధమం ఇరవై ఒకటో శతాబ్దంలో షికార్లు చేస్తూ ఉండవలసింది. హైదరాబాదులో ఈ ఉత్సవాలు జరగడం ఇది ఐదో సంవత్సరం. ఏయేటికాయేడాది పదవుల కొరకు జరిగే ఎన్నికలు విద్యార్థుల్లో కలహాలకు దారితీయడం పరిపాటైపోయింది. రానురాను అధ్యాపకులు కూడా ఎన్నికల సంరంభంలో దిగడం, తమ విధులు బాధ్యతలు తామే మరచిపోవడం జరుగుతూంది.

ఒకప్పుడు డా॥ ఎస్. వి. సుబ్బారావు ప్రభృతుల పర్యవేక్షణక్రింద ఉత్సాహంగా జరిగేవి ఈ ఉత్సవాలు. తరువాతి సంవత్సరాలలో కోశాధికారిగా వ్యవహరించిన ఒక అధ్యాపకుడు ప్రధానాధ్యాపకుడై, ఒక కళాశాల వ్యవహారాలలో ఆయన నిర్వహించిన పాత్ర, విచారణ సంఘ నియామకానికి దారితీయడం జరిగింది. రతుకళటశాఖ దర్యాప్తు చేస్తూందని వార్తలు కూడా పత్రికల్లో ప్రచురితమయ్యాయ్. ఆ విచారణ సంఘ నివేదిక ఉస్మానియా షెల్ఫుల్లో భద్రంగా ఉన్నట్లుంది. దర్యాప్తు ఏమైందో పోలీసుశాఖ పైళ్ళు వెదకాలి.

రెండు సంవత్సరాల క్రితం 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' ఉత్సాహంతో విద్యార్థులకి అభినందనలు తెలిపింది: ఆ సంవత్సరం జరిగిన ఉత్సవాల లెక్కలు తృప్తికరంగా తేలినట్లు కనపడదు. ఒకరిద్దరు అకార్యకర్తల వల్ల కార్యకర్తలందరికీ చెడు పేరు వస్తుంది.

ఈ సంవత్సరం కార్యక్రమాలు డిసెంబర్ 17, 18, 19, 20 తేదీల్లో జరుగుతాయ్. ఈ సంచిక పాఠకులను చేరేసరికి ప్రారంభమౌతాయ్ కార్యక్రమాలు. నిర్వహణా పద్ధతిని గురించి సూచనలు చేయడంవల్ల ప్రయోజనంలేదు. పదిహేడో తేదీలోపల విద్యార్థులు ఎంత ఉత్సాహం చూపుతున్నారో, ఇరవైయ్యో తేదీ అనంతరం కూడా అంతే ఉత్సాహం చూపగలరు విద్యార్థులు - అని అభిమానుల విశ్వాసం. ఈ విశ్వాసానికి బలం చేకూర్చవలసిన బాధ్యత ఉత్సాహపరులైన కార్యదర్శులది, కార్యకర్తలది.

ఈ సంవత్సరం స్థానిక, సాహిత్య, ప్రచార కార్యదర్శులుగా జి. మోహన్ రావు, జి. మనోహరరావు, వి. రామారెడ్డి ఎన్నికైనారు. వినోద కార్యదర్శిని కుమారి నాయని కోటీశ్వరి. అధ్యక్షులు: డాక్టర్ మధుసూధన్ రెడ్డి, ఆర్థికసమితి కన్వీనర్: ఎం. ఎల్. నరసింహారెడ్డి, సభ్యులు: నారాయణ్‌కరన్ రెడ్డి, రాధాకృష్ణ, కె. నరసింహారావు, జి. వెంకటేశ్వరరావు. ప్రధాన సంచాలకులు: యం. గోపాలకృష్ణనాయుడు, టి. సుబ్బారావు.

అభ్యుదయ కళాసమితి:

డిసెంబర్ మూడవ తేదీ రాత్రి చిల్లర మనుష్యుల అల్లరి తప్పించుకోడం కోసం పరోజినిహాలులో అ. క. స. ప్రదర్శించిన 'శాంతి' చూస్తూంటే ఆ 'నాటిక'లో

(55-వ పేజీ చూడండి)



స్నేహసద్భావాల వ్యాప్తి, శాంతి సాధనలక్ష్యాలుగా ఏకాదశదేశయాత్రసాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు భారతరాజధాని డిసెంబరు 9 న అఖండమైన స్వాగతమిచ్చింది ఇంతటి మహాసన్నివేశం ఏఅమెరికన్ అధ్యక్షుడూ ఎరగడు అనిఅతిథులు అన్నారు. ఆనాటి జనసందోహాన్ని అదుపుచేయడానికి జవహర్‌లాల్ నెహ్రూకూడా బందోబస్తు బలగంలోకలయ తిరగవలసి వచ్చింది.

అమెరికా అధ్యక్షునికి అఖండస్వాగతం

పాతికవేల పతాకాలు ఎగురవేస్తూ

పది హేను లక్షల మంది హర్షధ్వానాలు

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ భారతదేశానికి వచ్చేటప్పుడు ఆయన మంచినీళ్లు ఆయనే తెచ్చుకున్నారు. ఆయన తన బావిలో నీరుతప్ప వేరే మంచినీరు పుచ్చుకోరు. అమెరికాలో ఉన్నప్పుడూ అంతే.

జీప్‌పై 'దండ'యాత్ర

పాలం విమానాశ్రయంలో జీప్ దిగినప్పుడు ఆయన అవస్థ చూడాలి. అసంఖ్యాకంగా ఆయన మెడలో వేసిన పూలదండలకు ఆయన వంగిపోయారు. వేసేది వేస్తుండగా తీసేది తీసివేయడానికి సహాయకులు తోడ్పడ్డారు. మొదట్లో వేసిన కొన్ని పూలదండలు మోకాళ్ళ క్రిందిదాకా వచ్చాయంటే నమ్మండి ఇలాగే కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ మరో పెద్దదండ మెళ్లో వేయబోగా ఇప్పటికే ఒక ప్రతిమించిందని ప్రక్కన సహాయకుడు మంత్రి చేతుల్లోంచి ఆదండను తానే లాగేసుకున్నాడు.

జనపథ్ వద్ద జీపు కారు తిరుగుతుండగా శాంతికి చిహ్నంగా పావురాలు ఆకాశంలోకి విడిచిపెట్టబడ్డాయి. పోలీసులకూ, అధికారులకూ జనాన్ని ఆపడం అసాధ్యం కాగా, ప్రధాని శ్రీ నెహ్రూ, బక్షీ గులాం మహమ్మద్, ఇతర కేంద్రమంత్రులు కారు దిగి వెళ్ళి జనాన్ని వెనకకు నెట్టవలసివచ్చింది కూడా. ఈ గడబిడలో కేంద్ర మంత్రివర్గంలో ప్రముఖమంత్రి ఒకరు కారు కదలకపోగా సుదూరం నడిచి ఇల్లు చేరవలసి కూడా వచ్చింది.

ఐక్—స్వామి:

భారత—అమెరికా స్నేహసౌభాగ్యాలకు చిహ్నంగా మద్రాసులో కృష్ణస్వామి అనేఆయనతన పసికందు పేరు 'ఐక్ స్వామి' అని పెట్టుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ తొమ్మిదవ తేదీ సాయంకాలం ఢిల్లీ వచ్చారు. ఢిల్లీ ఈ వారమంతా ఆయన రాకతో వేడుకగా ఉంది. మన హుందాకు, అటు అతిథి గౌరవానికి తగినట్లుగా అఖండ స్వాగతం ఇవ్వబడింది. పది దేశాలలో పర్యటిస్తూ శ్రీ ఐసెన్‌హోవర్ మన దేశానికి రావడంతో ప్రాచ్యదేశాలపట్ల అమెరికా అవలంబిస్తున్న విదేశాంగ విధానంలో నూతన ఘట్టం ప్రారంభమైనదని పరిశీలకులు చెబుతున్నారు. న్యూఢిల్లీ, పారిస్‌లలో ఆయన జరిపే చర్చలు ఈ పర్యటనలో చరిత్రాత్మకమైనవి కావచ్చు.

రష్యాతో స్నేహపూర్వక సమాలోచనలకు ఇప్పుడు వీలు కలిగిందని అమెరికా అధ్యక్షుడు భావిస్తున్నారు అలాగే ఆసియా, ఆఫ్రికా దేశాల ఎదుర్కొంటున్న సమస్యలపైకూడ చర్చలు జరిపేందుకు తగిన మార్గాలు ఆయనే కనిపెట్టాలి

ఆసియా, ఆఫ్రికా దేశాలలో శాంతి ఏర్పడాలన్నా ముందు ఆర్థికాభ్యున్నతి సత్వరం కలగాలి. ఇంతకూ శ్రీ ఐసెన్‌హోవరు ఆసియా దేశాల అభ్యున్నతికి 'మార్షల్ సహాయ పథకం' క్రింద ఏమైనా అదనపు సహాయం చేయగలరా అనేది ఇక్కడి రాజకీయ వలయాలలో ప్రధాన చర్చనీయాంశంగా

ఉన్నది. ఒక్క మూడో ప్రణాళికకే ఏటా నూరుకోట్ల విదేశీద్రవ్యం కావలసిఉంది.

అయితే కొందరు నిత్యశంకితులు మరో విధంగా ఊహాగానం చేస్తున్నారు రాబోయే ఎన్నికలలో రిపబ్లికనులకు విజయం సాధించే నిమిత్తం మాక్మిలన్ లాగా శ్రీ ఐసెన్ హోవరు సైతం ఈ పర్యటన చేస్తున్నారని వీరి అభిప్రాయం. రెండు యుద్ధాలతో విసిగిపోయిన అమెరికనులకు మళ్ళీ యుద్ధం అక్కరలేదు వారి భావాలకు అనుగుణంగా శ్రీ ఐసెన్‌హోవర్ శాంతిదూతగా ఈ విదేశ ప్రయాణం పెట్టుకున్నారని వీరంతా నమ్ముతున్నారు. యుద్ధం నిజంగా ఎవరికి కావాలి?

ప్రపంచంలో నేడుగల ఉద్రిక్త పరిస్థితులు తగ్గించే ఏ చర్యలు తీసుకున్నా ఐక్ ప్రభుత్వం అమెరికన్ ఎన్నికలలో నెగ్గడం ముమ్మాటికీ తథ్యం! దానికి బ్రిటన్‌లో మాక్మిలన్ విజయమే నిదర్శనం

* * *

అమెరికాలో పర్యటించవలసిందిగా రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను ఐక్ ఆహ్వానించగలరని న్యూఢిల్లీ రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. మిగిలి ఉన్న పదవీకాలంలో డాక్టర్ ప్రసాద్ అమెరికా పర్యటనకు అవకాశం తక్కువే నని భావించాలి. తిరిగి ఆయన ఎన్నికయితే ఇది సంభవం కాగలదు.

అమెరికా అంతటా 1960 లో ఎన్నికలు జరుగుతాయి. జాన్‌నుంచి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు లాంఛనానికి మాత్రమే అధ్యక్షులుగా ఉంటారు. ఎన్నికలు గలిచే దాకా అంటే పార్లమెంటులో బడ్జెటు సమావేశాల దృష్ట్యా జూన్‌లోగా రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అమెరికా ప్రయాణం సాధ్యపడక పోవచ్చు. కాగా 1961 లో భారత్ అంతటా ఎన్నికల కోలాహలం!

ఈవారం రాష్ట్రపతి తమ బాధ్యతలనుంచి ఒకవారం సెలవు తీసుకుంటారని ఒక పత్రిక ప్రకటించింది. అయితే దీనికేమీ ఆధారం లేదు. దీనికీ భారతప్రభుత్వం విధానాలకీ కార్యక్రమాలకీ ఏమీ సంబంధం లేదని, కేవలం వ్యక్తిగతమైనదేనని అభిజ్ఞులు అంటున్నారు.


* * *

డిశంబర్ పదకొండవ తేదీని ప్రారంభమైన ప్రపంచవ్యవసాయ ప్రదర్శనలో 'అమెరికా మేలా'ను రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూలతో శ్రీ ఐసెన్‌హోవర్ సందర్శించారు.


ఈ అమెరికా జాతీయ ప్రదర్శనం 25 లక్షల వ్యయంతో ఏర్పాటయింది. అమెరికన్ కుటుంబ పాలనం, ఆహారం, స్వేచ్ఛా, స్నేహం గూర్చిన వివరాలు కళ్ళకు కట్టినట్లు ఇందులో ప్రదర్శిస్తున్నారు.

ఒక శతాబ్దం వెనక అమెరికాలో ఉపయోగించిన వ్యవసాయ పరికరాలు కూడా ఇందులో ప్రదర్శిస్తున్నారు. సంయుక్త రాష్ట్రాలలోని వ్యవసాయాభివృద్ధి ప్రణాళికల స్వరూప చిత్రణ కూడా ఈ ప్రదర్శనలో ఉంది. మిషిగాన్, డీర్‌బర్న్‌లలోని ఫోర్డ్ మ్యూజియంనుంచి ఈ పరికరాలు అప్పుగా తెచ్చి ప్రదర్శిస్తున్నారు.

తరువాత ప్రధానాంశం 'ప్రపంచంలో గోధుమపంట. ఇతర దేశాలలోని గోధుమ పంటపై ఆధారపడి గోధుమనుంచి తొగ నిదాన పదార్థాలు, ఉపబండారాలు అమెరికా ఎలా తయారు చేస్తున్నదీ తెలిపే



30 వేలమందితో క్రిక్కిరిసిపోయిన పాలం విమానాశ్రయంలో భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, పార్లమెంటుసభ్యులు, విదేశరాయబారులు (చాలమంది ప్రముఖులు రద్దీవల్ల వేదికి రాలేకపోయారు. అమెరికా రాయబారి ఎల్స్వర్త్ బంకర్ నడిపిస్తూవుండగా ఒక జర్నలిస్టు యువతి సుత్రించితిన కారులో తీసుకువచ్చింది) స్వాగతం చెప్పారు. తమ సమాధానంలో ఐక్, అమెరికా ప్రగాఢంగా శాంతిని ఆకాంక్షిస్తున్నదని అన్నారు.



అమెరికన్ అధ్యక్షులందరి దేశయాత్రా ప్రమాణాలనూ మించిపోయిన ఈ ప్రపంచ యాత్ర (22,370 మై)లో ఐక్ ఎక్కువరోజులు (మొత్తం 19 లోనూ) ఉన్నది ఢిల్లీలోనే(4 రోజులు) రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి శ్రద్ధాంజలి ఘటిస్తూ 'హేరామ్' అన్నమాటకు అర్థం అడిగి తెలుసుకొన్నారు. 'యావత్ప్రపంచానికీ భారతభూమి గౌరవనీయమైనది...' అని ఐక్ సభలో అన్నారు.



"GOKUL"
SANTOL
TOILET POWDER
"T.S.R."
GOKUL
SANDAL WOOD
TOILET POWDER
ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని క్రొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!
గోకుల్ కాంఫోర్ టాయిలెట్ పౌడరు :
గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు
టి.యస్.ఆర్ & కో, కుంబకోణమ్
C.L. Mani

★ న్యూఢిల్లీ లేఖ ★

'నమూనా భూగోళం' ఇందులో ప్రదర్శిస్తున్నారు.

గోధుమ, మైదాలనుంచి పరిశుభ్రత ఆహార దినుసులు తయారు చేయడం, గోధుమ పంటలో క్రొత్త రికార్డులు సాధించేటంగను కలసిన వ్యావసాయిక పద్ధతులు కూడా 'అమెరికా మేలా'లో ప్రదర్శిస్తున్నారు.

కోళ్ళ పెంపకం, పశుపాలన, రసాయన ఎరువుల తయారీ, ఉపయోగం, వీటన్నిటిలో జరుగుతున్న పరిశోధనలు ముఖ్యంగా ఇక్కడ ప్రదర్శిస్తున్నారు ఈ పరిశోధనవల్ల కలిగిన ఫలితాలు చాలా గొప్పవి. ఆవులు మన దేశంలోకన్న చాలా ఎక్కువ పాలు యిస్తున్నాయి. ఏడాదికి 6000 పౌనుల రాబడి పీటమీద ఉంటుంది. ఎటూ కోళ్ళు 250 దాకా బలమైన మంచి గుడ్లు పొదుగుతున్నాయి.

రసాయనిక ఎరువులూ, వ్యవసాయపు మందులవల్ల పంటల ఉత్పత్తి ఎక్కువ కావడం, భూమి మరింత సారవంతం కావడం జరుగుతున్నది. తెగుళ్ళవల్ల, పురుగులవల్ల వృధా అయ్యేపంట తగ్గుతున్నది.

పరిశోధన కేవలం పరిశోధనాగారాలలో నేకాక రైతుకు తన సాగుబడిపొలంలో ఎలా ఉపయోగించి లాభకారిగా ఉంటున్నదో 'అమెరికా మేలా'లో చూడవచ్చు.

ఈ వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమంలో "4-హెచ్ క్లబ్'లకు చెందిన యువతీ యువకులు కూడా చాలా కృషిచేసి మంచి ఫలితాలు సాధించారు. ఈ 'ఫోర్-హెచ్" సమితికి చెందినవారు అనేక కొత్త పద్ధతులు అవలంబించి ప్రయోజనాలు జరుపుతూ ఉంటారు.

అణుశక్తి విభాగమందిరంలో సాంకేతిక సమాచారకేంద్రం ఏర్పాటు అయింది. శాస్త్రవేత్తలు ఇందులో చర్చలు జరుపుకోవచ్చును. అంతేగాక ఇక్కడ అణుజని

భారతదేశానికి అమెరికా సహాయం


రెండవ ప్రపంచయుద్ధానంతరం ఆర్థికంగా అమెరికా, తక్కినదేశాలన్నిటికంటే, పోలికకూడా లేనంత, ఎక్కువ అభివృద్ధి సాధించినట్లు బాగా తేలిపోయింది. యుద్ధంవల్ల దెబ్బతిన్న యూరోప్ దేశాలకు ముఖ్యంగా మార్షల్ ప్లాన్ద్వారా ప్రపంచంలో తక్కిన దేశాలకు అనేక పథకాలద్వారా అమెరికా సహాయంచేసింది. ఈ దేశాల అభివృద్ధికి ఆ సహాయం చాలా తోడ్పడింది.

భారతదేశానికి అమెరికా ప్రభుత్వం ఎంత సహాయం ఇచ్చింది ఈ క్రిందిపట్టిక తెలుపుతుంది. అప్పుగా ఇచ్చినవాటిలోకూడా బకాలు పుచ్చుకోవలసిన తీరిక ఇంచుమించు ఊరిక ఇచ్చినట్లే భావించవచ్చు (పట్టికలో 1, 2, 6, 7 పద్దులలో కొంత ఊరిక ఇచ్చినది) అన్ని సంఖ్యలూ కోట్ల డాలర్లలో ఇవ్వబడినవి.

అప్పులు (డాలర్లుగా తిరిగి ఇవ్వవలసినది)	—34.16
,, (రూపాయలుగా తిరిగి ఇవ్వవలసినది)	—83.17
గ్రాంట్లు	61.05

గమనిక : ప్రభుత్వేతరసంస్థలు ఇచ్చిన సహాయం ఇందులో చేర్చబడలేదు.

వివరణ	గ్రాంట్లు	అప్పులు: డాలర్లుగా తీర్చేది	అప్పులు: రూ.లుగా తీర్చేది	మొత్తం
1. టి. సి. ఎం. పథకం క్రింద ఇచ్చినవి (TCM)	30.91	—	15.00	45.91
2. వ్యవసాయానికి సంబంధించిన సహాయం (1. PL. 480)	19.27	—	48.67	67.94
3. "అభివృద్ధి ఋణం" (DLF)	—	—	19.50	19.50
4. ఎక్స్పోర్ట్-ఇంపోర్ట్ బాంక్ అప్పు	—	15.19	—	15.19
5. గోధుమ-అప్పుగా ఇచ్చినది	—	18.97	—	18.97
6. క్షామ నివారణకి ఇచ్చినది	1.04	—	—	1.04
7. స్వతహాగా వ్యవసాయ పరికరాలను పంచిన సంస్థలనుంచి (PL 480. III)	9.83	—	—	9.83
మొత్తం	61.05	34.16	83.17	178.38



ఢిల్లీ విశ్వవిద్యాలయం, అమెరికా అధ్యక్షుడికి గౌరవపురస్సరంగా 'డాక్టర్ ఆఫ్ లా' బిరుదునిచ్చి సత్కరించింది.

యంత్రాన్ని, గామా ఇర్రాడియేషన్ యంత్రాన్నికూడా ప్రదర్శిస్తున్నారు.

రష్యా ప్రదర్శనం

రష్యన్ వ్యవసాయప్రదర్శన విభాగంలో 70 రకాల ట్రాక్టర్లూ, ఇతర వ్యవసాయిక పరికరాలూ ప్రదర్శింపబడుతున్నాయి. స్వయంచోదక అణుశక్తితో నడిచే 'హార్వెస్టర్ కంబైన్"కూడా ఇక్కడ చూపిస్తున్నారు. ఇది పత్తినికూడా పోగుచేస్తుంది. రోజుకి ఏడెనిమిదిరకాల చేలలో ప్రత్తిని పోగు చేసే ఈ యంత్రం ప్రేక్షకులను ఆశ్చర్యంలో ముంచుతూ ఉంటుంది.

ఈ విభాగంలో ఎక్కువభాగం ధాన్యపు వ్యవసాయ విధానాల ప్రదర్శనకు కేటాయించారు. ఇక్కడకటిన ఒక మందిరంలో 73 రకాల ధాన్యవిశేషాలను సందర్శించవచ్చు.

నేరమూ శిక్షా

అడుసూల రాజ్యలక్ష్మి



అవమానభారంతో కృంగిపోతున్న వర్ధనికి ఆపైన మాట లేమీ వినిపించలేదు. తిన్నగా బైటికివచ్చి వాకిట్లో తనకోసం కాచుకున్న బండిలో ఎక్కి కూర్చుంది. బండి సాగిపోతున్నకొద్దీ ఆమె గుండెల్లో ఆవేగం అధికమవసాగింది. తను పుట్టినదగ్గర్నుంచి ఇంతవరకూ ఎప్పుడూ ఒంటరి ప్రయాణం చేసిఎరుగదు. ఈ బండివాడు కాస్తా స్టేషనులో దించేస్తే ఏంచెయ్యాలో తోచకుండా వుంది. అమ్మగారింటికి ఎలా చేరుకోవాలో. వాళ్ళడిగే ప్రశ్నలకు ఏమని సమాధానమివ్వాలో అర్థంకాకుండా వుంది.

బండివాడు స్టేషను వచ్చిందని చెప్పగానే ఆలోచనలనుంచి తేరుకుని గబగబా బండి దిగింది. బండిలోనుంచి పెట్టె దింపించుకుని స్టేషనులోకి నడిచింది. స్టేషనులోనికప్పుడే వచ్చిన రైలుబండి తనకోసమే ఎదురుచూస్తున్నట్టు నల్లటి పొగలు గ్రక్కుతూ నిలబడింది. ఇంజను ఒకప్రక్కనుంచి తెల్లని ఆవిరి 'బూష్' మని బయటకు వస్తోంది... మంచి — చెడులా తెలుపూ నలుపూ... గబగబా టిక్కెట్టు తీసుకుని రైల్లో కొచ్చి పడింది వర్ధని.

పెట్టెలో అడుగెట్టిందే తడవుగా అమ్మలక్కల కళ్ళన్నీ ఆమెమీదనే కేంద్రీకరించాయి. అంతమంది ఆడవాళ్ళు చేరితే ప్రశ్నలకేమి కొదవ. 'ఎవూరెళ్తావమ్మాయి' 'మీదెవూరమ్మా?' 'మీవారు రాలేదా?' 'ఒక్కదానివే ఎట్లా వెడతావ్' అందో మధ్య వయస్కురాలు. ఆవిడ అత్తగారు కాబోలు యింకో ఆవిడ అందుకుంది.

“ఆ! ఈ కాలపు కుర్ర గుంటలకి ఒకళ్లతోడు కావాలని ఏముంది. ఎంతెంత దూరమైనా సునాయాసంగా వెళిపోతారు. మా రోజుల్లో యిట్లా బయలుదేరేవాళ్ళమా ఎంత ప్రాణం మీదికొచ్చినా! ఏమిటో ఈకాలం పిల్లలు.” అంది. వర్ధనికి ఒంటిమీద తేళ్లూ, జెర్రులూ ప్రాకినట్టయ్యింది. బండి కదలగానే ఎవరితోనూ మాట్లాడకుండా కిటికీలో తలపెట్టి బయటకు చూస్తూ ఆలోచనల్లో మునిగిపోయింది.

తలపులు మూడు సంవత్సరాల వెనక్కు తరలి వెళ్లాయి.

* * *

ఆరోజు యిల్లంతా హడావిడిగా వుంది. పెద్దలూ, పిన్నలూ, చుట్టాలూ సందడిగా అటూ యిటూ తిరుగుతున్నారు. ఆరోజే వర్ధనికి బంతిరోజు. వర్ధనికి అదోలా ప్రాణం గాలిలో తేలిపోతున్నట్టు అనిపించింది.

“మన వర్ధనికూడా పెద్దాళ్లలో కలిసిపోయిందర్రా. దానికి కూడా ఎవడ్నో చూసి ముడిపెట్టేస్తే మంచిది” అంది అమ్మమ్మ బోసినోరు తెరిచి నవ్వుతూ.

“పోవే అమ్మమ్మా నువ్వెప్పుడూ యింతే” అంటూ వర్ధని గదిలోకి పరుగుతీసింది. గదిలో ఏదో పుస్తకం చదువుకుంటున్న బావ—

“వర్ధనీ! ఇంక నీ పరుగు చాలించి, నడక నేర్చుకో” అన్నాడు. ఇంక యిక్కడ కూడా లాభం లేదని మెదలకుండావచ్చి వసారాలో కూర్చుంది.

ఆరోజంతా, అక్కా, బావా, ఇంకా యితర బంధువులతో వర్ధని [illegible] ముగిశాయి. వర్ధనిని చక్కగా అలంకరించి, మండపంలో కూర్చోబెట్టి అమ్మలక్కలంతా పాటలు పాడారు.

సాయంత్రానికి చుట్టాలంతా ఒక్కొక్కళ్ళే సర్దుకుంటున్నారు. వెడుతూ వెడుతూ వర్ధని పెదనాన్నగారు తమ్ముణ్ణి పిలిచి “ఒరేయ్ సుబ్బణ్ణి! పిల్ల పెద్దదయింది కదరా. ఇన్నాళ్ళనుంచీ అంటే చిన్నపిల్ల. ఇహ ఏదో మంచి సంబంధంచూసి ముడిపెట్టడం మంచిది” అన్నారు.

“ఆ! ఏదోలే అన్నయ్యా! అప్పుడే కంగారేముంది. ఇంకొన్నాళ్లుచూసి చేద్దాం!” అన్నారు వర్ధని తండ్రి.

“సరే! నీ యిష్టం. మంచి సంబంధం వస్తే మట్టుకు వదలిపెట్టకు.” అని హెచ్చరించి పెదనాన్న వెళ్ళిపోయారు. ఆ రోజంతా సంతోషంగా గడిచిపోయింది వర్ధనికి.

రెండు రోజులు గడిచాయి.

మూడో రోజు—

అక్క పాప తీసుకుని మూల గదిలోకి పోయింది. ఆ రోజు సాయంత్రం వర్ధని తలంటుకుని చక్కగా ముస్తాబై గదిలో కూర్చుని పుస్తకం చదువుకొంటోంది. వెనకగా వచ్చిన బావజాడ తెలుసుకోలేకపోయింది. వెనకగా వచ్చిన బావ వర్ధని కళ్ళు మూశాడు. ఆమె గాభరాపడి “ఎవరూ?” అంది.

“ఉష్! గొడవ చెయ్యకు! నేనేలే,” అంటూ చేతులు ఆమె మొహంమీంచి తీసి ఎదురుగావచ్చి కూర్చుని ఆమెను ముద్దు పెట్టుకున్నాడు. వర్ధని కంగారుపడి, లేచి వెళ్ళబోయింది. అంతకుముందే తలుపు గడియపెట్టిన కృష్ణమూర్తి నవ్వుతూ, “వెళ్లు చూద్దాం! పిచ్చిపిల్లా! అలా భయపడిపోతావేం. ఇలా వచ్చి నే చెప్పినట్టు విను.” అంటూ ఆమె చెయ్యి పుచ్చుకున్నాడు. ఆమె కాదనలేక పోయింది. అతని వెచ్చటి కౌగిట్లో ఒదిగిపోయింది. ఆమె మంచి చెడ్డలు తప్పొప్పు లాలోచించగల స్థితిలో లేదు...

ఏడో రోజునే అక్కా, బావ ప్రయాణమై వెళ్ళిపోయారు.

వెళ్ళేటప్పుడు బావ తనవంక వెకిలిగా చూసి నవ్వి “వెళ్ళొస్తానే మరదలు పిల్లా!” అన్నాడు. కానీ తనుమటుకు అతని మొహం చూడలేక పోయింది. అసహ్యించుకుంటూ పోయి మంచంలో కూలబడింది.

* * *

నెల తిరిగేసరికి వర్ధనిలో లక్షణాలు మారసాగినై. ఇవన్నీ తల్లి గమనిస్తూనే వుంది. కాని ఆమెకు అర్థం కాలేదు. వర్ధనికిమట్టుకు మొదట్లో అర్థం కాలేదు కానీ—తరువాత

తెలుసుకో సాగింది. అనవసరంగా మొహం తిరగటం, వికారం, వాంతులు కావటంతో దిగులు పట్టుకుంది. తల్లికి కూతురులో యీ మార్పెందుకు కలిగిందో అర్థం కాలేదు. ఇంట్లో తండ్రితో గోల పెటసాగింది. "అమ్మాయికి ఏదో నీర్సం పట్టుకుంది. కాస్త డాక్టరుకు చూపెటండీ. పిల్ల బొత్తిగా నీర్సించి పోతున్నది." అంటూ వచ్చింది. మాటలో మూడు నెలలు గడిచాయి. వర్ధని లో మార్పు బాగా కనిపించసాగింది వళ్లు లావెక్కింది. ఇంట్లో తల్లి ఇదంతా గమనిస్తూ కూడా కూతురిమీద 'అంత' అపవాదు వేయలేక, కూతురి ఈ మార్పు తెలుసుకోనూ లేక బాధపడసాగింది. సరే. ఆ జబ్బేమిటో తెలుసుకోవాలని హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు.

లోపలంతా వచ్చే పోయే సందడి చూస్తుంటే వర్ధనికి కళ్ళు తిరగసాగినయ్. తన జీవితంలో రాబోయే పరిణామం ఎటు వంటిదో, ఇంకా పూర్తిగా పద్నాలుగేళ్లు నిండని వర్ధనికి అర్థం కాలేదు. కొంత మందిలో కొన్ని కొన్ని పరిణామాలు తెలియకుండానే జరిగిపోవడం కద్దు. దానికి ఎవరు బాధ్యులు అనేది ఎవరికి వారే స్వయముగా తెలుసుకోవలసిన విషయం

కొంచెం సేపట్లో డా[illegible] వచ్చి "[illegible] మేమిటో"ని పరీక్ష చెయ్య[illegible] రూములోకి తీసుకువెళ్లాడు. కాసేప[illegible] వర్ధనితో తిరిగి బయటకు వచ్చి "ఏమీలే[illegible] అంతా సవ్యం గానే ఉంది. కాస్త బల[illegible] టానిక్కులు యిప్పిస్తే సుఖంగా పురుడ[illegible]తుంది. అయినా ఇంత చిన్న వయసులో [illegible]యింది — ఆరోగ్యాలు [illegible] నికి తప్ప," అని విదిలించుకుని వెళ్ళిపో[illegible] డాక్టరు. ఆయన వెనకాలే తండ్రి [illegible]ంత్రంలా నడిచాడు.

వర్ధనికి తలమీద [illegible] అలాగే బెంచీమీద కూల[illegible]ంది. ఆ తల్లి బాధ వర్ణనాతీత[illegible] నోరు తెరచినా పదిమంది[illegible] గురికాక తప్పదు. అప[illegible] గుండుకొచ్చిన కొంతమంది[illegible] వీరిపంకే చూపులు సా[illegible] కూతురి కాళ్లదగ్గరే చతికిల బడి[illegible]యింది తల్లి. కాస్సేపటికి తండ్రి [illegible] చీటితో తిరిగి వచ్చి కూతురి వంక[illegible] మాటకుండా విసవిసా వీధిలోకి నడచివె[illegible]ంది. తీసుకొచ్చాడు. మారుమాట[illegible]ండా వర్ధనిని చేత్తో తీసుకువెళ్ళి బండిల[illegible]ట్టింది తల్లి. బండి కదలగానే, [illegible] ముంచావే [illegible] అందితల్లి. 'నోర్మూసుకో' అన్నాడు [illegible]

[illegible]గిన వాని యాంత్రికంగానే వెళ్లి [illegible] పడింది. తల్లీతండ్రి ప్రక్కగదిలో [illegible] ఏదో గుసగుసలాడు కుంటున్నారు. [illegible]టికి తల్లి బయటకు వస్తూ—

"[illegible]నుకుంటే ఏంలాభం. కడుపు చించు[illegible] కాళ్ళమీదపడుతుంది. ఏమనుకున్నా [illegible]," అనుకుంటూ వంటింటి వైపు [illegible].

[illegible]త అమ్మ నయానా, భయానా [illegible]డిగినా వర్ధనికి బావ పేరు చెప్పటానికి [illegible]గలేదు. ఆఖరికి తల్లీతండ్రి సన్న[illegible]గా చినాటుపెట్టినా ప్రయోజనం [illegible]యింది. ప్రక్కింట్లోవున్న లక్ష్మమ్మ [illegible] సేపూ వర్ధనిని చెక్కింపు చెయ్య[illegible] సరిపోతోంది,

"[illegible]మ్మయి బొత్తిగా నీర్సంగా వుంటుం[illegible] వదినా. మళ్ళా కూర్చోనే లేదే! [illegible]నా సంబంధాలు చూస్తున్నారా [illegible] ఇలా వుంది ఆవిడ ధోరణి.

[illegible]నుగోజులు గడిచాయి. వర్ధనిని [illegible]ం ప్రయాణం చేశారు.

[illegible] పొరుగు అంతా "అయ్యో పాపం



✱ నేరమూ శిక్షా ✱

వర్ధనికి ఏదో జబ్బట, ఏం జబ్బో! అవి ఏముందికి ఈ కాలపు మాయరోగాలు, కడుపులో బల్ల పెరిగిందట ఇక్కడ డాక్టర్లు రోగం కుదరదన్నారట, విశాఖపట్నం తీసుకు వెడుతున్నారు. పాపం వాళ్ల కిదొహ యాతన" సానుభూతి వాక్యాలు వర్షం కురిసినట్లు పడ్డాయి. వర్ధని ఆమాటలు వినలేక చెవులు మూసుకుంది.

"అందుకే కాబోలు నమ్మా యీ మధ్య కడుపెత్తుగావుంటే ఏమిటో అనుకున్నాను. ఈ కర్మ చుట్టుకొంది కాబోలు బిడ్డకి." అని ప్రత్యేక సానుభూతి చూపించింది పక్కింటి లక్ష్మమ్మగారు.

* * *

వైజాగ్ లో ఒకయింట్లో రూము తీసుకుని వర్ధనిని తల్లితో సహా అక్కడ వుంచారు. వర్ధనికి ఇప్పుడు అయిదవమాసం నడుస్తోంది. తండ్రి, అప్పుడప్పుడు వచ్చి కావలసిన అవసరాలు చూసి పోతున్నాడు. తల్లి వర్ధనిని ఎంతసేపూ సాధిస్తూనేవుంది. సంగతి చెప్పమని వేధిస్తూనే ఉంది. ఆఖరుకి ఒకరోజు అప్రయత్నంగానే చెప్పేసింది వర్ధని 'బావ' అని. దానితో అమ్మనోరు కట్టబడిపోయింది. లోలోపలే కుళ్ళికుళ్ళి ఏడ్చిందామె. ఏమనుకుంటే ఏంలాభం. ఏమనుకున్నా ఆడదానికి మోసం. అటు ఏమైనా అంటే పెద్దకూతురు మనసు చాలా మెత్తనిది. ఏమనుకుంటుందో, ఏం బాధపడుతుందో. గొడవైతే దాని కాపురానికేమి ముప్పో. పైగా ఇది అతిగోప్యంగా వుంచిన విషయం. వంశం పరువు మర్యాదలు కాపాడుకోవాలి. లేకపోతే సంఘం చీడపురుగును చూసినట్లు చూస్తుంది. ఎదురు తిరిగితే దానియొక్క ఇనపపాదాలక్రింద నలిగి నశించవలసిందే. ఈ విషయంలో కూతుర్ని చివాట్లువేస్తేమాత్రం ఏం ఫలితం.

రోజులు గడుస్తున్నకొద్దీ వర్ధని దిగులుతో కృంగిపోతోంది. తండ్రి వస్తూ వెళ్తూ వున్నాడు. ఇంటిగలవాళ్ళు "ఎప్పుడు చూసినా తండ్రి రావటమేగాని వాళ్ళాయన ఒకసారికూడా రాడేం చూడ్డానికి" అని అడిగే ప్రశ్నలతో, తల్లికి సమాధానాలు చెప్పలేక తలప్రాణం తోకకు వస్తోంది.

కాలం దొర్లుతున్నకొద్దీ వర్ధనికి జీవితం మీద విరక్తి పుట్టసాగింది. నరక జీవితం. ఈ నరకబ్రతుకు బ్రతికేకంటే చావటమే మేలనుకొనేది. కానీ చావటానికి కూడా అవకాశం లేని ఆ నాలుగు గోడల మధ్య 'చావలేని' బ్రతుకే శరణ్యమైంది!

'వెధవ మొగాళ్ళు' అని తిట్టుకుంది. 'ఈ మగజాతంతా నాశనమైతేగాని అభాగ్యస్త్రీలకు ఈయిక్కట్లు తప్పవేమో!' అనుకునేది. ఇంతకూ ఆరోజు బావ చేసిన అఘాయిత్యం ఇంత దారుణంగా పరిణమిస్తుందని వూహామాత్రంగానైనా గోచరించలేదు. ఈమధ్య తల్లి తనతో చాలా ముభావంగావుంటోంది. ఏమీ తోచని వర్ధనికి ఎన్ని ఆలోచనలు వచ్చినా లోలోపలే సుళ్ళు తిరిగి యింకిపోతున్నాయి

కళ్ళెం లేని కాలం వర్ధనిని నిండు గర్భిణిని చేసింది. ఒకరోజు వర్ధనికి కడుపులో దేవినట్టయి, నొప్పులు రాసాగినై. తల్లి పనికుర్రాడి సహాయంతో బండి తెప్పించి వర్ధనిని కె. జి. హాస్పటలో చేర్పించింది.

బెడ్ మీదపడుకున్న వర్ధనిని లేడీడాక్టరు వచ్చి పరీక్షచేసి 'తొందరగానే పురు

డోస్తుందనీ, భయపడక్కరలేదనీ చెప్పి వెళ్ళింది.

"ఎందుకు రాదు. ఇటువంటి పాపపు ముండలకు తొందరగా నేవస్తుంది. చావుంటే కదూ" అని తిట్టుకుంది తల్లి. ఈ మాటలు వింటూ నిలబడ్డ నర్సు 'ఏమమ్మా అట్లా తిట్టుకుంటావ్ శుభ్రపదమైన దానికి' అంది. కొంచె సేపట్లో తల్లి ఆ నర్సుతో బాగా స్నేహం చేసింది. ఇద్దరూ దూరంగా వెళ్ళి ఏవో గుసగుసలాడారు. నర్సు ముందు చిటపట్లాడింది కానీ తల్లి చూపిన ఆశతో మెత్తబడినట్టుంది. వచ్చి వర్ధని దగ్గర కూర్చుంది వర్ధనికి నొప్పులు అధికమవసాగినయ్.

అర్ధరాత్రికి, 'నీవు చేసిన పాపానికి ఫలితమొచ్చి'నట్టుగా వర్ధని కాళ్ళదగ్గర పండంటి పాపాయి ప్రత్యక్షమైంది. వర్ధని మైకంలో పడిపోయింది.

తెల్లవారేసరికి వర్ధని ఒంటరిగా మంచం మీద పడుకుని వుంది. ఆమె మనస్సిప్పుడు రాత్రికంటే అయోమయంలో పడిపోయింది, రాత్రి తను చూసిన పాప 'ఎక్కడని' అమ్మను అడగటానికి భయపడింది. మూడో రోజుకు తండ్రి వచ్చాడు. వర్ధనిని హాస్పిటల్ నుంచి ఇంటికి చేర్చారు, అమ్మా నాన్నా ఏదో మాట్లాడుకున్నారు. అమ్మ అంటోంది—

"ఆఖరికి ఆ నర్సుని ఒప్పించేసరికి ప్రాణం పోయినంత పనయ్యింది. మన అనుకున్న ప్రకారం ఆ పుట్టేదేదైనా దాని అంకురం కనిపించకుండా చెయ్యమంటే నన్ను నానా మాటలూ అంది. 'మాకు యిలాంటివి అలవాటే. నేను యిది మాత్రం చెయ్యను,' అంది. ఆఖరికి వందరూపాయలు ఇస్తే ఒప్పుకుంది. ఈ ముదనష్టపు ముండ మూలాన అన్నీ కష్టాలే,"

"ఐతే ఏం చేశారు ఆఖరికి" అన్నాడు తండ్రి.

"ఏం చేస్తారు. అక్కడే పెంచి ఏ పిల్లలు లేని వాళ్ళకో యిచ్చేస్తారట" అంది తల్లి.

వర్ధని ఆ మాటలు వినలేకపోయింది. కళ్ళు తిరిగినంత పనయ్యింది ఆ రోజంతా ఏడ్చి ఏడ్చి హృదయభారం దించుకుంది. ఇలాంటి బ్రతుకు బ్రతికి ఏం ప్రయోజనం. ఈ మొఖం మళ్లీ తండ్రికీ, తన వూరి వాళ్ళకూ చూపించకూడదనుకుంది. కాని అనుకున్నదెప్పుడూ నిజమైతే ఇక జీవితం, పోరాటం ఇంకా టి వేంవుంటాయి అందుకే వర్ధని అనుకున్నటు జరగలేదు,

మరో నాలుగు రోజులకు వర్ధనిని తీసుకుని యింటికి చేరారు తల్లితండ్రులు. ఇరుగూ పొరుగూ అంతా వర్ధనిని చూడానికి వచ్చారు. అక్క కూడా వచ్చింది. కానీ బావ రాలేదు. "మీ బావగారికి సెలవు దొరకలేదమ్మా నన్ను పంపించారు చూసి రమ్మని" అంది

సౌందర్యపు రహస్యమును తెలుసుకొంటోంది...

వయస్సులో చిన్నదైనా సౌందర్యముగా కనబడుటకు, కేశములను సొగసుగా కనపడేలా ఉంచుకొనుటలోని రహస్యమును తెలుసుకొనుటకు ఆమె కుతూహలం పడుతోంది. టాటా వారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్ ఆయిల్‌ను వాడమని ఆమెకు చెప్పింది. గత ఇరవైఐదు సంవత్సరములలో తల్లులు వారి ఆడపిల్లలకు యిస్తూన్న సలహా కూడ యిదే. ఆహ్లాదకరమైన పూల పరిమళముగల యీ శుద్ధమైన కొబ్బరి నూనె కేశముల కుదుళ్లకు పోషణ నిస్తుంది. కేశములను ఆకర్షణీయముగా కనపడేలా చేస్తుంది!



టాటావారి
సుగంధిత

కోకొనట్ హెయిర్ ఆయిల్

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

Nutrine

LACTO BONBONS • SOFT CENTRES • CREAM TOFFEES • LOZENGES • BOILED SWEETS • GIFT PACKINGS • LACTO BONBONS • SOFT CENTRES



మీరు తియ్యగా తిని ఆనందించుటకు



తయారుచేయువారు:
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ

NC-53

☆ నేరమూ శిక్షా ★

అక్క. వచ్చిన చుట్టాలంతా వర్ధనిమీద సానుభూతి వాక్యాలు వర్షంలా కురిపించారు "పెళ్ళికు కొచ్చిన పిల్ల బంతిలా ఎలా వుండవలసిన పిల్ల ఎలా అయిపోయిందో. అయినా ఆ మాయదారి రోగం ఈ బిడ్డకో వమే కొచు కూర్చున్నట్టు వచ్చిందమ్మా," అంటూ.

రోజులు గడుస్తున్న కొద్దీ వర్ధని ఆరోగ్యం కోలుకొంటోంది. పాత విషయాలను మర్చిపోవటానికి ప్రయత్నం చేస్తోంది. కొంత వరకూ కృతకృత్యురాలయ్యింది. ఆమెలో వుత్సాహం తిరిగి పెరగసాగింది.

నాలుగు నెలలు గడిచాయి. తండ్రి ఎక్కడెక్కడో తిరిగి సంబంధాలు చూడసాగాడు.

ఒక రోజు మధ్యాహ్నం అంది తల్లి, అలా ఆగదిలోనే కూర్చోపోతే కాస్సేపు పక్కింటి పిన్నిగారింటికి వెళ్లి రాకూడదే. కాలక్షేపం అవుతుంది. "తల్లి ఆజ్ఞను శిరసావహించి పక్కింటి పిన్నిగారింటికి బయలుదేరింది వర్ధని. గుమ్మంలో అడుగు పెట్టగానే లోపల్నుంచి వస్తున్న మాటలు విని అలానే నిలబడిపోయింది.

లక్ష్మమ్మగారు అంటోంది. "వాళ్ల వర్ధనికి బల్లకొదులే, పిల్లట పిల్ల." బాంబుదెబ్బలాంటి వార్త వినగానే అమ్మలక్కలంతా కొంగల్లా మెడలు చాచి "ఏవిటేవిటి?" అన్నారు నిలువుగుడ్లతో.

"ఔనటమ్మా, ఏనా మన కెందుకులే ఆ గొడవ లన్నీను. మొన్న వాళ్ల దాసీది చూచాయగా అంటే విన్నాను. 'పెద్దోళ్లింటి గొడవలు మా కెందుకమ్మా, ఎక్కడ అనబోకండి!' అని చేతిలో చెయ్యివేయించుకుందికూడాను. ఏమిటో నోట్లో ఆగక మీ దగ్గర అనేశాను. ఎక్కడా అనబోకండి. మన కెందుకొచ్చిన పెధవ గొడవలు, పాపం పుణ్యం అంతా ఆ భగవంతుడికే తెలియాలి" అంటూ సభ చాలించినట్టు చిన్న పొడిదగ్గు దగ్గింది లక్ష్మమ్మగారు. కొత్తగా వెనకింటికి కాపుర మొచ్చిన గుమాస్తాగారి భార్య, "మీకంటే నాకే ముందు తెలుసునండి. ఆ విషయం ఎంత దాచినా చేసినపాపం దాగుతుందటండీ. మొన్న వాళ్లక్కడుండగా మావారు విశాపట్నం క్యాంపు కెళ్లొచ్చారు. పోనీ ఎట్లా వుందో చూద్దామని వెళ్ళేసరికి మనిషి నిండునెలలై నట్లు కనిపించిందట. మావారు లోపలకు వెళ్లబోతే, "ఏం చెప్పకోమండీ మా బాధ లిట్లా వున్నయ్. రేపు ఆపరేషన్ చేస్తా నన్నాడు డాక్టరు" అంటూ మాట మార్చిందట తల్లి. అయినా మన కెందుకు వూరుకుందురూ."

ఇవన్నీ విన్న వర్ధని కళ్లుతిరిగి పడిపోతానేమో అన్న భయంతో గబగబా అడుగు వేసుకుంటూ ఇంటి కొచ్చేసింది. ఆరోజు నుంచీ ఎక్కడికీ వెళ్లటం మానుకుంది. కూతురు సంతోషంగా వుండటంకోసం తల్లి తండ్రులు చెయ్యవలసిన ప్రయత్నాలన్నీ చేశారు. ఎక్కడెక్కడి సంబంధాలన్నీ చూడసాగారు.

ఆఖరికి ఒకరోజు వర్ధని పెద్దనాన్నగారు ఏదో సంబంధం తీసుకొచ్చారు. కుర్రాడు బుద్ధిమంతుడూ, చదువుకున్నవాడూను. పోస్టాఫీసులో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లీ, తండ్రీ లేరు. ఒక వెనవాడబకుచు మాత్రం ఉంది. వర్ధని నాన్నగారు పెండ్లి చూపులకు రావటానికి మంచి రోజు నిశ్చయించారు. ఆ రోజు వర్ధనికి జీవితంలో ఆశారేఖ కనబడటంతోపాటు నిజమైన ఆనందం కలిగింది.

పెళ్ళిచూపులు టూకీగా ముగిసిపోయాయి. పెళ్లి నిశ్చయమైంది. నిశ్చయమైన రెండునెలలకే పెళ్లి జరిగింది వర్ధనికి. ఘనంగానే జరిగింది. రెండువేలు కట్నం.

పెళ్లికూడా అక్క ఒక్కర్తే రావటంతో అంతా ముఖాముఖాలు చూసుకున్నారు. "ఆయనకు లీవు దొరక లేదమ్మా, ఏమీ అనుకోవద్దన్నారు" అంది పెద్ద కూతురు.

"ఎవరొచ్చి ఏముద్ధరిస్తారే. నువ్వు కూడా మా నెత్తికెక్కపోయావా!" అంది తల్లి. ఈ అకారణ కోపానికి అర్థం తెలియని కామేశ్వరి బిక్కమొహంతో అక్కణ్ణించి లేచిపోయింది.

భర్త: ఏమే-ఏమిటి కబుర్లు గంటలతరబడి పక్కింటావిడతో —ఏ పాడు విషయమో చర్చ

భార్య: ఎబ్బే మిమ్మల్ని గురించేనండి ఆ చర్చ.

పెళ్లయిన వెంటనే వర్ధనిని తీసుకుపోతా నన్నాడు అల్లుడు ఆనందరావు. 'ఇప్పుడే ఏం తొందరండి. అక్కయ్యగారున్నారుగా వండిపెట్టటానికి...కొంచెం రోజులు పోనీయండి అంది అత్తగారు.

మూడు నెలలు గడిచాయి. ఆనందరావు అక్కతో సహా వచ్చాడు వర్ధనిని తీసుకెళ్ళటానికి. మొదట్లో ఆడబిడను చూసిన వర్ధని సంతోషించింది. ఆమె కూడా ఆ నాలుగు రోజులు మరదలుతో కులాసాగా నేగడిపింది. కావలసిన వాడావిడితో అత్తారింటికి వెళ్లిపోయింది వర్ధని. కళ్ళల్లో నీళ్ళు నిండాయి తల్లికి.

* * *

రోజులు సుఖంగా గడిచిపోతున్నయ్. ఎవరెన్ననుకున్నా ఆడబిడ్డ ఆదరం బాగానే వుంది. చక్కగా ఇంటిపనులు చేసుకుంటూ ఆడుతూ పాడుతూ కాలం గడిపేస్తోంది వర్ధని.

కాలగర్భంలో ఒక సంవత్సరం కలసిపోయింది.

వర్ధనిని పండక్కి ఇంటికి తీసుకు వెళ్ళటానికి తండ్రి వచ్చాడు. వర్ధని ఆడబిడ్డచాలా మర్యాద చేసింది. 'వర్ధని లేనిదే ఒక్కక్షణం కూడా గడవదండి నాకు. మళ్ళీ నేను తిరిగి వచ్చేసేటప్పుడు నా కూడ పంపించెయ్యాలి."

(52 వ పేజీ చూడండి)

బహుమతి (రు. 12) పొందిన కార్టూను

వింటున్నావా! వీడికి నాగిన్‌లో పాటలు తప్ప లేటెస్టుపాటలు రావు కాబోలు..



కోనసత్యనారాయణ మూర్తి, (కాకినాడ)

తెలుగు వెలుగులు 15




క్రళాకౌథులను, వారి వారి విద్యల ద్వారా చూడాలి తప్ప, వ్యక్తిగత జీవితాల వేపు చూస్తే ఉన్న మోజు కాస్తా విరిగిపోతుందని ...కివృత్తం. ఈవృత్తంలో కనబడకపోవడం ... వి. సుబ్బారావుగారి విశిష్ట లక్షణాలలో ...కటి. అందుకనే కళాకారుడికి ఉండ తగ్గ ...క్షణాలూ, ప్రవృత్తి, అతడు పాటించతగ్గ ...ర్యాదలూ పుస్తకాల్లోనూ, ఉపన్యాసాల ...ను, డి. వి. సుబ్బారావులోను కనిపిస్తా యని ఆయను బాగా ఎరిగున్న ఒక ప్రేక్షకుడు అన్నాడు. సుబ్బారావుగారూ, ఆయన నాటకసమాజం, బందరులో ముట్నూరి పట్టాభివంటివారి సమాజంమున్న ఫుటి చెరగడం జరిగింది ఈ 'సమాజానికి, ఆ సమాజం పట్ల గౌరవ ప్రపత్తులు ఉండేవి. అందువల్ల సుబ్బారావుగారు తన ఉత్సాహ సముద్రానికి ముట్నూరి ప్రభృతులు చెలియకట్టగ వ్యవహరించారు. ప్రతి కొత్త నాటకానికి అను భవజ్ఞుడి దక్షతతోను, కొత్తవాడి ఉత్సాహంతోనూ, అదే తను తొలినాటకమన్న దీక్షతోనూ ఆలోచనచేసి నాటకం ఆడారు. రంగస్థలం పైన చిన్న చిన్న కొత్తకొత్త హావభావాలన్నీ అప్పటికప్పుడు కల్పించి ప్రవేశపెట్టినట్టు కనబడినా, అవి అన్నీ ఆలోచనచేసి నిర్ధారించుకున్నవే. తాను తనవశంలో ఉంటూ ప్రేక్షకులను పరవశుల్ని చేసిన ప్రతిభాశాలి. ఒకసారి ఆయన ఒకపాత్రను, 'చంపుతాను' అని భయపెడుతూ నటించేసరికి, ఆ నటుడు, ఎన్నో రిహార్సల్సు వేసిఉన్నా ఆక్షణంలో భయపడి పారిపోయాడు. తన విద్య మీద ఆయనకు గల ప్రభుత్వం అంతటిదిగనుకనే ఆయన ఒకే నాటకం నెలల తరబడి ఆడినా, అన్ని రోజులూ చూసిన వారికికూడా ప్రతీది ప్రతిసారి కొత్తగా కనబడేది. ఎప్పటికప్పుడు సంభ్రమాశ్చర్యాలు కలిగించేది. నాటకంలో మిగతావారు కూడా వీరికి దీటుగా నిలబడగలగడానికి సుబ్బారావుగారి క్రమశిక్షణా విధానమే ముఖ్యకారణం. తాను సిగరెట్లు తాగకపోవడమే కాక, పనికొస్తాడనీ పైకొస్తాడని తోచిన ప్రతి కళాకారుడినీ అటువంటి అలవాట్లకు ఆమడ దూరాన ఉంచారు సుబ్బారావుగారు— నయానా భయానా కూడా. ఉత్సాహ ప్రభుమంత్ర శక్తియుతమైన 'ఉద్యోగం' వారిది.

నటుడుగా ఉండతగ్గ ఉత్సాహావేశాలను, సమాజ నిర్వాహకుడుగా ఉండవలసిన దక్షతతో నిగ్రహంతో నియమించుకొన్నారు సుబ్బారావుగారు. నాటకరంగం పుచ్చస్థితిలో ఉన్న రోజుల్లో కూడా, ఆటకి వెయ్యిరూపాయలు వచ్చి పడతాయన్నా ఖాతరు చేయకుండా, నాణానికి ఒక్కటే ప్రదాన్యం ఇచ్చారు.

నాటకానికీ నాటకానికీ మధ్య ఎంతటి కృషి ఆలోచన ఉండేవో, ప్రదర్శనానికీ ప్రదర్శనానికీ మధ్యకూడా అంతటి సాధనా ఉండేది. ఎంతటి సాధన ఉన్నదో అంతటి ఉపజ్ఞ, ఎంతటి ఉపజ్ఞ ఉన్నదో అంతటి ప్రతిభకూడా సుబ్బారావుగారిలో నిలచాయి. వింధ్యరాణి నాటకానికి రెండేళ్ల సాధన పునాది. పరస్పర వైరుధ్యం ఉన్న వింధ్యరాజు, హరిశ్చంద్రుడు, విశ్వపతి, పఠాను, దుష్టబుద్ధి, శకారుడు చంద్రమతి లాటి పాత్రలన్నిటికీ ఈసాధనే పునాది. సుబ్బారావుగారు ఏపాత్రను ప్రదర్శించినా నటనకుముందుగా క్షణంలో సగంలో భంగిమ అప్రయత్నంగా కుదురుతుంది. అది ప్రాతిపదికగా అభినయం తారస్థాయికి లేచి పండిత పామరజనరంజకంగా విహరిస్తుంది.

కళపట్ల, నాటకసమాజంపట్ల సమాజం పట్ల, కళింపట్ల గౌరవప్రపత్తులు తన ఉత్సాహ సముద్రానికి చెలియలి కట్టలుగా ప్రతిభకు దోహదాలుగా చేసుకొని రంగస్థలంపై అగ్రస్థానం గడించుకొన్నారు సుబ్బారావుగారు. ★


లంకె బిందెలు
బాపు
బొమ్మల కథ
8
ఆ! నేను సత్తెం దప్పానంటావురా! ఆఁ!
అపరాధం బాబూ అపరాధం— అంతమాట అంటానా!
మర్రేది మరి?
మర్రి కూలింది గదరా గాలివానకి— అక్కడే— నిలువులోతున తవ్వి జూడు— అంతా నా బిడ్డ మాణిక్యానికివ్వాలె—
అలాగే బాబూ వానిగ్గావాలె నాకేల— నే సొమ్ము!
మాట దప్పేవా నిన్ను నిలువునా బూడిజ్జేస్తా
అమ్మాయి బతికి బావుంటే తప్పకుండా అలాగే ఇచ్చేస్తా
ఆఁ! అమ్మాయి బతికి వుండక పోతే నువ్వు నీ బిడ్డలుంకూడా బావుండరు— జాగ్రత్త
బాబూ మీరూరుకోండి
చెట్టు చాటునుంచి ఇదంతా చూస్తున్న రాజు
ఇహ దూకుదామా?
వద్దు— ఆనక వాళ్ళు పాతర తవ్వుతారుగా అది కూడా అయాక
ఇంకొక్క క్షణం— తాతబ్బాయిగారు దిగిపోనివ్వండి— అమ్మాయి తేరుకోగానే...
నాన్సెన్స్— నిజంగా అక్కడ పాతర వుంటుందనే నీ నమ్మకం?
ఉండదనే— నీ భయమా?
నెమ్మది— కర్తవ్యం చూడండి— ఇపుడా అమ్మడికి వాళ్ళు హాని చేయవచ్చు
అవును అయితే....
ఆగవయ్యా!—
నేనో చిన్న ఉపాయం చేస్తానుండండి
వెంటనే అవతల వున్న మంత్రగాడూ, పెద కాపూ ఉలిక్కిపడ్డారు
అరె! అమ్మాయేదీ! ఎలా మాయమైంది!



కె. పద్మజ

బాల్యస్నేహం

జగన్నాధరావు తన బాల్యమిత్రుడయిన లాయరు శ్రీనివాసానికి ఇలా వ్రాస్తున్నాడు:

మిస్టర్ శ్రీనివాసం,

మీ ప్రాక్టీసు చాలా బాగుందని, మీరు ఇతర లాయర్లలా గాకుండా డబ్బుతో నిమిత్తం లేకుండా చాలామందికి న్యాయం ప్రసాదిస్తున్నారని విన్నాను. చాలా సంతోషించాను. మీరూ, నేనూ బి.ఏ. వరకు కలిసి చదివామని మీరు మరిచిపోయారనుకొంటాను. నాకో అమ్మాయి మిగిలింది పెళ్లికి. మీ పెద్దబ్బాయి ఏం చదువుతున్నాడు? మనం ఉత్త స్నేహితులమే గాకుండా బాంధవ్యం కూడా కలుపుకోవాలని ఉవ్విళ్ళూరే వాళ్ళు జ్ఞాపకం ఉందా? మీకు కట్నాలు పుచ్చుకునే పెళ్ళికొడుకుల్ని చూస్తే మహా మంటగా ఉండేదికద, పైగా మీరు ఇచ్చిన ఉపన్యాసాలను, మరుద్దామన్నా మరుపురావు. ఇంకా నా చెవుల్లో మారుమోగుతున్నాయి. ఎటొచ్చి మీ నాన్నగారి మొండిపట్టువల్ల మీకు కట్నం తీసుకోక తప్పింది కాదు. మీ అభిరుచులు మీ కొడుకు విషయంలో నయినా అమలు జరుపగోరుతున్నందుకు అభినందిస్తున్నాను. మరి వెంటనే జాబు రాస్తారుకదూ. ఇట్లు,

జగన్నాధరావు.

మిస్టర్ జగన్నాధరావ్,

మీ గురించి ఎంతో ఎరుగున్నట్లు రాస్తుంటే నేను "మిమ్మల్ని ఏమీ ఎరగను సుమండీ" అనడం భావ్యం కాకపోయినప్పటికీ అనక తప్పటం లేదు. నా ప్రాక్టీసు మాట అటుంచండి. ఇక నాతో చదివినవాళ్ళు చాలామంది ఉండవచ్చును. పైగా ఎవరితోటి కూడా బంధుత్వం కలుపుకోవాలని నేనెప్పుడూ అనలేదు సుమండీ. నాకు ఒక కొడుకు ఉన్నమాట నిజం, ఆ పిల్లవాడికి అన్నివిధాలా సలక్షణమయిన సంబంధం చేయాలనుకొనేమాట వ్యవహారణాల కతీతం. ఇక పోతే చిన్నప్పటి ఉపన్యాసాలు, ఉద్రేకాలు పెద్దయాక ఉంటాయా. మరి నాకు చాలా పనులున్నాయిక వుంటాను.

శ్రీనివాసం.

నా ప్రియమైన శ్రీనివాసం,

నీ ఉత్తరం చేరింది. చాలా 'ఇది' అయిపోయాను. నీకు ఎంత పేరున్నప్పటికీ జ్ఞాపకం అనే పదార్థం నీలో శూన్యమవుతుందని ఎన్నడూ ఊహించనయినా లేదు. ఇక మా అమ్మాయి సంగతి 'అందాలరాణి' అని 'అపర రతీదేవి' అని చాలా మంది అంటూంటారు. నామటుకు నేను తండ్రిని గాబట్టి, పిల్ల దీపంలా ఉంటుందని చెప్పగలను. ఒకసారి నువ్వొచ్చి చూస్తే బాగుంటుంది. బి. ఏ. చదువుకొంది. అంతకంటే ఇంకేం కావాలి. సందేహాలేవైనా ఉంటే సమాధానాలు యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను. మనస్నేహం నీకు ఇంకా బాగా జ్ఞాపకం రావాలంటే నిన్ను చిన్నప్పుడు 'శ్రీను' అని పిల్చేవాడిని కదూ. ఇంతకంటే ప్రబల నిదర్శనం ఏంకావాలి. ఇట్లు,

నీ జగన్నాథం

జగన్నాథంగారూ,

ఎంత ఆలోచించినా మనస్నేహం సంగతి నాకు గుర్తుకురావటం లేదు. ఇక మీ అమ్మాయి ఎంతో అందకత్తె అని చదువుల సరస్వతి అని మీరు వ్రాశారు. అది ఇప్పుడు అప్రస్తుతం. మావాడి పెళ్ళివిషయంలో వాడే సర్వస్వతంత్రుడు, నేనేమీ జోక్యం కల్గించుకోను. ఇంకో ముఖ్య విషయం. దగ్గర సంబంధాలు కాని, స్నేహంతో కూడిన సంబంధాలు కాని ధస్తే చేసుకోకూడదని నా నిశ్చరమయిన అభిప్రాయము.

శ్రీనివాసం

శ్రీనివాసం,

నా పిల్లకి కాలతొడుగు ఒక వందకాసుల బంగారం ఉంది. ఆ సంగతి ఇదివరలో రాయటం మర్చిపోయాను. నీవు రాసిన ఉత్తరాలు నా శ్రీమతికి చూపిస్తే ఆవిడ నిన్ను 'కట్నం ముఖ్యం' అనుకునే మనిషిలాగ అభిప్రాయపడింది. నేనుమాత్రం ఆమెతో ఏకీభవించలేదు, నీ వాదన బాగా వంటపట్టించుకొన్న వాడిని కాబట్టి. ఈ సంగతి మీ వాడితో అని చూశావా! మరి ఉంటాను.

జగన్నాధరావు.

జగన్నాధరావూ,

నా పుత్రాడితో నీ విషయం, పిల్ల బంగారం వగైరాలు అన్నీ చెప్పాను. 'పిల్ల ఒంటి మీద బంగారం లెక్కలోకి వస్తుందా' అన్నాడు. అది వాడి అభిప్రాయమే సుమీ. నాకసలు ఇప్పుడు వాడి పెళ్ళి చేయాలని లేదు. ఇంతకీ ముహూర్తం వస్తే అవుతుందా. ఏదో పామెత చెప్పినట్లు. ఇట్లు,

శ్రీనివాసం

శ్రీనివాసంగారూ,

మరొక్కమాట, నేనుమీ నేస్తాన్ని గానని మీరు ఎలాగ అంటున్నారు. పోనిండి నాకు ఒక్కర్తే పిల్ల. మగపిల్లలు లేరు. నా విధై ఎకరాల మాగాణీ, డెబ్భైవేల ఖరీదుచేసే మేడ దానిపేరే రాశానుకదా. దానికి వాళ్ళ మేనమామలు కూడ అనేక సంబంధాలు చూస్తున్నారు. మీరు చెప్పినట్లు ముహూర్తం వస్తే అవుతుందా? మన పిచ్చిగాని. మీకు బోల్డు పనులు పాపం. శ్రమకు క్షమించండి.

జగన్నాథం

ఒరే జగూ,

నీవుత్రా. చంపావురో. జగన్నాథం, జగన్నాథం అని దంపుకుతిన్నావురా. నీసంబంధం కంటే నాకేం కావాలి. ఇన్నాళ్ళనుంచి ఏమైపోయావురా. నీ పిల్ల విషయంలో ఎంతో అందకత్తె అని, బి.ఏ. చదువుతోందని రాశావు. సంసారికి అందుతో నిమిత్తమేమిట్రా. నీకు తక్కువా! నాకు తక్కువా అసిపాసులు. నీపిల్లని చేసుకోటంకంటే ముఖ్యమయిన విషయం మరేముందిరా నాకు. రేపే బయలుదేరివస్తున్నా. ముహూర్తం ఏర్పాటుచేసుకో కేంగుకు. మరి ఉంటానురా.

నీప్రియమైన 'శ్రీను' ★

[illegible]

వేటూరి సుందరరామమూర్తి

(గతసంచిక తరువాయి)

వేసుకున్న చందమామంతగా దగ్గరై పొడిచి నట్లు కృష్ణపక్షపు చంద్రుడు అర్ధరాత్రివడిచిన నుమీద పొడిచేరాడు. పాలిపోయిన తెల్లని లాభిలా ఉన్నాడు చందమామ. ఆర్తుని నవ్వులా దీనంగా ఉన్నాడు.

అంతక్రితమే వెంకన్న వస్తూ, వడుకుతూ చేరుకున్నాడు. ముగాలీలు కొత్తబట్టలుకట్టి రఘూను తోడ్కొని వెళ్ళడానికి వచ్చారు. రఘూ వెంకన్న ముఖం చూసే కళ్ళలో ఏదో గాఢతా కనిపించింది. మరేం లేదన్నాడు వెంకన్న. అతని తీరులు రఘూకు బాగా తెలుసు.

ఎత్తుగా వేసిన పీటపై రఘూ కూర్చొన్నాడు. కలువలతో రగాలు కట్టినట్టుగా స్త్రీలు చుట్టూ బారులుగా కూర్చుని చూస్తున్నారు అక్కడొక చిన్న కుటీరంలో ఈ పెళ్ళి. రంగ రంగేళిగా తండా నాట్యానికి వయసు కత్తెల యిన ముగాలీలు సిద్ధంగా ఉన్నారు. నాయ కుడులో పలకొత్తబట్టలు కట్టి మెరుస్తున్నాడు. అతనువచ్చి వెంకన్నతో ఏదో రెండు మూడు మాటలు మాట్లాడివెళ్ళాడు. వెంకన్న పచ్చిలో పలికి రఘూను తీసుకువెళ్ళాడు.

ముగాలీపెద్దలు వాళ్ళ భాషలో ఘోషగా మంత్రాలు చదువుతున్నారు మన్మధుడులాగ రాజాలు పీటపై కనిపించాడు. గంభీరంగా రఘూ వంక చూసి అవిశ్వాసపూరితులా నవ్వాడు రాజాలు. మూరిగొన్న యువతిలాగా అతడు ఉన్నాడు. పెళ్ళికూతురు పక్కగా [illegible]



నికి ఒక తెర అడ్డుగా ఉన్నది, విడివిడిగా వధూవరులకు రెండు తెరల అమరిక జరిగింది, రాజా అంపెడలో

పున్నాగ, పొగడ, పొన్న పూలతో ఒత్తుగా కూర్చినదండ ఒకటి ఉన్నది. అతను మధ్య మధ్య నవ్వుతున్న ఒక్కొక్క నవ్వుకూ ఆ దండలు మురిసిపోతున్నాయి. ఆ నవ్వు లేనాటి కల్లె మొగ్గ్లె తెల్లవోతున్నట్టున్నాయి. ఎందు కో రాజాలలో అపరాని సంబరం కనిపిస్తోంది. మన్మథనిష్ఠి రఘూకళ్ళు తెలిపావునంతోషం పడుతున్నాయి! వలలై వచ్చే చూపులు ఆనందంగా వస్తున్నాయి. రజని రాలేదు. కనుపించలేదు. పరిశీలనగా అక్కడి ముగాలీ ప్రముఖులను చూశాడు. ఇదివరలో పాటపై జీబిలి కళలు నాకలుగా చల్లి తెలపోవురాన్ని రాబట్టుకున్నాడు. ఇప్పుడు పాటపై లేదు.

ఇంతలో పెళ్ళి సమయం ఆసన్నమయి నది. పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు మునుపు నాయకుడు చెప్పినట్లుగానే ఎదురు బదురు లుగా వెళ్ళారు. నాయకుడు తల ఊపి రఘూను రమ్మన్నాడు. వెంకన్న గుండె దడ దడ లాడింది. పెళ్ళికొడుకువైపు నుంచున్న రఘూకు పెళ్ళికూతురు తెర అడ్డుగా ఉన్నది.

పెళ్ళికొడుకు ఎడమవైపుకు రఘూను నాయకుడు పిలుచుకొని వెళ్ళాడు. తెర క్రిందుగా పెళ్ళికొడుకు ఎడమచేతికి పెళ్ళి కూతురు కుడిచేతిని సూత్రంతో కట్టాలి. వెంకన్నను రఘూ దగ్గరకు రమ్మన్నాడు నాయకుడు. ముగాలీజనమంతా కమ్ముకున్నారు. అంతా రఘూ ముఖంలోకి చూస్తున్నారు. వాళ్ళ దుస్తులపై అద్దాలు మెరిసి చురుక్కున కళ్ళలో పొడుచుకుంటున్నాయి. కళ్లు చిరతలాడుతున్నాయి. దివిటీ కాంతులలో స్పష్టంగా ఏమీ కనపడటం లేదు.

తెర క్రిందనుంచి వధువు కుడిచేతిని తీసి నాయకుడు వరుని ఎడమచేతికి జతచేశాడు. ఆ రెండు మణికట్లను పసుపుతాడు కట్ట మన్నాడు. దగ్గరకు జరిగి రఘూ ఆత్రాడు కట్టాడు. అతని వళ్ళు ఝణికింది. ఆలా కడుతుండగా ఢమరకాల వంటి డోళ్ళు మోగించి బాకాలు, కొమ్ము బూరలు బిటున ఊదారు ముగాలీలు. ముగాలీ మంత్రాలఘోష మిలు కేగిపోయింది. సాంబ్రాణి, గుగ్గిలంపొగలు చుట్టుకుపోయి ఉక్కిరి బిక్కిరయింది. పూలవానలు విరి త్తంగా కురిసినాయి. మూలమూల యేదో ఆడవాళ్ళ రోదనలా వినిపించింది. అంతా గందరగోళంగా వుండి తెరతొలగింది.

కళ్ళు నులుముకొని చూశాడు రఘూ. కళ్ళముందు తటిల్లుమని పెద్దమెరపు ఒరుసు కుని మెరసింది. పెటిల్లుమని గుండెలో పిడుగుపడింది. కళ్ళు మిరుమిట్లయినాయి. గుండె రెండుచీలికలయినట్లు అయిపోయింది. కాలిక్రింద భూమి కంపించింది. తాను తల క్రిందులైనట్లున్నది. రజని పెళ్లికూతురై కనుపించింది.

మునుపు తాను ఏకొండఅంచునుండి లోతుకుచూసి కళ్లుతిరిగి భయపడిపోయాడో ఆ కొండశిఖరం విరిగి తనపైపడ్డట్టు,

తాను శిఖరంనుండి పాతాళానికుడై పడి అంధలోక తిమిరకుహరాల్లో పడిపోయినట్టు అయోమయమైపోయాడు. తన మనస్సుల్లోనే తలపగిలేగండరాయికి కొట్టుకుని ఎదురుదెబ్బ తిని బోర్లపడ్డట్టు రఘూ త్రుళ్ళిపడ్డాడు.

అతనికళ్ళు తెరిపిన పడేటప్పటికి మనసులో పెద్ద గుండం ఏర్పడింది. శూన్యప్రదేశం ఆవరించింది. పెద్దవెలితి కలిగింది. శారీరకంగా అతడు అక్కడే నిలబడివున్నాడు. స్తంభించిపోయాడు.

ఆచారప్రకారం వధూవరుల పై తెల్లటిపూలు, అక్షింతలు నాయకుడి ఆదేశ ప్రకారం చల్లాడు రఘూ. రాజులు నుదుటికీ, రజని నుదుటికీ తిలకం అంటించమన్నాడు నాయకుడు. వణుకుతున్న రఘూవేళ్లు కాగితపు గులాబీపూలపై వాలిన పీత కోక చిలుకలను మల్లే నిర్లిప్తంగా రజని లలాటంపై తిలకం దిద్దాయి. తన జీవాలు తిలకంగా ఆమెనుదుట అంటించిన రఘూ వెనుదిరిగాడు. ఆ క్రితంరోజు మాచెర్ల నుంచి రఘూ పెళ్ళికానుకగా తెప్పించిన దుస్తులు వెంకన్న వాళ్ళకు అందజేయబోయాడు. నాయకుడు వారించి రఘూనే అవి వధూవరులకివ్వమన్నాడు. ఎన్నెన్ని మమతలో పెట్టుకుని మనసులో దాచుకున్న తనఆశలతో పాటు ఆ కానుకలు సమర్పించి రఘూ వారిద్దరివంక చూసి కృష్ణపక్షపు అష్టమినాటి చంద్రుడల్లే నవ్వాడు.

రజని తలవంచుకుంది. ఆమె తలలో వాడిలిపూలు, చెవికిముట్టిన కొంపగొట్టుపూలు ఆమె ఖర్మ మంగళీసూత్రం అని మాట్లాడకుండా రఘూతో చెప్పేశాయి. అయ్యవారుగా రఘూ నేర్పిన పాండిత్యానికి మంగళీలు పాటలు సమర్పించారు. వాడు ప్రాణభయంతో విడిచి పారిపోయిన హార్మోనియం అందులో ఒకటి. రఘూ చేతబట్టాడు. అది రాజులే చేతికందించాడు. అతని శూన్యమానసంలో అదిదీపమై క్షణం తృప్తిగా వెలిగి వ్యథతో తిరిగి ఆరిపోయింది.

ఇటు వెంకన్నకూ, అటు నాయకుడికీ కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. రజని, రాజులు ఇద్దరి కళ్ళల్లోను నీళ్ళు తిరగలేదు. జాలి ముక్కలు రాలింది. రఘూకళ్ళలో నీటి ముక్క లేదు.

అతడు అక్కడనుండి కదిలాడు. బయటకు వచ్చాడు. విడిది కుటీరంవైపు నడిచాడు. వెంకన్న అనుసరించాడు. రఘూ కుటీరందగ్గర ఆగలేదు. హృదయస్పందనకు అనుగుణంగా అతని అడుగులు పడ్డాయి. వెంకన్న కుటీరంవెనుకగా లోయలోకిపరుగు

తీశాడు. రఘూ ఈశాన్యదిక్కుగా మున్నెన్నడూ వెళ్లని దిశలో వెడుతున్నాడు. శూన్యమనస్కతవల్ల కలిగిన తేలికతనంలో తేలిపోతున్నాడు రఘూ.

పెళ్ళికి వచ్చేముందు అక్కడి కోనలో రాగిణిని, పద్మనాభాన్ని ఉంచి వచ్చాడు వెంకన్న. సూత్రధారిగా తాను వ్యవహరిస్తున్నాడు. ఆ కోనలో నిలబడి గొంతునిండా పాడితే ఆ కొండలన్నీ శ్రుతికలుపుతాయి. పాట వేయిపాటలౌతుంది. గొంతు కోటిగొంతులౌతుంది. పిల్లతెమ్మెరలు శబ్దాన్ని చెవులకు చేరవేసి సంధానకర్తలౌతాయి.

రఘూహృదయం రజనీశబ్దం స్మరిస్తోంది. అది అప్రయత్నంగా జరుగుతున్నది. అతని గుండెల్లో విరాగరాగాలెన్నో ముఖారులై దీనకౌళైలై, సారమతులై కొత్తకోస్తున్నాయి. ఇప్పుడు రఘూ మనస్సులో చిత్రానుభూతులు కలిగించాలి. అతని మనస్సులో నవరాగమలయవీచికలు వీయాలి. తిరిగి కొత్త ఆశలు దీపకళికలై అతని జీవితం వెలిగించాలి. ఈ విచిత్రానుభూతులలో సొలసి అలసి అప్పుడు మనకతీతమైన ఒక దివ్యశక్తి ఏదో వుందని అతడు గ్రహించాలి. అలా గ్రహించి ఏర్పరచుకున్న ధృతికి కట్టుబడి జీవితం సాగించుకోవాలి. మనస్సు అదుపులోకి రావటానికి ఇదొక్కటే మార్గం. పాలపొంగులు అడగారిన తర్వాత అటువంటి ధృతి ఏర్పడుతుంది. జీవితమూ సాఫీగా సాగిపోతుంది. అందుకు రాగిణిని ధ్రువతారగా రఘూ జీవితయానంలోకి పంపాలని వెంకన్న ఆత్రపడ్డాడు.

రాగిణిని పాడమన్నాడు వెంకన్న—రాగిణి మనోభావాలకు, ఉద్వేగానికి, సమయానికి అనుగుణంగా భాగేశ్వరీరాగంలో దూరాన పొన్నచెట్టు నానుకుని గొంతు విప్పార్చి పాడింది. ఆ లలితగీతం ఆమెగొంతులోనుండి—ప్రోషితభర్తృకలా వెలువడి—గంభీరమై ఆ కొండల నావరించింది.

అందరాని చందమామ అందాలేదనుకుందనేలా అని ఆపాటకు పల్లవి. అందని అందం గగన కుసుమం కాదా అనే ప్రశ్న ఆ పాటకు అనుపల్లవి. పరుగెత్తి పాలుతాగటం కన్న నిలబడి నీళ్ళుతాగటం మేలు అని బోధించింది. కామంలోపడి ప్రేమ అనుకోవటం పిచ్చితనం అని తెలియజెప్పింది. హృదయ ద్వారంవద్ద వేచియున్న తనను తృణీకరించటం న్యాయమేనా అనే ఆమెహృదయ స్పందన ఆపాటలో ఒక చరణమైంది.

ఆపాటలో ఆర్తికి కొండలే కరిగినట్లు చెంగట చంద్రవంకవాగు జలజల జారింది.

శోకంలో ఆమెగొంతు జీరతేలి—నిండారిన వియన్నదిలా ఆగానం పారువారింది. ఆమె పాటకుపొన్నచెట్టు సైతంఅశ్రువులురాల్చిందా అన్నట్లుఉండుండి పూలు రాలినాయి. కృష్ణవేణమ్మ తన అలలతో జలతరంగిణులు పలికించి రాగిణి గీతికకు లాలిత్యం కలిగించింది. వాలుగాలు లీలగా రదీవ వంజుల మధుర లలనా గానలహరీలతికను రఘూ చెవులకు ఉంగరాలుగా చుట్టాయి.

రఘూ చకితుడైనాడు. చలించాడు. కలయచూశాడు. గాలికి చెవియొగ్గి విన్నాడు. అడుగు సాగలేకపోయినాడు. రోగార్తునకు ఔషధంలాగ ఆ మధురగానం భాగేశ్వరీ స్వరరాగ సుధా తరంగాలతో తనకు అమృతభిక్ష పెట్టినట్లున్నది. శూన్యమైన మనస్సులో ఈ అమృతం నిండింది. వియోగగ్రీష్మతాపానికి ఎండి మోడైన తనువు పులకించినది. ఒక ఆనందము కాదు. ఆశ్చర్యము కాదు. ప్రేమ కాదు, సంగీతము కాదు. తృప్తి కాదు. సంభ్రమము కాదు. ఇవన్నీ కలసి ఏవో చిరంతనస్మృతులు పెల్లుబికించి అతనిని ఉక్కిరిబిక్కిరిచేశాయి. ఉన్మాదిలా అతడు చెవులు రెండూ మూసి 'రాగిణీ' అని పంచప్రాణాలుగ్గబట్టి బిగ్గరగా హృదయకవాటం తెరచి పిలిచాడు. కను దిగి పరుగెత్తాడు. వెంకన్న నిలువునా నీరయిన కరుణరసమూర్తిలా జాలి కురిసినా, పద్మనాభం ఆశ్చర్యంతో విభ్రాంతుడైనాడు. రాగిణి అతనికి అభిముఖంగా జీవనదిలా పరుగుపెట్టింది. ఆమె ఆనందానికి మేర లేదు. ఆమె ఆనంద విహంగమై ఎగసిపోయినది. గుట్టమీదనుంచి ఇదంతా చూసిన పద్మనాభం ఈ మధుర సంధానానికి సాధనమైన వెంకన్న అపూర్వప్రతిభావిశేషానికి బదులు వెంకన్నను గట్టిగా కౌగలించుకుని ఆరాధించాడు.

ఏ గూటిచిలక ఆ గూటికి చేరినట్లు రాగిణి రఘూ కౌగిలిలో కలిసిపోయింది. పవిత్రమైన రాగ, భావాలు కలసినట్లున్నది ఆ సంగమం. రాగిణి చెక్కుటద్దాలమీద జారిన కన్నీటి కాలువలు కట్టలు తెగి ఒక్కసారి ప్రవహించాయి అది వారి సంయోగంలో 'అషాఢస్య ప్రథమ దివసే' అన్నట్లున్నది. ఆనందము కట్టలు తెగి ప్రవహించినట్లున్నది. ఆ రాగభావనా సంయోగానికి తాను అంతర్వర్తినియైన సరస్వతి నన్నట్లు కృష్ణ గలగల మన్నది. రజనీనామ సంస్మరణ చేసిన అతని అంతరాంతరమునుండి ఆ పారవశ్యంలో 'రగిణీ' అనిరఘూ పిలచాడు. వారా అలౌకిక రసానందలోకంనుండి బయటపడి పదిఅడుగులు ముందుకు వేశారు.

ఈశాన్యదిశగా వారు నడచిపోతున్నారు. తూర్పునుండి వెలుగురేకలు వారి హృదయాల్లో వెలుతురు నించుతున్నాయి.

రాగిణి కథ అంతా చెప్పింది. రఘూ వెంకన్న పునర్దర్శనానికి తపించాడు. చీకటి పూర్తిగా తొలగిపోలేదు. అలా వారు కొంతదూరం నడచి వెడుతుండగా ఇద్దరికీ ఒక దివ్యరూపం సాక్షాత్కరించింది. ఎత్తుగా ఒక వేదిక. ఆ వేదికపై ఎవరో మహనీయుడు దక్షిణ పార్శ్వగతుడై పడుకొన్నట్లు గోచరమయినది. ఆకృతిలో

జీవనరాగం

ఆ రూపము ఒక చిన్న కొండంతగా ఉన్నది.

రఘూ, రాగిణీ ముందుకువెళ్ళి చూశారు. అది తథాగతుని దివ్యముద్ర. అమర కళాఖండం! భగవత్సాక్షాత్కారమునొందిన తపస్వుల లాగా రాగిణీ రఘూలు బుద్ధదేవుని పాదారవిందాలపై మోకరిల్లి ఆనందబాష్పాలతో అభిషేకించారు. రఘూ నిశ్చేష్టుడై చూశాడు. రాగిణి బుద్ధుని చరణాంకితమై ఉన్న అక్షరాలు పరిశీలించి రఘూను అడిగింది. నునక వెలుగులో, 'సంఘం శరణం గచ్ఛామి' అనేమాటలు వారు చదివారు. రఘూకు జ్ఞానోదయమైనట్లు తూర్పున ఉదయార్కుడు అరుణద్యుతులతో పాత తెరిచాడు.

'రాగిణీ నేనెంత పాపిని'—రఘూ యీ మాటలన్నాడు.

రాగిణి అతని ముఖంలోకి చూసింది.

'ఈ పవిత్రప్రదేశంలో ఇన్నాళ్ళుగా ఉంటూ ఇంతవరకు తథాగతుని దివ్యసంగీతం వినిపించే ఈ శిల్ప వీణలు చూడనేలేదు. వాటి సంగీతం విననేలేదు. ఎన్నడూ ఈ దిక్కుకు రానేలేదు. నీవు వచ్చిన మరుక్షణంలో అప్రయత్నంగా ఇక్కడకు వచ్చాను. సుగతుని సందేశం నాకిన్నాళ్లూ జ్ఞాపకమైనారాలేదు.' అని గాద్గదికంతో రఘూ అన్నాడు. అప్రయత్నంగా రఘూ దుఃఖం రాగిణి కళ్ళలోను ప్రతిబింబించి రెండు కన్నీటి చుక్కలు శిల్పధూళిలో పడి పోయినాయి. అక్కడే వారిద్దరూ ఒక ప్రమాణం చేశారు. కొన్నాళ్ళపాటు తథాగతునితాత్త్విక సంగీతసాధనలో బ్రతుకు పండించుకోవాలని, ఆపరిణతితో లోకంలో సంగీతం వినిపించాలని.

*   *   *

రఘూ, రాగిణీ కుటీరం చేరేటప్పటికి కుటీరంలో ఎవరూ లేరు. రాగిణికాఫీపెట్టింది. ఇంతలోవెంకన్న, పద్మనాభంవచ్చారు. పద్మనాభంబుజానహార్మోనియంఉంది. రఘూఆశ్చర్యపడి చూశాడు. పద్మనాభం హార్మోనియం ప్రోగించి 'నేనేనండి పక్కవాద్యం పద్మనాభాన్ని'అన్నాడు. రాగిణి నవ్వింది-ఆమె నవ్వుచూసి రఘూ కూడా నవ్వాడు.

రాగిణిముఖంలో తొలిసారి నవ్వుచూసిన వెంకన్నకు అపూర్వమైన ఏదో అనుభూతి కలిగింది. ఏదో స్మృతి కలిగింది. అతని పిచ్చితనం మళ్ళీ ప్రకోపించినట్లయింది. ఎవరో అతన్ని పిలిచినట్లు మనస్సు కలచినట్లూ అయింది. ఇంతలో ఆమె వేడికాఫీ తెచ్చి అందించింది.


జీవితనాటకలో చీకటి తెర తొలగిన ఆశాదీపం వెలిగిన రాగిణి ముఖం కొత్తగా ఉంది. ఆమె రూపే మారిపోయింది. కొత్త పోలికలు ఆమెలో కదలులాడినాయి. వెంకన్నకు అతని సంసారపు తొలి రోజులు జ్ఞాపకం వచ్చాయి.

*   *   *

రఘూ,రాగిణీ వాళ్ల ఉత్తరాలు చూసుకుని ప్రక్కగదిలో కబుర్లలో ఉన్నారు. మళ్ళీ ప్రయాణం మాటలు మాట్లాడుకుంటున్నారు. ఆ అమ్మాయి ప్రయాణం మాట అంటుంటే వెంకన్నకు ఎవరో ప్రియబంధువు దూరమయ్యేవేళ కలిగేటంత బాధ కలిగింది. అతనికేమీ తోచలేదు. తొందరపడ్డాడు. తానే ముందు అక్కడనుండి వెళ్ళిపోవాలనుకున్నాడు. తనను ఒంటరిగాచేసి వాళ్ళు వెళ్ళిపోవడం అతనికి వెలితిగా ఉంది. అతనిపై అతనికి జాలివేసింది. అతని కళ్ళలో తానుచూసిన రాగిణి ఉత్తరాలు మెదిలాయి. రాగిణి నవ్వులో అతని భార్య కనిపిస్తోంది. తన బిడ్డేనేమో అని సంభ్రమం పొందుతాడు. ఇంతటిపోలిక తానెవ్వరిలోనూ చూడలేదు. ఇలాగే ఆమె వక్రంగా నవ్వేది. కళ్ళు చిట్లించి అచ్చం అలాగే నవ్వేది. ఈ తలపులతో ఉక్కిరిబిక్కిరి అయిన వెంకన్న వచ్చినాడు గోడకు తగిలించిన సంచీ తీసి దులపడం మొదలుపెట్టాడు. తన గోవింద బొట్టు డబ్బా, బట్టలు సంచీలో మడుస్తున్నాడు. పద్మనాభం 'ఏమిటవన్నీ ఇప్పుడు సర్దుతున్నావు వెంకన్నా' అన్నాడు.

'ఇంక నాకు సెలవిప్పించండి.'అన్నాడు వెంకన్న.

ఈ మాటలకు గదినుండి రాగిణి, రఘూలు బయటకు వచ్చి చూశారు. పద్మనాభం ఆశ్చర్యపోయాడు.



"అప్పుడే తిరుగుముఖం పట్టావ్ ! చక్కెర స్టాకులేదా!!"
చిత్రం : ఎస్. సంతానం, నెల్లూరు.

వెంకన్నకళ్లలో నీళ్లుతిరిగాయి. రఘూకు దణ్ణంపెట్టి 'సెలవిప్పించండి బాబూ' అన్నాడు. ఆమాటలన్నప్పుడు రఘూకు అది ఏమిటో తెలీలేదు. రుద్ధకంఠంతో వణికే పెదవులతో వెంకన్న 'వస్తాతల్లీ'అని రాగిణితో చెప్పాడు.

'అదేమిటయ్యా-మమ్మల్ని ఎంచేసి వెడతావు' రాగిణి ఆదుర్దాగా అడిగింది.

కోల్పోయిన తనబిడ్డ ఎదురుపడి అడిగినట్లయింది-పిలిచినట్లయింది.

తనకు తల్లీ తండ్రీలేరని, వెంకన్నను తండ్రిగా చూసుకుంటానని రాగిణి అన్నది.

*   *   *

'చెప్పకూడదుగాని తల్లీ నాకూ ఒకప్పుడు నీవంటిబిడ్డ ఉండేది. అది ఇప్పటి సంగతా-పందొమ్మిదేళ్ల నాటి మాట! నాతల్లి నవ్వినా, నాతల్లి తల్లి నవ్వినా తల్లి-అచ్చంగా నువ్వు నవ్వినట్లే ఉండేది. ఆకళ్లు అవే—ఆనవ్వు అదే-మాతల్లికి చిన్నప్పుడు చంటిబిడ్డగుణం వచ్చింది. అప్పుడు పొట్టమీద చురకలు వేశాము. అంతా అనే వాళ్లు-బంగారంలాంటి పిల్ల అందం చెడగొట్టావయ్యా వెంకన్నా అని నేననేవాణ్ణి, మా తల్లి -క్ష్మి—వేసిన చురకలు కూడా మా తల్లి అందాన్ని రెట్టింపే చేస్తాయి అని. మాలక్ష్మి కోటప్పకొండలో మాయమైంది-నాయింటి లక్ష్మిని దేవుడెత్తుకుపోయినాడు. నేను మిగిలాను!' అని బావురుమన్నాడు వెంకన్న.

రాగిణికి ఏమీ అర్థంకాలేదు. ఆమెకు కూడా కళ్లనీళ్ల పర్యంతమైంది. ఏదో తెలియని వేదన ఆమెలో కదలాడింది. తనకు పొట్టపైన చురకలు ఉన్నాయి. రాగిణి

జీవనరాగం

అప్రయత్నంగా ఇప్పుడు వాటిని తడుముకుంది.

—'మూడు చుక్కలు నాకూ ఉన్నాయి ఏమిటి చిత్రం' అన్నది.

వెంకన్న ఒక్కసారిగా 'తల్లీ లక్ష్మీ' అన్నాడు. రాగిణి 'ఏమిటయ్యా' అన్నది. వారి ఆత్మలలో వారు ఒకరు తండ్రి అని, ఒకరు కుమార్తె అని ఆ క్షణంలో ఇరువదియేండ్ల జ్ఞాత వేదనను, ఇరువదియేండ్ల అజ్ఞాత వేదనను అనుభవించి తమ పవిత్రమైన గతకాలానికి స్మృతి చిహ్నంగా అశ్రుతర్పణం వదిలారు.

రఘూ సభ్యుడైనాడు. పద్మనాభం ఆశ్చర్యానికి అంతేలేదు. వెంకన్న రాగిణిని ఒడిలోనికి తీసుకని 'నా తల్లీ' అంటూ తల నిమిరాడు. ఫాలాన్ని ముద్దిడుకున్నాడు. అప్పుడు రాగిణి తన కథ చెప్పింది. వెంకన్న కథ వింటూ అశ్రువులు రాల్చాడు. "అమ్మా నిన్ను పెంచిన వాళ్లు దేవతలు సుమా" అన్నాడు.

కోటప్పకొండ వైపుకు తిరిగి ఆ దేవరను తలచుకొని నమస్కరించాడు.

వెంకన్న రాగిణిని తన చిన్న హృదయానికి హత్తుకున్నాడు. అతని ముసలి గుండె తృప్తితో గుబగుబలాడింది. నీలాలు కొరిన తన అందాలకందు తొగరు కన్నులు తురాయి పూత పూసినట్లు ఎరుపెక్కాయి. మంచు బిందువులు తుడిచిన ఎర్రగన్నేరు మొగ్గల్లా ఆ రెండుకళ్లూ కన్నీట కందలించాయి. ఎండిపోయిన తన జీవితారామంలో మళ్లీ అకాలిక పూలు పూసింది.

రాగిణి తనకూతురు కాగలదని అతను కల కన్నట్టు లేదు. కలవరింపలేదు. కనకుండానే కల పండింది అనుకున్నాడు

'ఇక అమ్మా నాన్నా నీవేగా' అన్నది రాగిణి హృదయభారంతో.

'నాకు కనిపించిందమ్మా మీఅమ్మ' అన్నాడు వెంకన్న. ఆమె ఆ మాటకు ఆశతో ఆశ్చర్యంగా చూసి నిష్ప్రహాంగా మళ్లీ మునిగింది. రాగిణి ముఖాన్ని రెండు చేతులలో ప్రమిద దీపంలా పట్టుకుని 'నీవు కనిపించావు— నాకు మీ అమ్మ కనిపించింది. నీకు మీ అమ్మ కనిపించాలంటే తొందరగా పెళ్లి చేసుకుని........" ఇక మాటలు అనలేక పోయాడు వెంకన్న బరువుగుండెతో.

* * *

ఆ సాయంకాలం వెంకన్న అధికార పూర్వకంగా ఇలా ప్రకటించాడు: "మీ యిద్దరికీ మంచి రోజు చూసి కోటప్ప కొండమీద పెళ్లి జరిపించాలి. అందాకా మీరు ఇక్కడే ఉండితీరాలి'

మీగడ తరకలు

ప్రబంధనకు పేరొందిన 'పాండురంగ మాహాత్మ్యము'ను రచించిన మహాకవి తెనాలి రామలింగ కవి. ఈతనినే తెనాలి రామలింగ కవిగా కూడ లోకము పిలచుచున్నది. ఈ మహాకవి కృతులుగా నిప్పటికి లభ్యము లయిన వాటిలో పాండురంగ మాహాత్మ్యముతో బాటు, ఘటికాచల మాహాత్మ్యము, ఉద్భటారాధ్య చరిత్రమును గలవు. ఏతద్గ్రంథ ప్రమాణముల బట్టి తొల్లి రామలింగడను పేరితోను, తరాత్ర దర్వాత రామకృష్ణుడుగాను అతడే ఈ గ్రంథముల రచించినట్లు స్పష్టముగా దోచుచున్నది. దీనికి ప్రబల ప్రమాణము లాతని కృతులే. కావున తొలుత శైవుడైన రామలింగడు వైష్ణవ సంప్రదాయము నవలంబించిన వాడై తనపేరు రామకృష్ణునిగా మార్చుకొన్నాడనక తప్పదు.

తెనాలిరామలింగ (కృష్ణ)ని జన్మస్థలము తెనాలి. ఆయన కౌండిన్యస గోత్రుడు, శుక్ల యజుర్వేది. తండ్రిరామయ. తల్లి లక్ష్మమ్మ. వంశాభిధానము గార్లపాటివారు. తెనాలిలో పుట్టి పెరిగిన కారణముగా వారింటి వారందరిని 'తెనాలి' వారని పిలచుట పరిపాటియైనదేగాని అది వారింటి పేరు మాత్రము కాదు.

పాండురంగ మాహాత్మ్యమున
"శైవవైష్ణవ పురాణావళీ సావార్థ
ములు నీకు కరతలామలక విధము
లంధ్రభూమికుచాగ్రహారాభమైన
శ్రీ తెనాల్యగ్రహార నిర్ణీత శక్ర
శాఖికా కోకిలమవీవు సరసకవివి
రమ్యగుణ కృష్ణ! రామయరామకృష్ణ!" అని

"శా—సదనీ రూపము రామకృష్ణకవి చంద్రా! పాండ్రంకి క్షేత్రరా" అని రామలింగ కవి చెప్పుకొన్నాడు. ఇందు తొల్లటి 'శైవ వైష్ణవ పురాణావళీ సార్థములు నీకు కరతలామలక విధములు' అన్న వాక్యమును బట్టి రామలింగడే రామకృష్ణుడుగా తన పేరు మార్చుకొన్నట్లు, శైవవైష్ణవ సంప్రదాయ నిష్ణాతుడైనట్లు స్పష్టము.

తెనాలి నగరమున నేటికిని గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున

శ్లో॥ శ్రీ తెనాలినగరే శ్యరాజయద్గార్ల
పాటి పురరామపండితః
శుక్ల మాఘసిత పంచమీగురౌ
రామలింగ మమయోత్సవాకృతిమ్,

అని ఉత్సవ విగ్రహ పీఠపు వెనుక చెక్కబడి యున్నది.

రామలింగకవి శైవుడుగా నున్నప్పుడు 'సహజ శైవాచార' యన్న పదము తనను గూర్చి వాడుకొన్నాడు.

లక్షణ గ్రంథకర్తలు, తర్వాతి కవులు రామలింగకవిని రామకృష్ణుని కాక, రామలింగనినియే పేర్కొనిచి పేర్కొన్నారు.

లింగనిష్ఠు కల్యాలు చెలింగని మే
చకకంధరుం నిద్రిశూ
లింగని సంగతాళి లీలలింగ
కర్దమదూషితస్మృణా
లింగని కృష్ణచేలుని హాలింగని
నీలకచన్ విధాతృనా
లింగని రామలింగకవి లింగని
కీర్తి హసించు దిక్కులన్.

అను ప్రసిద్ధమైన చాటువులో కూడా వాతడు రామలింగనినియే ఏర్పడియున్నది. రామలింగని గూర్చి వివిధ్య కథ లెన్నియో ఆంధ్రదేశమున అబాలవృద్ధము బహుళ ప్రచారములో నున్నవి. రామలింగని పేరు చెబితే ఏదు కథలు చెప్పుకోవాలనే కూట కూడా జనవాడుకలో ఉన్నది. ఈ కథలు చాలవరకు కట్టుకథలు. ఇవి రామలింగని హాస్యచతురునిగా, శృంగార ప్రియునిగా చిత్రించునవి. అందును ఎక్కువగా రాయల ఆస్థానమున రామలింగని గూర్చిన వీ కథలు. శ్రీకృష్ణదేవరాయలకు రామలింగకవి సమకాలికుడే! రాయల మరణానంతము అళియ రామరాయుని ఆస్థానమున కూడ నీతడు ప్రవర్తిల్లినాడు. చాటు పద్యములలో పెక్కులు రామలింగకవి చెప్పినవిగా బహుళ ప్రచారము నొందియున్నవి.

'ఓయమ్మలార! మంగులు
వేయేల మకారకొమ్ము విడకవి గానిన్
వాయెత్తకుండ జేసిన
వాయెత్తగు రామరాయ వసుధేశునకున్.'

అను చాటుపద్యమునుబట్టి రామరాయల ఆస్థానమున కూడ భట్టమూర్తిపై రామలింగని ప్రతాపము సాగుతున్నట్లు తెలియును.

కందర్పకేతు విలాసము, హరిలీలా విలాసము అను గ్రంథములుకూడ రామలింగ కవి వ్రాసినట్లు ప్రబల ఆధారములున్నవి, కాని అవి లభ్యముకాలేదు.

రామలింగని 'పాండురంగ మాహాత్మ్యము', పాఠకజనులకు రసానంద బ్రహ్మానందముల సమముగా నందించగల రసాయనము. నిగమశర్మ అక్కవంటి మహాసాధ్విని ఆంధ్ర హృదయములలో చిరంజీవినిగా చేసిన యశస్సు ఆ మహాకవిదే.

గంగా సంగము మెచ్చగించునె
మదిన్ కావేరి దేవేరిగా
సంగీకార మొనర్చునే యమునతో
సానందముం బొందునే
రంగత్తుంగతరంగ హస్తముల
నారత్నాకరేంద్రుండు నీ
యంగంబంటి సుఖించునే
గుణభద్రా తుంగభద్రానదీ!

ఈ పద్యమునలెనే, దీనిని చెప్పిన రామలింగకవి కీర్తియు, అతని అమృతపాత్రలు నిగమశర్మ అక్క, నిగమశర్మలును, పాండురంగ మాహాత్మ్యము, ఉద్భటారాధ్య చరిత్రము తక్కిన కవితామృత చాటుధారలును తుంగభద్ర ప్రవహించినన్నాళ్లు అజరామరమై విరాజిల్లగలవు. ★

—రామరాజామాత్య

రఘూ రాగిణిలా, రాగిణి రఘూలా ఎందుకో సిగ్గుపడిపోయారు.

'హైః వెంకన్న బాబాయ్' అన్నాడు ప్రక్క వాద్యం పద్మనాభం.

'నన్నొదిలి ఆయనకు ప్రక్కవాద్యం వాయిస్తున్నావా' అన్నట్లు ఉరిమి మాశాడు రఘూ పద్మనాభం వైపు.

'ఇహ నా పని అంతే - మీకు తోడు పాడేవారు దొరికారుగా' అన్నాడు రాగిణి వైపు మాస్తూ పద్మనాభం.

రఘూ రాగిణీ దూరంగా కొండలలోకి పరుగెత్తారు.

'తిరిగి మామూలు స్థితికి రావడానికి ఎంత గడబిడ జరిగింది రాగిణి' అన్నాడు రఘూ.

'చిత్రవిచిత్రానుభూతులతో మీరు జీవితం రాగమాలికలా ఆలపించారు. సరాగాలు, విరాగాలు, అనురాగాలు, ఏవేవో పాడిపాడి తిరిగి పాతపల్లవి అందుకోవడం కష్టమని మీకూ తెలుసుగా.'

'ఇంతకూ పల్లవి ఏ రాగం?'

అందుకు రాగిణి తుణం సేపు ప్రేమమయమై కౌగలించుకుంటున్నట్లున్న సర్వప్రకృతిని చూసి పెన్నిధిలా వున్న రఘూతో 'జీవనరాగం' అని అతనిలో కలసిపోయింది.

రాగిణిలో మధురప్రకృతిని తిలకించి పులకించిన రఘూ 'రాగిణి' అంటూ తన జీవన రాగిణి లలాటంమీద తృప్తిగా ఒక అనురాగ మూర్ఛన ముద్దుగా పలికించాడు. అది ఆమెకూ, అతనికి హృదయంలో ప్రతిధ్వనించింది. దానితో అంతకుముందు జరిగిన కథంతా ముగిసింది. ★

[సంపూర్ణం]

భాగ్యనగరంలో చార్ మినార్
వాస్తుకళాసౌభాగ్యానికి సంకేతం

కె. ఆర్. ఎస్. స్వామి

నిత్య పరిణామం పొందే ఈ ప్రపంచంలో తరతరాలుగా చెక్కు చెదరక, మారక, నిలచి ఉండేవి కొన్ని వుంటాయి. మన భారతదేశములో అడుగడుగునా కనిపించే చారిత్రిక విశేషాలలో కొన్నింటిపట్ల ఇది నిజం వర్తిస్తుంది.


స్వాతంత్ర్యం రాక ముందు హైదరాబాదు సంస్థానంలో అమలో వున్న కరెన్సీనోట్లమీదా, ఆ పేరుగలఒకరకం సిగరెట్లమీదా, అటువంటి ఒకపురాతన కట్టడం ముద్రగా ఉండడంమనకు తెలుసు. అది ఆంధ్ర రాజధానీ నగరంమధ్యలో నిటారుగా నిలచి ఉన్న చార్ మినార్.

చార్ మినార్ అంటే నాలుగు స్తంభాలు. ఈ కట్టడాన్ని గోల్కొండ నవాబు మహమ్మద్ కులీషా 1591లో నిర్మించాడు.


తాజ్ మహల్ వంటి కట్టడానికి హేతువేమిటో చరిత్ర స్పష్టంగా తెలుపుతున్నది కాని చార్ మినార్ నిర్మాణానికి హేతుభూతమైనచరిత్ర ఏమిటో స్పష్టంగా నేటికీ తెలియరాదు. జనశ్రుతులు రకరకాలుగా వున్నాయి. అందులో ఒకటి పదహారవశతాబ్దంలో హైదరాబాదు నగరం ప్లేగు వ్యాధినుండి రక్షింపబడినప్పుడు విజయ సంకేతంగా ఈ చార్ మినార్ నిర్మితమైనట్లు తెలుపుతుంది. కాగా చార్ మినార్ ప్రాంతములో నాడు గల పెద్ద కోటకు ఇది సింహద్వారంగా ఉండేదని మరోవాదన!

1687 లో హైదరాబాద్ నగరాన్ని సందర్శించిన యం. థీవ్ నాట్ అనే ఫ్రెంచి యాత్రికుడు చార్ మినార్ ను ఇలా అభివర్ణించారు.


"చార్ మినార్ నాలుగు గోపురాలు కలిగిన చతురస్రాకార నిర్మాణం. ఇది రాతి చెక్కడాలతో అందంగా నిర్మించబడింది. క్రింద నాలుగు పెద్ద ద్వారాలు వున్నాయి. క్రింద పెద్ద హాలులాగా ఉంటుంది. ఇక్కడ ఏడెనిమిది అడుగుల ఎత్తు గల శిలావేదిక ఉన్నది. ఈ వేదిక ఎక్కడానికి మెట్లు కూడా వున్నాయి. చార్ మినార్ గోపురం పైఅంతస్తులో నీరు నిల్వ చేసేటందుకు ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఈ కోటలోని నీటివాడకానికి ఇక్కడినుండి నీటి సరఫరా సులువుగా జరుగుతుంది. కోట చిట్టచివరి అంతస్తులకు సైతం సులభంగా నీటి సరఫరాకు వీలున్నది. హైదరాబాదు నగరంలోకల్లా ఈ చార్ మినార్ చుట్టూగల ప్రదేశమంత సుందరప్రదేశం మరొకటి లేదు. ఐతే ఇక్కడ వున్న దుకాణాలతో ఈ సౌందర్యం శోభించకుండా చామకమకలాడుతున్న గడ్డితో కప్పబడిన చెక్కబడ్డీ దుకాణాలు దీనికి కారణం. వీటిలో రకరకాలపండ్లు అమ్ముతారు"



మూడు వందల ఏండ్లు గతించినా నేటికీ పరిసరాల గలీజు దృశ్యాలవల్ల చార్ మినార్ అందం రాణించడం లేదు. ఏది ఏమైనా చార్ మినార్ ప్రాచీనాగరికతా విజయ చిహ్నమని పాశ్చాత్య చరిత్రకారులు లోకను వర్ణించారు కూడా. దీనిని పారిస్ లో ని



చక్కని పనివాడితనం కనిపించే చార్మినార్ శిల్పం



చార్మినార్ లోని చిన్న మసీదు.

"ఆర్క్ డి ట్రయంఫ్" తో ఆయన పోల్చాడు చార్ మినార్ కన్న పారిస్ లోని ఆ విజయ సౌధం 25 అడుగుల ఎత్తు తక్కువ. నాలుగు దిశలకు అభిముఖమైన నాలుగు ప్రవేశమైన 'ఆర్చీ'లతో చార్ మినార్ 186 అడుగుల ఎత్తున మానవ నిర్మితమైన శ్వేతపర్వత శిఖరంలా ఆంధ్ర రాజధానిలో నేటికీ నిలిచి వున్నది.

చతురస్రాకారమైన దీని పునాది ఏవైపు చూసినా 100 అడుగుల నిడివి వుంటుంది. 'ఆర్చీ'లు 50 అడుగుల వెడల్పు ఉంటాయి. పదిహేడవ శతాబ్దములో హైదరాబాద్ మొగల్ పరిపాలనలో ఉన్నప్పుడు చార్ మినార్ పిడుగుదెబ్బకు పగులు చూపింది. ఆ రోజుల్లోనే దీని పునర్నిర్మాణానికి 60000 రూపాయలు ఖర్చు అయిందట. పదినిమిదవ శతాబ్దంలో చాలా కాలంపాటు ఫ్రెంచి జనరల్ బుస్సీ దొరకు, అతని సైన్యానికి చార్ మినార్ ప్రధాన స్థావరంగా వుండేది. తరువాత మహమ్మదీయ ఆస్తిక కళాశాల ఇక్కడ నెలకొల్పబడింది.

చార్ మినార్ గోపురాల మీదకు ఎక్కి చూస్తే జంట నగరాల సుందర దృశ్యం కడు రమణీయంగా కన్నుల గడుతుంది. హైదరాబాదు భారత్ లో కలవక పూర్వం నిజాం కొలువుంటే దీని బురుజుల ఎత్తు ఎక్కువ కావడంవల్ల ఎవరినీ ఎక్కనిచ్చేవాళ్ళు కాదు. దాదాపు నలభై ఏళ్ళ క్రితం తిరిగి దీని పునరుద్ధరణ జరిగింది. అప్పటినుంచీ స్థిరముగా నిలచివుంది చార్ మినార్.

స్వాతంత్ర్యం రాకముందు రోజులలో చార్ మినార్ చుట్టూ 'కొత్వాలీ పోలీస్ దళం' గస్తీ ఉండేది. మొహర్రం పర్వదినంలో మాత్రం చార్ మినార్ వద్దకు ప్రజలకు ప్రవేశం కల్పించబడేది. అందుకు గుర్తుగా ఉత్తర ద్వారంలో ఆకుపచ్చ జండా ఒకటి ఎగుర వేయబడేది.

చార్ మినార్ అట్టడుగునుంచి గోల్కొండ కోటకు భూమిలో ఆరుమైళ్ళ పొడవున సొరంగం వున్నదని స్థానికంగా ఒక జనశ్రుతి ఉన్నది. పూర్వం గోల్కొండ కోట నేలిన షాహీ నవాబుల అంతఃపురంలోనికి ఈ సొరంగం దారి తీస్తుందని వాడుక.

కొద్ది సంవత్సరాల క్రితం దాకా అంతా ఇది కట్టుకథగా త్రోసివేసేవారు. అయితే అయిదు సంవత్సరాల క్రితం నిజాం పెద్దమనుమడు ముఖర్రంజా రాకుమారుడు ఈ సొరంగం ఉన్నట్టు విపుల పరిశీలన ద్వారా తెలుసుకున్నాడు. దానితో ఇది నిజమేనని తేలింది. ఆర్కేలాంతర్ తో కొంతమంది గోల్కొండ కోటలోని ఈ సొరంగాలలో కొంతదూరం పోయారు. ఆ తరువాత గోడలు పడిపోయి సొరంగం పూడిపోయింది. ముందుకు పోవడం సాధ్యం కాలేదు. ఒకసారి ప్రక్క ప్రక్క ఇద్దరు ముగ్గురు జట్టుగా నిలబడి పోవడానికి తగిన వైశాల్యం ఈ సొరంగంలో వున్నది. ఐతే ఈ సొరంగం చార్ మినార్ వైపుకే ఉన్నది. అప్పటినుంచి తిరిగి పరిశోధనలు జరుగనే లేదు.

చార్ మినార్ భారతదేశంలో వెలుగొందిన అనేక వాస్తు కళాకృతులలో ఒకటి. ముస్లింల కళాకౌశలానికి చార్ మినార్ ఒక సంకేతం. తరతరాల చారిత్రక సందేశమే ఆ సంకేతం మనకు వినిపించే సంగీతం!

హరివంశము



యోహరివంశం శేఖయతి
యథావిధినా మహాతపాః నపది
న జయతి హరిపదకమలం
మధుపోహి యథా రసేన లుబ్ధః॥

వ్రజనివాసపర్వము-1

నందగోపుని లోగిలి అప్పుడు సాక్షాత్తూ వైకుంఠం దిగివచ్చినట్లు వుంది. ఆయనకు యశోదయందు ఇదే ప్రథమసంతానము. అందులో ఆ పుట్టిన పిల్లవాడు ఎట్లా వున్నాడు! నందునికి ఆ పుట్టినవాని అందం మనస్సుకు అందకుండా వుంది. యశోద! ఆమె ఆనందానికి అంతులేదు. ఆవిడ తన ప్రక్కపైనవున్న పిల్లవానిని చూచుకొని తబ్బిబ్బైపోయింది. ఎనిమిది నెలలు నిండి, ఎనిమిది రోజులు గడిచినంతలో కాన్పు జరుగుతుందని ఎవరు అనుకున్నారు! నందగోపుడు అనుకోలేదు. యశోద అనుకోలేదు. తక్కిన వారిబంధువులు ఎవ్వరూ అనుకోలేదు. అయినా ఆ ఎనిమిదో నెల ఎనిమిదో రోజున ఆ యశోద నల్లని వానిని, పద్మనయనమ్ముల వానిని, ఆనందాన్ని రంగరించి పైన చల్లుతూవున్న వానిని కన్నది. అది ఆనందం కాక మరేమవుతుంది.

నందగోపుడు ఒక్కచోట స్థిమితంగా కూర్చుండలేకపోతున్నాడు. ఆనందం అన్నది తరంగాలు, తరంగాలుగా వస్తుంది. సముద్రం పోటుపాడిచినట్లు వస్తుంది. అతనికి ఆనందం ఇప్పుడు పుక్కిలింతలవుతున్నది. గిలిగింతలు పెడుతున్నది. ఒక్కసారి యశోద పురిటిగది దగరకువచ్చి తొంగి చూస్తాడు. అక్కడ చేరిన స్త్రీలు నందగోపుణ్ణి చూచి విరసమైన సరసాలు ఆడుతారు. నవ్వుతారు. అక్కడినుండి నందగోపుడు ఇల్లంతా కలయ తిరుగుతాడు. వీధిలోకి వచ్చి అరుగుమీద కూర్చుంటాడు. అక్కడ చేరివున్న శ్రోతలను చూచి, తాను ఏదో మహా ఘనకార్యం సాధించినట్లు నవ్వుతాడు. వారు నవ్వుతారు. నందగోపుడు మళ్ళీ లోపలికి వస్తాడు. ఇట్లా ఆ రాత్రి నందగోపుని ఇంటిలో తెల్లవారుతున్నది. వాకిట్లో చెట్లు, దొడ్లో చెట్లు; పక్షులు తెల్లవారుతున్నదని సూర్యదేవుణ్ణి గూర్చి ఉపన్యాసాలు అలపిస్తున్నట్లు కలకలం చేస్తున్నాయి. ఆ రోజున ఆ పక్షుల కలకలం గూడా కోటి వేణువులు ఒక్కసారిగా ఊదుతున్నట్లు వుంది నందుడికి. వైకుంఠంలో విష్ణుదేవుని కొలువులో నారదుడు తుంబురుడు మొదలైన దేవగాయకులు వేయి మహతులను, వేయి వీణలను శారించి వాయిస్తున్నట్లు వుంది నందుడికి. తనకు ఈ నల్లని నందనుడు కల్గగా, కల్గినాడన్న భావను కల్గగా, నందుని మనస్సు సర్వము ఆనందధామమై రసజగత్తులలో ఉద్గీథమై మలకలు తిరిగింది. అతని శరీరం పులకలు తేరింది.

ఆ ఇంటిలో అందరికీ ఇదే ఆశ్చర్యం! పిల్లవాడు పుట్టగా తల్లికి తెలియకపోవడం ఏమిటి? ఒకమంత్రిసాని తోడులేక, ఒక ధాత్రి సహాయంలేక, యశోద ఈ పిల్లవానిని ఎట్లా కన్నది! వారు ఆమెను ప్రశ్నించారు. ఆమె సమాధానం చెప్పలేకపోయింది. అంతే కాదు. వారిని ఈ ప్రశ్న వేయాలని గూడా ఆవిడకు అనిపించలేదు నేను నొప్పులువచ్చి సొమ్మసిల్లి పడిపోయినాను. ఈ పిల్లవాడు అప్పుడు కల్గినాడు. నేను మూల్గివుంటాను. కేకలు పెట్టివుంటాను. మీకు ఇది అంతా ఎట్లా తెలియలేదు? ఆ ప్రశ్న వేస్తే వాళ్లు ఏమి చెప్పేవారో తెలియదు. సర్వశుభంకరంగా ఒక మహాకార్యం నెరవేరినతర్వాత కలే ఆనందం కొన్నిరెట్లయి వారిలో కదలాడటంచేత, ఈ రకమైన ఆత్మపరిశీలనం వారిలో ఎవ్వరూ చేసుకోలేకపోయారు. వేదాంతులయితే, ఈ అనతిని దశముక పురుష న్యాయంలో పసద్రాని ఏదో వ్యాఖ్యానం చేసివుండేవాళ్లు. కాని ఆ వట్టి వేతలకు వేదాంతం ఏమి తెలుసు! అందువల్ల అంతా వారికి విడ్డూర్యంగాను, అద్భుతంగాను వుంది. ఆ అద్భుతమే వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది.

ఆ పట్టణంలో ఆ ఇంటిలో తప్ప తక్కిన ఇండ్లలో స్థితి ఏమిటి? ఈ పిల్లవాడు ఇక్కడ ఇట్లా పుట్టినాడని ఎవరికైనా తెలుసునా? ప్రక్కయింటివారికి ఈ సంగతి—మా యశోద ప్రక్కలో చిన్నిమగవాడు పుట్టివున్నాడన్న సంగతి- చెబుదామా? ఈ ఆలోచన లేవి వారికి రాలేదు. ఎవ్వరూ పిల్లవానిని బోరుకొడించలేదు. పిల్లవాడు అందరిపిల్లలవలె క్యారు, క్యారున ఏడ్వలేదు. ఆ ఏడ్చిన ఒకటి రెండు సందర్భాలలో, అది ఏడ్చినట్లులేదు. శంఖం ఊదుతున్నట్లువుంది. శార్ఙ్గం నారిని సారించి టంగున మోగిస్తున్నట్లు వుంది. నందక ఖడ్గం పైర గాలిలో సాముచేయగా ప్రసన్ని తాలలు ఊదినట్లు వుంది కౌమోదకి అంచులతో మేరుపర్వతం శిఖరాలను గీసినట్లు ఉంది. కౌస్తుభం కాంతులు వెదజల్లుతున్నట్లు వుంది. ఎవ్వరూ ఆ పిల్లవాడు ఏడుస్తున్నాడనే అనుకోలేదు. తనకు అర్థంకాని సంగీతాన్ని దేనోపాడుతున్నాడు అనుకున్నారు.

నందునికి పిల్లవానిని చేతులలోకి తీసుకుందామనిపించింది. ఆయన పురిటి గది వైపునకు పోతున్నాడు. వాకిట్లో ఎవరో కొత్త మనిషి వచ్చినట్లు, ఆ వచ్చినవానిని తనతోటి శ్రోతలు కొందరు సమర్యాదంగా మాట్లాడుతూ మర్యాదలు చెపుతున్నట్లు, సవ్వడులు అతనికి వినవచ్చాయి. ఇప్పుడు ఎవరు వస్తున్నారా! అనుకున్నాడు నందుడు. తన స్త్రీలలో ఒక్కర్తెను పిలిచి ఆ వచ్చినవారెవరో

…కూచిరమ్మన్నాడు. ఆమె యింకా బయలుదేరకముందే "ఏమోయి! నందా! ఏదో కొత్త సంతోషంతో మీ యిల్లంతా కళకళలాడుతోంది. ఏమిటి శుభం?" అంటూ వసుదేవుడు లోపలకు వచ్చాడు. నందుడు ముందు అనుకున్నట్టు తాను ఒక్కడు పురిటి యింటిలోనికి పోలేదు. "అయ్యో! వసుదేవుడు గారా! సమయానికి వచ్చారు రండి, మా బాబు ఎట్లా వున్నాడో చూద్దురుగాని" అంటూ ఆయన్నుకూడా లోపలకు తీసుకుపోయినాడు. వసుదేవుడు కుఱ్ఱవాణ్ణి చూచాడు. ఆయన వదనం ఆనందంతో విప్పారిందా! లోపల అణుచుకుంటున్న దుఃఖంచేత కంపించిందా!!

"నందా! నువ్వు అదృష్టశిశువును కన్నావయ్యా! మంచి లక్షణాలుగల మగశిశువు. తేజస్సు కొట్టవస్తున్నాడు. నువ్వు ధన్యుడివి."

యశోదముఖం కలకలలాడింది. ప్రక్కమీద పిల్లవాడు గలగలా ఏడ్చినాడు. వసుదేవుని హృదయం కలుక్కుమన్నది. నందుడు పరవశం చెందాడు. "మా నాన్న! ఏడవకు! మా తండ్రి! యేడవకు" అంటూ సముదాయించాడు. వసుదేవునికి నవ్వొచ్చింది. అంతలో విచారమూ కల్గింది. ఆయన కళ్లముందు, పరిదీన వదన, దేవకి గోచరించింది.

"నందా! మా కఱ్ఱవాడు, రోహిణి కన్నవాడు సుఖమా!" అన్నాడు.

యశోద వసుదేవునివంక చూచింది. ఆయన కళ్ళలో అవి ఆనంద బాష్పాలో, కన్నపుత్రుణ్ణి ఇంతవరకు చూచుకో నోచుకోనైతినిగదా అన్న విచారంచేత తొంగిచూచిన అశ్రుబిందువులో ఆమెకు అర్థంకాలేదు.

"స్వామి! కఱ్ఱవాడు కులాసాగానే వున్నాడు. రోహిణీ అమ్మగారు కూడా క్షేమంగానే వున్నారు," అన్నాడు నందుడు.


"నందగోపా! ఆ రోహిణీ కడుపుపంట ఒక్కటే దక్కింది. ఇంకో నలుసును కంసుడు బ్రతకనీయలేదు గదా! సరే! ఇక్కడ ఎందుకు ఆమాటలు! అట్లా బయటికిపోదాం రా! నీతో ఒకటి రెండు మాటలు చెప్పాలి."

సూర్యుడు ఇంకా ఉదయించలేదు. ఉదయించబోతున్న చిహ్నాలు మాత్రం తూర్పుదిక్కున గోచరిస్తున్నాయి. రాత్రి నిద్రలేనివాని కళ్లు ఎఱ్ఱజీరలు పారినట్లు తూర్పుదిక్కు ఎరుపురేఖలు తిరుగుతోంది. రాత్రిపట్టిన మబ్బులు విసిరి ఆకాశం నిర్మలంగా వుంది. అప్పటికికూడా ఇంకా పట్టణం సద్దుమణిగే వున్నందువల్ల, చెట్లపైన పక్షుల కలకలం తప్ప ఇంకో కలకలం విన్పించడంలేదు. నందుడూ, వసుదేవుడు వచ్చి, వాకిట్లో అరుగుమీద కూర్చున్నారు. తక్కిన ప్రేతలు దూరంగా వెళ్లారు. నందుడు ఆయనకు ఏవో మర్యాదలు చేయబోయినాడు గాని, ఆయన నాకు ఈ మర్యాదలేమీ అక్కరలేదన్నాడు.

"నందుడా! నీవు నాకు హృదయ ప్రియ సుహృదుడివి. నా కష్టం నీతోగాక ఇంకా ఎవరితో చెప్పుకోను. దేవకికి పిల్లలు పుట్టీ పుట్టకముందే, కంసుడు వారిని చంపివేస్తూ వచ్చాడు. అవకాడను గాని వాడు కట్టిడిపాపజాతికి చెందిన మనుష్యుడు. వాడిని అని లాభం ఏమిటి? ఆ విధి నన్ను ఇట్లా బాధిస్తున్నాడు."

మాట్లాడుతూ మాట్లాడుతూ వుండగా ఇంతలో వసుదేవుని కంఠం రుద్ధమైంది. కనుకొలకుల్లోకి వస్తూవున్న బాష్పబిందువులను ఆయన బలవంతంచేత వెనక్కు లాగివేసున్నాడు. సూర్యకిరణం సుత్తాలను అనూరుడు ముందుకు తోలుకవస్తున్నాడు. కంసుని దుష్ట చెయ్దములచేత గాడివారిన దేవకీవసుదేవుల హృదయభూములకు మల్లే తూర్పు నక్షత్రములు రక్త కుంకుమార్ద్ర శేషాభిరామాలవుతున్నాయి. పక్షులు గూళ్లను వదిలి చెట్ల కొమ్మలమీదకు చేరుతూ గంతులువేస్తూ, ఈ ప్రపంచం అంటే ఏమిటో తమకు పట్టనట్లు, కేరింతలు కొడుతున్నాయి. ఇంటిలో యశోద, పిల్లవాడు ఏడ్చినాడు కాబోలు, పత్తువలేని గొంతుకతో జోలపాడుతున్నది. ఇతర స్త్రీలు కలకలా నవ్వుతున్నారు. వసుదేవుడు తిరిగి నందునితో ఇట్లా అన్నాడు:

"గోపా! నేను నీకు రెండుమాటలు చెబుతా నన్నానుగదా! నువ్వు మా రోహిణీ పుత్రుణ్ణి జాగ్రత్తగా చూడాలి. వాడు నా కొడుకుకాదు; నీ కొడుకనుకో. వాడు పెద్దవాడు; వీడు రెండో



★ హరివంశం ★

వాడు. ఆ విధంగా పెంచాలి. నీవు అనఘుడివి. నీవు చెప్పవలసింది ఏమీ లేదు. ఇద్దరిని నీ రెండు కళ్లను చూచుకుంటున్నట్లు చూడు. ఏదో చెప్పా ననుకోక నేను చెప్పినట్లు పెంచు."

నందుడు మాట్లాడలేదు. పెంచుతానన్నట్లు తల ఊచాడు.

"ఇదుగో! నందా! అసలు నువ్వు ఇంకా ఇక్కడ ఎందుకు. పన్నులు కట్టాలని వచ్చావు. కట్టావు. యశోద కూడా సుఖంగా ప్రసవించింది. ఇక ఇక్కడ వుండకూడదు. కంసుని ధాత్రి వున్నదే, శకుని, పూతన దాని పేరు, అది శిశుహింసాన్వేషణమే పనిగా వూరివెంట తిరుగుతోంది. యశోద సహితంగా నువ్వు, ఈ ఉత్కోద్భవుణ్ణి, వెంటబెట్టుకొని వెంటనే వ్రేపల్లెకు బయలుదేరు. గోకులానికి వెళ్లిపో! నేను ఏదో చెబుతున్నా ననుకోవద్దు. ఇక్కడి విలయాలు అనుభవించినవాడిని గనుక చెబుతున్నాను."

"స్వామి! మీరు చెప్పడం నేను వినకపోవడం అంటూ వున్నదా! మీరు ఎప్పుడు ఏమాట వూరికే చెప్పారు! ఇక్కడ అంతా మీ యిష్టప్రకారమే జరుగుతుంది."

"నందా! నంధా! నువ్వు మహాత్ముడివి. నిన్ను దీవిస్తున్నాను. అదుగో! అప్పుడే పక్షులు గూళ్ళు వదలిపెట్టి, ఆకాశంలో తీర్థయాత్రలకు బయలుదేరుతున్నాయి. తూర్పుదిక్కు ప్రారబ్ధప్రభాకరవికాసంతో ఎరుపు తిరుగుతోంది. ఇహ ఆలస్యం వద్దు. ప్రొద్దు ఎక్కకముందే వ్రేపల్లెకు చేరుకోవాలి."

నందుడు తనతోటి వ్రేతలనుపిలిచి పాటబండిని కట్టమన్నాడు. మేటి గుజ్జులను ఆ బండికి పూన్చమన్నాడు. ఇంట్లోకి వెళ్ళి యశోదకు, తిక్కుం గల స్త్రీలకు ప్రయాణం సంగతి తెలియజేశాడు. వారు ఇది ఏమిటి? అని ఆయన్ను ప్రశ్నించలేదు. అంతా ప్రయాణానికి సన్నద్ధు లవుతున్నారు. యశోద పిల్లవానిని మెత్తని ప్రక్కవేసి తొట్టిలో పడుకోబెట్టింది. నందుడు బయటికి వచ్చి తొట్టికి మోసుకువచ్చేందుకు, సమ్మదిఅయినవారిని, ఒద్దికతో ప్రవర్తించే వారిని, నలుగురు వ్రేతలను తనతో రమ్మన్నాడు. వారు, ఆయన, వసుదేవుడు కలిసి ఆ తొట్టెను శిబికంగా సిద్ధంచేశారు. ప్రయాణానిని అంతా సిద్ధమైంది. యశోదను ముందు తీసుకుపోయి బండిలో కూర్చోపెట్టమన్నాడు వసుదేవుడు. మోపరులు శిబికను భుజాలకు ఎత్తుకున్నారు. ఇంటిల్లిపాదీ వ్రేపల్లెకు బయలుదేరారు. యశోదను గుజ్జులను కట్టిన పాటబండిలో కూర్చోపెట్టారు. నందుడు వసుదేవుడు వచ్చారు. నందుడు బండీ ఎక్కబోతూ వుండగా, వసుదేవుడు అతణ్ణి పిలిచి "గోపా! గోకులం అంతా అడివి. పెక్కు అపాయాలువుంటాయి, పిల్లలను ఏమరకూడదు సుమా" అన్నాడు. ముందు శిబిక, వెనుక బండీగా ప్రయాణం సాగుతోంది. వసుదేవుడు మళ్ళీ నందుణ్ణి పిలిచి, "నందా! అడివిలో పాములు వుంటాయి. పురుగులు వుంటాయి, శకునపక్షులు వుంటాయి. గోష్ఠాలలో లను, గోవత్సాలను రక్షిస్తున్నట్లుగా, ఈ పిల్లలను ఇద్దరిని సంరక్షించాలి" అన్నాడు.

బండీ కదిలిపోతోంది. శిబికను మోపరులు ఓపికతో వెచకాచకా అడుగులువేస్తున్నారు. వసుదేవుడు మళ్ళీ "నందా తెల్లవారి పోతోంది. లెక్కలుకట్టుకున్నట్లు ప్రయాణం గోకులంలో వ్రాలాలి" అన్నాడు.


అయినా ఆయనకు ఇంకా ఏదో కలితిగానే వుంది. శి బండీ ముందుకు సాగుతున్నాయి. మధురానగరోపాంతసమీపానికి వచ్చింది. అక్కడ ఒక చిన్న కాల్వ అడ్డంవచ్చింది. మోపరు శిబికతో జాగ్రత్తగా రేవుదాటుతున్నారు. నందుడు బండి గుజ్జుల త్రాళ్ళు పట్టుకొని తాను ముందునడుస్తూ, బండీని రేవులోం పోనిస్తున్నాడు. వసుదేవుడు కాల్వ ఒడ్డున నిలబడి, మరిచిపోయిన విషయం ఏదో జ్ఞాపకానికి వచ్చినట్లు, నందుణ్ణి ఆగమని మళ్ళీ ఇట్లా చెప్పాడు: "నందా! పిల్లలు స్వేచ్ఛావిహారులు. బాల్యంయొక్క లక్షణమే అది. పసితనంలో వాళ్ళు అనేక విధాలుగా మారాములు చేస్తారు. మూఢులకుమల్లే ప్రవర్తిస్తారు. చెప్పినమాట వినరు. నువ్వు యత్నపరుడవై వారిని కాపాడుతూ వుండాలి." కొంచెం సేపు ఆగి మళ్ళీ ఇట్లా హెచ్చరించాడు: "బృందావనంలో ఇప్పుడు నీకు పని ఏమీ లేదు. మందలన్నీ వ్రేపల్లెలోనే వున్నాయి. నువ్వు అక్కడికే వెళ్ళు. బృందావనంలో కేశి అనే పాపదర్శి సంచరిస్తున్నాడు. జాగ్రత్త!"

బండీ కాల్వ దాటింది. శిబికతోసహా కనుచూపుమేర దాటిపోయింది శిబిక కనుపించడంలేదు. వసుదేవునికి తన జీవితము, జీవితములోని ఆనందముసర్వము ఆశిబికలో మూటగట్టిపెట్టి పంపిస్తున్నట్లు వుంది. ఆయన ఆ దిక్కే చూస్తూ కొంతసేపు అక్కడే నిలబడినాడు. తర్వాత ఉస్సురనుకుంటూ మధురలో ప్రవేశించాడు.

యమున మీదనుండి చల్లనివాయువులు, రాత్రి అంతా నిద్రపోయి, తెల్లవారగానే లేచి వచ్చినట్లు వచ్చాయి. సూర్యుని వెయ్యి కిరణాలతో భళ్ళున తెల్లవారింది. మధురానగరం యావత్తూ మత్తు గిదినట్లు హఠాత్తుగా ఒక్కసారి మేల్కొన్నది. గుజ్జగిత్తల పాటబండి అప్పటికే యమున గట్టులను బటి చాలా దూరం వెళ్ళిపోయింది.

కాళిందీతటం పొడుగునా వృక్షాలు, పుష్పాలతో, పళ్ళతో, రంగవల్లులు తీరుస్తున్నట్లు, తలలు గుబురుగా, ఆకులు దట్టంగా, ఆకాశంలోకి పొడుగ్గా, పెరిగివున్నాయి. యమునలో నీళ్ళు త్రాగి గబ్బున త్రేచుకుంటూ చల్లగాలులు రివ్వున వస్తున్నాయి. రివ్వున పోతున్నాయి. మార్గం అంతా బహూదకాలచేత, శీతలానిల పరిస్పర్శణంచేత, హృదయానందదాయకంగా వుంది. పాటబండి రథంలాగా వుంటుంది. గుజ్జులైన గిత్తలు గుత్తాలకన్నా వేగంగా పరు

(61-వ పేజి చూడండి)



అవతారసమాప్తి

—ఆర్. వి. జి. కృష్ణమూర్తి—

మా పశుపతి బాబాయి అవతార పురుషుడు. ఈ విశేషణం విష్ణుదేవుని కన్నా మా బాబాయికే బాగా అన్వయిస్తుందేమోనని నా అనుమానం! ఎందుకంటే ఆయన ఎత్తి ఎత్తి పది అవతారాలు మాత్రం ఎత్తగలిగాడు. ఇక మా బాబాయి ఎత్తిన అవతారా లంటేనా, అవి అసంఖ్యాకం. మరి కొంత వివరంగా చెప్పాలనుకుంటే నాకోపడానికీ మీకు వూకొట్టడానికీ సాధ్యం కాదన్న!

దుర్మార్గుల్ని శిక్షించి సజ్జనుల్ని రక్షించి ధర్మాన్ని సంస్థాపనం చేసేందుకు తను అవతారాలు ఎత్తవలసి వుంటుందని సెలవిచ్చారు గీతాచార్యులు. మా బాబాయి అవతారాలకు ఇంతటి పెద్ద ప్రయోజనాలేవీ వున్నట్టు కనిపించవు. వాటివలన ఆయన సాధించిన మహాకార్యాలూ లేవు. మరైతే ఈయన అవతారా లెందుకు ఎత్తుతున్నాడంటే-ఇదంతా ఈయన లోక లీలావినోద మన్నమాట!

అందులో మళ్ళీ ఒక విశేషముంది. విష్ణుదేవుడు ఒక్కొక్క అవతారాన్ని ఒక్కొక్కసారి మాత్రమే ఎత్తాడు. మా బాబాయి సంగతి అలాకాదు. ఊళ్ళో కలహాలు ముదిరినప్పుడల్లా ఈయన కోర్టుపక్షి అవతారం ఎత్తగలడు. ఇరుగింటి పొరుగింటి తగాదాల సమయాల్లో ఈయన 'మర్యాద రామన్న' అవతారం ఎత్తగలడు. ఎన్నికల సంరంభం చెలరేగినప్పుడల్లా ఛోటా రాజకీయ వేత్తగా అవతారం దాల్చగలడు. అలాంటి ప్రజ్ఞావిశేషాలుగల బాబాయిని దర్శనమాత్రంలోనే ఏ అవతారంలో వున్నాడో కనిపెట్టడం సాధ్యంకాని పని!

*　　*　　*

రంగమహల్‌కు క్రొత్త సినిమా వచ్చింది. టిక్కెట్లు అడ్వాన్సుగా బుక్ చేసుకోవడానికి త్వరత్వరగా వెళుతున్నాను. గాంధీ విగ్రహం దాటి మలుపు తిరగ్గానే ఓ వైపు నుంచి "ఒరేయ్, వేణూ!" అన్న పొలికేక వినిపించింది. ఓ క్షణం అలా ఆగానో లేదో చెవులు బద్దలయ్యేంత కేకతో నవ్వుతుంటూ, బుల్ డోజర్లా దొర్లుకుంటూ వచ్చాడు పశుపతి బాబాయి!

సృష్టికార్యానికి పూనుకున్న విధాత క్రితంరాత్రి కేళీవిలాసంలో సరస్వతి తనను మైమరపించి పులకరింప చేసిన విధానం స్మృతికి రావడంవల్లనో, లేక ఏ భక్తుడికైనా తానిచ్చినవరం తన చాపక్రింది నీళ్ళు తేబోతూందన్న ఆలోచన వల్లనో పరాకు-బడి, మా బాబాయిని సృష్టి చేస్తూ యిద్దరికి యిమడ్చవలసిన దంతాలు ఒక్క మా బాబాయినోటికే తగిలించి పంపేశాడు పాపం!

చిన్నప్పటినుంచి అటు దేహానికిగానీ యిటు మెదడుకుగానీ ఏలాంటి శ్రమ లేనందువల్ల, బాబాయి శరీరంమాత్రం అవధుల్లేకుండా పెరిగింది గాని మెదడుమాత్రం

అవతార సమాప్తి

ఎదుగూ బొదుగూ లేకుండా అలాగే వుండి పోయింది.

ఎక్కడికైనా వెళ్ళాలంటే తలమీద ఓ గొడుగూ, చంకలో దినపత్రికా, చేతిలో సంచీ, కాళ్ళకు పాదరక్షలూ—యీ సరంజామాలతో కదలివెళ్ళే బాబాయిని దూరం నుంచి చూస్తుంటే, ఓ పర్వతం చెట్లూ, చేమలూ, రాళ్ళూ, గుట్టలూతో సహా కదలి వెళ్తున్నట్టుంటుంది.

గాలికొట్టిన బండిలా పెరిగిపోయిన శరీరాన్ని అదుపులో పెట్టలేని బాబాయి, తన క్రాపుమాత్రం సర్వవిధాలా బెదిరించి, అదుపులోపెట్టి సమ్మర్ క్రాపును చిరస్థాయిగా నిలిపాడు తలమీద!

"సినిమా టిక్కెట్లకేనట్రా! నాకూ ఒకటి తీసుకురావోయ్" అన్నాడు

"సరేలే. ఎప్పుడొచ్చావేమిటి?" అన్నాను.

"ఈమధ్య మన కాపురం యిక్కడేగా" అన్నాడు ఏదో సంతృప్తిని ముఖంలోకి తెచ్చుకుంటూ.

చెమటకు తడిసిన తెల్లటి చొక్కా శరీరానికి అతుక్కుపోయినందువల్ల లావుపాటి యజ్ఞోపవీతం బయటికి కనిపిస్తోంది.

"ఏమిటి సంగతి బాబాయ్?" అన్నాను.

"అవన్నీ సాయంకాలం చెబుతాలే. రామ్మూర్తి నగర్‌లో గిరిధర్రావుగారి మేడ వుంది చూశావ్! అంతా అక్కడే వుంటున్నాం. సాయంకాలం రావోయ్" అంటూ కదిలాడు బాబాయ్ మళ్ళీ వెనక్కు తిరిగి "టిక్కెట్టు మరచిపోకగోయ్" అని అరిచాడు. బాబాయికి పట్నంలో కాపురం వెలిగించాలనీ, పట్నవాసపువాడనిపించుకోవాలనీ ఆశ!

ఓ శుభోదయాన బాబాయి మనసులో మసాలాదోసె తినాలన్న కోరిక కలగడంతో, తక్షణం తన నాడిని తనే పట్టుకుచూచి, తీరని అనారోగ్యం తనని బాధిస్తోందని భావించి, భార్యని కేకేసి త్వరగా రెండు ధోవతులూ, రెండు చొక్కాలూ సంచిలో కుక్కమని ఆర్డరు జారీచేసి మరో గంటలో పట్నంలో వాలాడు. తన స్వల్పమైన కోరికలన్నీ తీర్చుకుని, జేబు ఖాళీ చేసుకుని గాని మళ్ళీ వూళ్ళో అడుగుపెట్టడు బాబాయి.

అప్పుడప్పుడూ అనేవాడు నాతో— "ఒరే అబ్బాయ్, పట్నంలో వుండేవాళ్ళదిరా జీవితమంటే! మాదేమిటి? ఎప్పుడూ తగూలూ, తీర్పులూ" అని మా బాబాయి వాళ్ళ గ్రామానికి పంచాయతీబోర్డు వైస్ ప్రెసిడెంటు. ఆ పదవి కెన్నికైన నాడు ఆయనపడ్డ సంబరం అంతా యింతా కాదు.

ఇంత గొప్ప పదవి నలంకరించిన తనకు యిక మీదట ఇండియా వైస్ ప్రెసిడెంటు పదవి వంగుకోవటంకూడా ఏమంత దుస్తరమైన విషయం కాదు — అన్నట్టు మాట్లాడాడు.

ఊళ్లో ఎక్కడైనా ఓ తగాదా జరిగినట్టు బాబాయి చెవిని పడడంతో తక్షణం యిరుపక్షాలవారిని పిలిపించి "మేమప్పుడే రాజీపడ్డాం బాబో" అని వాళ్ళు మొత్తుకున్నా వినకుండా "పంచాయతీ తంతు" అంతా నడిపించి ఆ తర్వాత వెళ్ళనిచ్చేవాడు. ఆ కార్యక్రమాన్ని కొనసాగించేప్పుడు బాబాయి ప్రదర్శించే ఠీవి, దర్జా వగైరాలన్నీ సుప్రీంకోర్టు న్యాయాధికారులుకూడా వచ్చి చూచి నేర్చుకోవలసిందే!

కోర్టు వ్యవహారాల్లో తిరిగేవాళ్ళందరూ బాబాయిదృష్టిలో వీరులూ, శూరులూ, వీసలైన సింహాలూ! కాని తాను యింతవరకూ కోర్టుకెక్కి, ఒక్కసారైనా ఆ 'బోను'లో అడుగుబెట్టలేదే అన్న బెంగ అయన్ని ఎప్పుడూ పీడిస్తూ వుంటుంది. ఆ కాస్త ముచ్చటా తీర్చుకునేందుకు ఓ యిద్దరివద్ద నోటు వ్రాసి పైకం పుచ్చుకున్నాడు మళ్ళీ ఎవాళ్ళకీ బాకీ తీర్చలేదు. బాకీదార్లు అడిగితే "కోర్టుకుపోవయ్యా, చేతనైతే" అన్నాడు. రాజానైనా గెలవచ్చు, మొండివాడ్ని గెలవడం దుస్తరం అనుకుని వాళ్ళు వేరు విధంగా చెవులు మెలేసే పనులు చేసుకున్నారు. "ఇక యీ జీవితంలో తనకు కోర్టుకెక్కే ఆశలేదు," అనుకున్నపుడు బాబాయి హృదయం జివ్వు జివ్వుమని లాగుతుందట! తన కాంక్ష రిక్తకాంక్ష అయిపోతుందేమో అనుకున్నపుడు బ్రతుకుమీద ఓ విధమైన జుగుప్స కలుగుతుందట!

అలాంటి బాబాయి ఈనాడు ఏదైనా కోర్టు వ్యవహారంలో పూర్తిగా మునిగి బస్తీకి కాపురం మార్చేడేమో అనుకున్నాను. కానీ నా ఆలోచనన్నీ ఒక్క క్షణంలో తిరగ్గొట్టేశాడు బాబాయి. ఆ రాత్రి సినిమాలో యింటర్వెల్లయిన తరువాత స్లైడులు వేయడం ప్రారంభించారు "పశుపతి ఫ్యాన్సీ స్టోర్స్" అన్న స్లైడు తెరమీద పడగానే మోచేత్తో ఒక్క పోటు పొడిచాడు బాబాయి నా డొక్కలో!

బాబాయికి కోర్టుపిచ్చి, పట్నవాసపు పిచ్చి, రాజకీయాల పిచ్చిమాత్రమే వున్నట్టు అందరికీ తెలుసు. వీటికితోడు వ్యాపారపు పిచ్చి వున్నట్టు ఎవరికీ తెలీదు.

"నువ్వు వ్యాపారము చేస్తున్నావా బాబాయ్" అన్నాను.

గర్వంగా చూచాడు బాబాయి నావైపు. తెరమీద ఆ స్లైడు పోయి మరొకటి వచ్చింది.

"ఒరే!...అప్పుడే తీసేశాడ్రా మన స్లైడు. రేపొద్దున జ్ఞాపకం చెయ్యి... వాడికో కప్పు కాఫీ పోయిద్దాం. కనీసం రెండు నిమిషాలయినా నిలిపెట్టి చెప్పాలి" అన్నాడు.

ముందు కుర్చీపై మరెవ్వరూ కూర్చోకుండా ముందే తన కండువా దానిపై వేసి, లైట్లార్పగానే రెండు కాళ్ళూ దానిపై బార్లా జాపి, అదేదో హంసతూలికా తల్పంపైన పవళించినంత సుఖంగా నిద్రించే బాబాయి, ఈనాడు ఇంటర్వెల్లు పూర్తయే వరకూ మేలుకొనే వున్నందుకు కారణం అప్పుడర్థమైంది నాకు!

ఆ తర్వాత క్షణంలో నే నిద్ర కుపక్రమించాడు. ఒకసారి చేతు లేపాను. కాని తాను మేలుకొనే వున్నందుకు నిదర్శనంగా తొడమీద చేత్తో తాళం వేయడం ప్రారంభించాడు బాబాయి!— ఆ సమయంలో సినిమాలో ఎవరూ పాట పాడటంలేదు. సరిగ్గా కత్తియుద్ధం గాభోలు జరుగుతూంది. మరి కాసేపటికి బాబాయి తన లౌడ్‌స్పీకరు గొంతులో 'అతడెవడ్రా ఎన్టీ రామారావ్' అన్నాడు. "ఇది హిందీ సినిమా కదూ బాబాయ్" అన్నాను కొంచెం చిరాకుతో. కానీ నా జవాబు వినేలోగానే ఆయన కళ్ళు మూతలు పడ్డాయి.

సినిమా అయిపోగానే "రేపోసారి అంగడివైపు రారా" అంటూ వెళ్ళిపోయాడు బాబాయి నిద్రకళ్ళతో. నేను నాగది చేరుకుని నిద్ర కుపక్రమిస్తామని ప్రయత్నించి విఫలుణ్నై పోయాను. బాబాయికి వ్యాపారం చేయగల సమర్థత వుందా, లేదా అన్న ప్రశ్న లేదు! ఆయన వ్యాపారంలో ఎంత నష్టపడతాడా అన్నదే సమస్య!

మర్నాడు అంగడికెళ్లాను. ఆంజనేయ దేవాలయం ప్రక్క వీధిలో "పశుపతి ఫ్యాన్సీ స్టోర్స్" అన్న బోర్డు ఆకర్షణీయంగా వ్రాయించి తగిలించాడు కొట్టుముందు.

"ఒరే అబ్బాయ్. ఈ కాలం ఆడవాళ్ళవల్లేరా వ్యాపారస్తులు బాగుపడేది. అందుకనే గాజులుకూడా తెప్పించి పెట్టాను" అన్నాడు. ఏదో పెద్ద వ్యాపార మర్మం తెలుసుకున్నవాడిలా.

మూడు పెద్ద అలమార్లనిండా సామాన్లు వున్నాయి. ఓ పెద్ద షోకేస్ చాలా అందంగా వుంది. అంగడిచూస్తే పరవాలేదనిపించింది. కొట్లో సామాన్లలా వున్నా బాబాయి కూర్చునే కుర్చీ, దానిమీద మెత్తటిదిండూ అందర్నీ యిట్టే ఆకర్షిస్తున్నాయి. కాఫీ ప్లాస్కూ, తమలపాకుల కట్టా, వక్కపొడి సీసా ముందు పెట్టుకూర్చున్న బాబాయి కుడుములు, వుండ్రాళ్ళూ ముందెట్టుకూర్చున్న ఓ బొజ్జగణపయ్యలా వున్నాడు.

ఎవరో వచ్చి ఏదో సోప్ పేరు చెప్పి "వుందాండి?" అన్నారు.

"వుంది" అన్నాడు బాబాయి ముక్తసరిగా.

"ఏది" అడిగాడా వ్యక్తి.

"అదిగో" అంటూ దూరాన ఓ అలమరులో పేర్చి పెట్టబడిన సోపులవంక కుడిచేయి చూపుడు వ్రేలితో కుర్చీలో కూర్చునే చూపించాడు బాబాయి.

"ఓహో! అదా! వుండనివ్వండి." అంటూ వచ్చినతను వెళ్ళిపోయాడు. నాకు ఫక్కున నవ్వు వచ్చింది. "ఇలా సుఖంగా కూర్చుంటే బేరం సాగుతుందా బాబాయ్. 'అదిగో' అని సోపు యిక్కడినుంచే చూపడము ఏం బాగుంది? నువ్వు లేచి వెళ్ళి తెచ్చిస్తే అతను కొనేవాడుగా" అన్నాను.

'ఒరే! నీకేం అనుభవం వుందిరా? ఎవడు కొనేవాడో, ఎవడు కొనని వాడో ముఖం చూస్తూనే చెప్పెయ్యొచ్చు. ఇదంతా నన్ను కుర్చీలోంచి లేపేందుకు ప్లాను రా' అన్నాడు పెద్ద మనస్తత్వ శాస్త్రజ్ఞునిలా.

మరో అమ్మాయివచ్చి ఏదో హేర్ ఆయిల్ సీసా కావాలంది. లేచి వెళ్ళి తెచ్చాడు బాబాయి. "వాసన అదీ బాగుంటుందాండీ?" అందా అమ్మాయి.

"మీకా సందేహమే అక్కర్లేదు. చూపిస్తాగా" అంటూ బాబాయి ఆ సీసా తాలూకు సీలుపీకి అవతల పారేసి, వాసన చూచి "ఆహా—ఏం సువాసన...ఏం సువాసన" అంటూ అమ్మాయికి చూపించాడు. అమ్మాయి వాసన చూచి ముఖం చిట్లించుకొని అసలు కొనకుండానే వెళ్ళిపోయింది. బాబాయి ఓ సీసాడు చిట్టాముదం గుటగుటా త్రాగినవాడిలా అయిపోయాడు.

(47 వ పేజీచూడండి)

నిర్వచనం

'మాండూక్యోపనిషత్తు'అనే మాటను ఇరవయ్యో శతాబ్దపు శబ్దార్థతత్వవేత్త ఇలా నిర్వచించాడు.

'మాండూక్య' అంటే కప్పలకు—'ఉపనిషత్తు'అంటే ఆకాశం.కనుక మాండూక్యోపనిషత్తు అంటే బావుల పైవర మధ్యనుంచి కనుపించే చేటంత ఆకాశమానూ!'

...పత్రికల చరిత్రలో
...ర్వ విశేషం

...దానవులూ ఉంటారు, దేవతలూ ఉంటారు. ...దాలతో దుష్కృత్యాలు చేసేవారూ ఉంటారు; ...ము నమ్మిన ఆదర్శాలకోసం విధిలేక నేరంచేసి, తమ స్వేచ్ఛను త్యాగంచేసేవారూ ఉంటారు.

...పాత్రలతో, చక్కని సన్నివేశాలతో రూపొందిన ఈ నాటకం ...ప్రదేశ్ లోని ఒక కారాగారంలో యావజ్జీవశిక్ష ననుభవిస్తున్న ఖైదీ వ్రాసినది. దేశభాషాపత్రికల చరిత్రలోనే ఈ నాటకం ...రణ అపూర్వ విశేషం. కరుణరసభరితమైన ఈ రచనను ఈ వారంనుండి సీరియల్ గా అందజేస్తున్నాము.

పాత్రల పరిచయం

...షోత్తం-కథానాయకుడు, కమల-కథానాయకి, ప్రభాకర్-పురుషోత్తం ..., గోపాలం-కమల తండ్రి, గోవిందం-గోపాలంస్నేహితుడు, జగ్గయ్య-...దారు, ప్రకాశం-జగ్గయ్య గుమాస్తా, రంగడు-రౌడీ.

1-వ రంగం ప్రథమాంకం

స్థలం: సూర్యాపేటలో: సమయం ఉదయం 9 గం॥ గోపాలరావుగారి ఇల్లు. ...పై అందంగా అలంకరించిన జాతీయనాయకుల ఫోటోలు. ఒక కుక్కి-...ం. ఒకపాతకుర్చీ;. కొన్నిపాతగుడ్డలు దండాన వేసివుంటాయి, లక్ష్మి- విష్ణు ...) ఫోటో గోడకుతగిలించివుంటుంది. కమల పళ్లెరములో పూలు, ధూపదీపా ప్రవేశిస్తుంది. నాగరికతగల అమ్మాయి. ఆమెస్థితిచూస్తే పేదరాలని తెలు... . దేవత ఫోటో ముందునిల్చి పూలమాలలువేసి నమస్కరిస్తుంది.

[తెరలో ముగగొంతుతో]
గోపాలంగారూ! గోపాలంగారూ!

ఎవరూ పలుకరు, ఇంకో క్షణం తరవాతగుర్రపుడెక్కల చప్పుడు ...జగ్గారావు ప్రవేశిస్తాడు. కళ్లద్దాలు, ధోవతి, లాంకోటు, పట్టంచు కండువా, తలపాగా, బూట్లు వంకీ, కర్ర, వ్రేళ్లకు బంగారు వుంగరాలు, అచ్చంజమీందారులాగా వుంటాడు.

జగ్గ: ఏమండోయ్! ఇంట్లో వున్నారాలేరా!

కమ: ఎవరువారు? (జగ్గయ్యను చూచి) జగ్గయ్యగారా! రండిఇలా కూర్చోండి

జగ్గ: (కూర్చుంటూ) కూర్చుంటాగాని మీ నాన్న ఏడీ? ఇంట్లోవున్నాడా?

కమ: లేరండీ! ఇప్పుడే అలా బజారు వెళ్లారు. వస్తూవుండాలి.

జగ్గ: వస్తాడో చస్తాడో! ఎప్పుడువచ్చినా అగుపడడు. తీసుకున్న బాకీ తీర్చడు.

కమ: (దీనంగా) జగ్గారావుగారూ! తమ కింత క్రోధముంటే మే మెలా బ్రతగ్గలం?

జగ్గ: (కోపంతో) మీరు చస్తే మా కేం? బ్రతికితే మా కేం? మా బాకీ మాకు కావాలి, (కర్రతో నేలపై కోపంగా కొడతాడు)

కమ: (దుఃఖంతో - ప్రార్థనాపూర్వకంగా) జగ్గయ్యగారూ! మీకు మా కుటుంబ పరిస్థితులు తెలియకపోలేదు. మీరిలా త్వరపడితే ఎలా చెప్పండి?

జగ్గ: సరి-సరి. ఐతే బాకీ ఎగవేద్దామనా మీ యోచన. త్వరపడకుండా ఎన్ని సంవత్సరాలు వుండాలి?

కమ: ఎగవేద్దామని కాదు. కొంచెం గడువు ఇప్పించమనీ. బ్రతికివుంటే ఎలాగయినా మీ బాకీ తీరుస్తాము.

జగ్గ: అప్పులు ఇచ్చినవారు ఎన్నిగడువులిస్తారు? ఎన్నాళ్లని వూరుకుంటారు? తీర్చే శక్తిలేనప్పుడు తీసుకోవడమెందుకు? (కోపంతో కర్ర నేలపై కొట్టతాడు)

కమ: పరిస్థితులు తారుమారౌతాయని ఎవరెరుగుదురు జగ్గయ్యగారూ!

జగ్గ: (లేనికరుణను చూపిస్తూ) ఔనౌను పాపం...అన్నానని మనస్సు చిన్న బుచ్చుకోకమ్మా! ఏదో చాలా రోజులనుండి మీ నాన్నగారు అగుపడటంలేదని అన్నాను. (నలువైపులా చూచి) అన్నట్లు మరిచాను.

కమ: (ఆశ్చర్యంగా) ఏమిటండీ మరచింది?

జగ్గ (కొంచెం నవ్వు-కొంచెం భయం - కొంచెం సిగ్గుపడుతూ) ఆఁ ఏమీలేదు. నీ... నీ...నీ పేరూ?

కమ: నా పేరు కమల!

జగ్గ: (పెదవులు చప్పరిస్తూ - చిన్నగా నవ్వుతూ) కమలా! ఎంత బాగావుంది. నీ అందానికీ నీ చందానికీ సరిగ్గా సరిపోయింది. మరీ నీకు పెళ్ళిఅయిందా?

కమ: (సిగ్గుతో తలవంచుకొని) లేదండీ.

జగ్గ: అంత సిగ్గెందుకూ? నేనేం పరాయి

పి. దేవయ్య


నాటకం

త్యాగం

వాణ్ని కొడుగా? పిచ్చిపిల్లా! ఇవలాచ్చి కూచో, (తన ప్రక్కగా చోటుచూపిస్తాడు)

కమ: (మొగము చిట్లించుకొని అలాగే నిలబడి ఉంటుంది)

జగ్గ: పోనీలే (అటు ఇటు చూస్తూ) ఇగుగో నేనోమాట చెప్తాను, వింటావా?

కమ: (చురుకుగా తలఎత్తి) ఏమిటా మాట?

జగ్గ: (చేతులు నలుపుకుంటూ) అఁ. ఏమీ లేదూ నేనూ ఒంటరిగా వున్నాను. పిల్లా పీచూ ఎవరూ లేరు. ఇదిగో ఇటు చూడూ...హీ-హీ-హీ - (ఇకిలిస్తూ) నీవు "ఊ"అన్నావంటే నీకష్టాలన్నీ తీరుస్తాను.

కమ: (ఆవేశంతో) జగ్గయ్యగారూ! ఒంటరిగా వున్నావనా మీరిలా మాట్లాడేది? కొంచెం మర్యాదగా మాట్లాడండి. లేకపోతే.

జగ్గ: (లేస్తూ) కమలా! కోపంవచ్చిందా? కోపంతో నిండివున్న నీ మొగం చూస్తుంటే నాలో ప్రేమ మరీ ఎక్కువౌతూంది. (దగ్గరకు పోబోతాడు)

కమ: (దూరంగా జరుగుతూ) అక్కడే ఆగండి దగ్గరకు వచ్చారా మర్యాదదక్కదు.

జగ్గ: (బతిమాలుతూ ప్రేమగా) కమలా! కమలా! నాకొక్క తీర్మానం చేసి నీపై కనక వర్షం కురిపిస్తాను. కాదనకుసుమా! (పట్టబోతాడు)

కమ: (దూరంగా జరుగుతూ) జగ్గయ్యగారూ! కన్నబిడ్డతో సమానమైన నాతో ఇలాంటిపలుక్కులు పలకటం ధర్మమా?

జగ్గ: (ప్రేమావేశంతో) కమలా! ఈ వావివరసలతో నాకు సంబంధం లేదు. నాకు కావలసింది ఒక్క ప్రేమ.

కమ: (నమస్కరిస్తూ) జగ్గయ్యగారూ! నా ప్రార్థన ఆలకించి మీలోని గుణాలోగన దూరంచేసి మీబిడ్డను రక్షించండి.

జగ్గ: (వికటంగా నవ్వుతూ) పిచ్చిదానా! రక్షించకపోతే శిక్షిస్తానా? నిన్ను చూచే గదా, ఏమీ లేకున్నా మీనాన్నకు రెండు వందలు ఇచ్చింది. నీవు సరే అన్నావంటే నా సర్వస్వం నీకే అప్పస్తాను. నీ ప్రాణమే నా ప్రాణంగా చూచుకుంటాను ఇలా రా. (చెయ్యిపట్టి లాగుతాడు)

కమ. (క్రోధంతో) ఛీ! నీచుడా! ఇదేనా నీ మర్యాద. (చెయ్యి లాక్కొని చెంపపై కొట్టి దూరంగా జరిగి) నీకు నాలాంటి బిడ్డలు లేరా? మూర్ఖుడా!

జగ్గ: (దెబ్బతో చెంప నిమురుకుంటూ ఆలోచిస్తూ వుంటాడు)

(తెరలో మగగొంతుతో) అన్నయ్యా! అన్నయ్యా!

జగ్గ: (పిలుపు విని తత్తరపాటుతో చెంప నిమురుకుంటూ) మంచిది. కమలా! నీవిలా నన్ను అవమానిస్తావా? దీనికి ప్రతీకారం చెయ్యకపోతే నేను జగమెరిగిన జగ్గయ్యనే కాదు. నిన్నూ, నీ తండ్రినీ...(పండ్లుకొరుకుతూ తొట్రుపాటుతో గోచిపూడిపోగా సవరించుకుంటూ) - సర్వనాశనం చేస్తాను. మంచిది. మళ్ళీ కలుసుకుంటాను. (కర్ర అక్కడే వదలి పెరటి ద్వారంగుండా హడావిడిగా వెళ్తాడు)

(గోవిందయ్య, నెమ్మదిగా వస్తాడు) ధోవతి, చొక్కా, తలపాగా, కండువా, కళ్ళద్దాలు, చెప్పులు, చేతికర్ర, సుమారుగా నెరసిన బుఱ్ఱమీసాలు, చేతిసంచి. కొంచెం వంగినడుస్తాడు)

కమ: (గోవిందును చూచి గుక్కంతో) చిన్నాన్నా! గడి కూర్చోండి. (కండ్లనీరు తుడుచుకొంటుంది.)

గోవిం: కమలను దగ్గరకి తీసికొని తల నిమురుతూ) ఎందుకమ్మా! అలా ఏడుస్తున్నావ్? ఏమి జరిగింది?

(గోపాలం ప్రవేశిస్తాడు చినిగిన ధోతి, చిరిగినచొక్కా, తలపాగా, పాత చట్రంలో బడిన కళ్ళద్దాలు, చిరిగిన కండువా, చేతికర్ర. నెరసిన బుఱ్ఱమీసాలు. వణుకుతూ వస్తాడు).

కమ: (తండ్రిని చూడగానే దుఃఖమాపలేక "నాన్నా!" అంటూ తండ్రి ఒడిలోకి వెళ్లి తలదాచుకొని ఏడుస్తుంది)

గోపా: (కమలను చూచి) తమ్ముడూ! గోవిందూ! ఎందుకు కమల కన్నీరు పెడుతుంది? (కమలను, దగ్గరకుతీసికొని తల నిమురుతూ) అమ్మా! ఎందుకేడుస్తున్నావో చెప్పు తల్లీ!

కమ: నాన్నా:(కౌగిలించుకొంటుంది).

గోపా: కమలా! ఏమిటో చెప్పమ్మా? ఏం జరిగింది. (క్రింద చూచి) ఈ కర్ర ఎవరిది? (తీసికొని పరికించి) ఆఁ! ఈ కర్ర జగ్గయ్యది! ఏమిటే, జగ్గయ్య ఇక్కడకు వచ్చాడా?

కమ: (ఏడుస్తూనే) నాన్నా! ఆజగ్గయ్య వచ్చి నన్ను పరాభవింప చూచాడు చిన్నాయనే రాకపోతే ఏంజరిగేదో... (చెప్పలేక ఏడుస్తూ లోనికి వెళ్తుంది)

గోపా: (నిర్ఘాంతపోయి కర్రవైపు చూస్తూ) ఆఁ! ఔరా! క్రూరమృగమా! నీవిలా తయారయ్యావా?

గోవిం: (దగ్గరకువచ్చి) అన్నయ్యా! ఏమిటి ఆలోచిస్తున్నావ్?

గోపా: ఏమీలేదు తమ్ముడూ! ఆ దుర్మార్గుడు జగ్గయ్య ఎంత నీచ కార్యానికి తలపడ్డాడో చూచావా?

గోవిం: అవును. ఇక వానిబాకీ ఎక్కువ రోజులాపడానికి వీలులేదు. ఎక్కడైనా డబ్బు తెచ్చి వానిముఖాన పారెయ్యాలి.

గోపా: నేనూ అదే ఆలోచిస్తున్నాను. దుకాణం అమ్మైనా అమ్మి వాడిబాకీ రెండు రోజులలో తీరుస్తాను.

గోవిం. అన్నయ్యా! నీవంతగా శ్రమపడనవసరంలేదు. నే నీరోజు హైద్రాబాదు వెళుతున్నాను. తిరిగి రాగానే వాడిడబ్బు వాడికి పారేస్తాను... మంచిది వెళ్లొస్తా అన్నయ్యా.

నమస్కరించి వెళ్తాడు.

(గోపాలం గోవిందం వెళ్లిన వేపే చూస్తూ వుంటాడు)

—పరదా—

2 వ రంగం

[స్థలం: సూర్యాపేట. సమయం: సాయంకాలం 6గంటలు. గోపాలంగారి ఇల్లు. అలంకరణంతా పేదరికపు వాడిదిగానే వుంటుంది.

★ త్యాగం ★

గోపాలంగారు మూల్గుతూ మంచంలో పడి వుంటాడు. ప్రక్కన రెండు మందు సీసాలు స్టూలుపై పెట్టివుంటాయి]

గోపా : (బాధతో బిగ్గరగా దగ్గుతూ) అమ్మా! బాధ. ఇక బ్రతకను. కమలా! కమలా! (కలవరిస్తూ నిరాశతో) ఓం!... ఈ మొండి ప్రాణం పోయినా బాగుండేది.

కమ : (మందు సీసాతో ప్రవేశించి తండ్రి కలవరింపువిని ప్రక్కనకూర్చుంటూ) నాన్నా! మీరలా కలతపడకండి. బాధ అధికమౌతుంది, ఇదిగో మందు తెచ్చాను. త్రాగండి. (గ్లాసులో మందుపోసి తండ్రి తలఎత్తి తన భుజమున కానించుకొని మందు నోటికి పట్టబోగా)

గోపా : (గ్లాసు ఆపుతూ) అమ్మా! కమలా! ఎందుకు నీవింక శ్రమపడతావు తల్లీ! ఇంకా నేను బ్రతుకుతాననే ఆశవుందా? అమ్మా... బాధ (బిగ్గరగా దగ్గుతూ.)

కమ : నాన్నా! మీరిలా దిగులు పడకండి! దేవుడే పైనవున్నాడు. దైవకృపవల్లమీకుతప్పకుండా నయమౌతుంది. కొంచెం మందు త్రాగండి. (మందు త్రాగిస్తుంది.) మొన్న డాక్టరుగారు వ్రాసి ఇచ్చిన చీటి ఏదీ? యెక్కడ పెట్టారు? (తలగడ క్రింద వెదకుచు) తలగడ నున్న వుత్తరం చూచి బైటకు తీస్తూ) నాన్నా! ఈ వుత్తర మెక్కడనుంచి వచ్చింది? ఎప్పుడొచ్చింది?

గోపా : (హీన స్వరంతో) అయ్యో రామా! ఊ-ఊ-నాకు మతే లేదు. నీతో చెప్పదామనుకున్నాను. ఉత్తరం వచ్చి అయిదారు రోజులు కావచ్చింది.

కమ : (వుత్తరం చదువుకొని,కంగారుగా) నాన్నా! జగ్గయ్య నోటీసు పంపాడు!

గోపా : (ఆశ్చర్యంగా) ఏమిటి! జగ్గయ్య నోటీసు పంపాడా? (బిగ్గరగా దగ్గుతూ)ఏమి వ్రాశాడో చదువు తల్లీ!

కమ : "గోపాలంగారికి ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా, నాక్లయింటైన జగ్గయ్యగారికి మీరు ఇవ్వవలసిన పదివందల రూపాయలూ...

గోపా : (మధ్యలో నే పిడుగుపడినట్లదిరి పడి లేవబోతూ) ఆ...పది వం...దలు? వంద రూపాయలు బాకీని పదివందలుగా మార్చాడా! అన్యాయం! అన్యాయం-(పిచ్చిగా అరుస్తూ లేవబోయి పడకలో నే పడిపోవును)

కమ : (కన్నీరు కొంగుతో అద్దుకుంటూ) నాన్నా! ఆందోళనపడకండి. ఎప్పటికైనా న్యాయమే జయిస్తుంది.

గోపా : (బాధతో) నిజమే తల్లీ! ఆ దుర్మార్గుడు ఇంతమోసం చేస్తాడని నేనెన్నడూ అనుకోలేదు. ఇంకా ఏమి వ్రాశాడో చదువు తల్లీ!

కమ : "పదరు పదివందల రూపాయలూ వారం రోజులలో చెల్లించనియెడల దావా వేసి డిక్రీపొంది మీ ఆస్తిపాస్తుల జప్తు చేయించి ఖర్చులతో సహా మా బాకీ రాబట్టుకో గలవారము.

ఇట్లు,
వాదితరపు ప్లీడరు,
కరకొక్కయలశాస్త్రి, బి. ఏ., ఎల్.ఎల్.బి.
అడ్వకేటు, కైలాసపురం.

(వుత్తరం పూర్తిగా చదివి వేళ్లు లెక్కించి నిర్ఘాంతపోతుంది కమల)

గోపా : శ్రీ హరీ! ఎంత అన్యాయం. జగ్గయ్య ఇలా ఇంత ద్రోహం చేస్తాడని నేను కలలో గూడా అనుకోలేదు. అమ్మా! కమలా! ఎందుకేడుస్తున్నావు తల్లీ! సత్యమే జయిస్తుందని నీవే చెప్పావు కదూ?

కమ : అవున్నాన్నా! (కళ్ళు తుడుచుకొంటూ) ఇంక సమయం లేదు. గడువు దాటి పోయింది. ఆ దుర్మార్గుడు ఇవ్వాళో రేపో (ఇల్లంతా పరికించి చూచి) ఇల్లు జప్తు చేయిస్తాడు. ఇక మన గతేమిటి? (కన్నీరు కారుస్తూ దేవుని ఫోటోవద్దకు వెళ్ళి చేతులు జోడిస్తుంది. ఒకనిముషంపాటు అలా నిలబడి స్పృహతప్పి నేలకు ఒరిగిపోతుంది. అంతలో జగ్గయ్య, అమీనా, సున్న అనే జవాను వస్తారు.

(అమీనుకు పైజామా, షేర్వాని, బూట్లు, మిసర టోపీ వేసుకొంటాడు. చేతిలో రూళ్ళకర్ర, కాగితాలఫైలు ఉంటాయి. సున్నకు బుర్రమీసాలుంటాయి. తెల్లని పైజామా, నల్లని షేర్వానీ, తెల్లని తలపాగ, నడుముకు కోర్టుబిళ్ళగలపట్టీ, చెప్పులు, చేతికర్రాను.)

అమీ: (రీవిగా) ఎవరు ఇంట్లో? గోపాలం గారున్నారా? ఇల్లు జప్తు చేయాలి. తొందరగా చెప్పు.

కమ : (కర్కశధ్వని విని అదిరిపడి లేస్తూ చేతులు జోడించి) బాబూ! క్షమించండి. ఈ నిరుపేదలపట్ల దయజూపండి. అదుగో చావు బ్రతుకులతో మా నాన్న మంచానపడి బాధ పడుతున్నాడు. నయమయ్యేంతవరకైనా కొంతకాలం పడుండనివ్వండి. తర్వాత మీ...

అమీ : (బిగ్గరగా) అదంతా అనవసరం. ముందు బైటకు వెళ్ళండి. ఇంటికి తాళం వెయ్యాలి.

కమ : కరుణించండి బాబూ! కండ్లారా

(45-వ పేజీ చూడండి)

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

[గతవారం తరువాయి]

"మీ అమ్మకు వందరూపాయిలిచ్చేగా.. ఇంకా బేరు ఎందుకు?..." రెడ్డన్న క్రూరంగా రాణివైపు చూశాడు. బలంగా నవ్వాడు. ఒళ్ళు విరుచుకుని ఆశగా నెమరు వేశాడు. ఉద్రేకాల ముఖంతో రాణివైపు లంఘించాడు.

రాణి కెవ్వున కేక పెట్టింది.

రెడ్డన్న రాణిని బలవంతంగా బాహువుల మధ్య బంధించాడు. రాణి తనకు తెలియని రీతిగా అతని చెయ్యి గట్టిగా కొరికింది. బాధగా బాహువులు సడలించాడు రెడ్డన్న.

రాణి దూరంగా తుప్పల్లోకిపారిపోయింది. రెడ్డన్న ఉక్రోషంతో రాణిమీదకు వచ్చాడు. క్రింద గుట్టలుగా ఉన్నా కంకర్రాళ్లు తీసి, అరుస్తూ రెడ్డన్నమీదకు వర్షం కురిపించింది కొన్ని రాళ్ళు రెడ్డన్న కణతలకు తగిలి రక్తం చిమ్మాయి. మరికొన్ని రాళ్ళు అతని ముఖం గీసుకుపోయాయి. అయినా ఆనాడు తను రక్షించేవాడు లేడని రాణి భీతితో తల్లడిల్లిపోయింది.

రాణి కేకలతో బంగళా వెనుకనుంచి గేదెలు మేపే యిద్దరు గ్రామీణయువకులు కర్రలు ఊపుకుంటూ ప్రత్యక్షమయ్యారు. వాళ్ళని చూసి రాణి మరీ పాలికేకలు పెట్టింది. గ్రామీణ యువకులు పరిస్థితి అర్థంచేసుకున్నారు. కర్రలు విసురుతూ గబగబ రెడ్డన్నమీదకు పరుగెత్తుకువచ్చారు. "ఏంటయ్యో...పిల్లను ఒంటరిగా చేసి అఘాయిత్యం చేస్తున్నావే!...ఏమన్నా ఆపిల్లకు జరిగితే మక్కెలిరగతంతాం! జాగ్రత్త!" అడ్డంగా నిలబడ్డారు, ఆ గ్రామీణ యువకులు. భుజంమీద తువ్వాలు సర్దుకుంటూ.

రెడ్డన్న సంభాషణరీతి మార్చేడు.

"రాణీ! చాల్లే ఆట యీవాళకు...అనవసరంగా నాకు గాయాలుకూడా తగిలాయి... పద యింటికి పోదాం...వాళ్ళంతా ఏమనుకుంటారు? రెడ్డన్న చిరునవ్వు తెచ్చుకున్నాడు. కణతలమీది రక్తం తుడుచుకుంటూ జేబు రుమాలుతో.

"నేను రాను మీ కారులో...మీరు వెళ్ళండి!" రాణి గట్టిగా అరిచింది.

"సరే...పోతా"నంటూ రెడ్డన్న రెండడుగులు వేశాడు.

రాణి గ్రామీణయువకులతో సంప్రదించి కాసేపు.

రెడ్డన్న కారులో కూర్చుని కాసేపు ఆగాడు రాణికోసం. రాణి కదిలిరాలేదు.

మరో గంటలో హైద్రాబాదుపోయే బస్సు యిలా వెడుతుందని అందులో వెళ్ళమని సలహాలు యిచ్చారు రాణికి గ్రామీణ యువకులు.

రాణి కదలిరాకపోవడంతో నిరాశ చెసుకుని, రెడ్డన్న కారు తరలించుకుని వెళ్ళిపోయాడు నగరంలోకి.

రెడ్డన్న సినిమాలో చేర్పిస్తాననడం ఉత్తి బూటకమని గ్రహించుకుంది రాణి.

గ్రామీణయువకులు తోడుగాఉండి బస్సు ఎక్కించారు రాణిని. చీకటిపడింది రాణి యిల్లు చేరేటప్పటికి.

రెడ్డన్న ప్రవర్తన చెప్పి మరియమ్మపైన విరుచుకుపడింది రాణి. ఒంటరిగా రెడ్డన్నతో వెళ్ళడానికి అంగీకరించిన రాణి మనస్తత్వం అర్థంగాక గందరగోళపడింది మరియమ్మ.

రాణి ఆఫీసులో ఒకరోజు పని చేస్తోంటే పొరుగింటి కుర్రాడొకడు చీటీ అందిచ్చాడు. మరియమ్మ వ్రాసి యిచ్చిపంపింది. ఉత్తరంలోని విశేషం చాలా ఆశ్చర్యపరిచింది రాణిని. రామనరసు ఆఫీసుగదిలో లేకపోవడంవల్ల రాఘవరావును తప్పనిసరిగా బ్రతిమాలి యింటికిపోయింది రాణి. రాఘవరావు కూడా ఆశ్చర్యం వెలిబుచ్చి సోదరుడే సహాయం ఏం కావలసినా చేస్తానని అయాచితమైన వాగ్దానం చేశాడు రాణికి.

రాణి కంగారుగా రిక్షాలో యింటికి వెళ్ళిపోయింది. మరియమ్మ వీధిలో ఒంటరిగా కూర్చుని ఏడుస్తోంది దీనంగా. రాణిని చూసి మరీ శోకాలు హెచ్చించి రాగాలు దీసింది మరియమ్మ.

'ఈ వేళ చచ్చిపోయేదాన్నే...భూమిమీద నూకలు ఉండుండి బ్రతికిపోయానే అమ్మాయి...!' మరియమ్మ తల విరబోసుకుని శోకం శ్రుతి హెచ్చించింది.

'అసలు ఏం జరిగింది?' రాణి చికాకుగా ప్రశ్నించింది.

మరియమ్మ చుట్టూ ఓదారుస్తూ నిలుచున్న అమ్మలక్కలు మరియమ్మ, రాణి జీవితాలు అర్థంకాక వారిలో ఏ నిగూఢ రహస్యాలున్నాయోనని అనుమానిస్తూ, కూతురు వచ్చిందిగదా అని తమ యిళ్ళల్లోకిపోయారు మౌనంగా.

"వరండా గదిలో మంచంమీద కూర్చుని బైబిలుగ్రంథం చదువుకుంటున్నానే... ఇద్దరు నల్లటి కోరమీసాల మనుష్యులు ఒక సూటు వేసుకున్నవాడు యింట్లో ప్రవేశించారు. నేను నీకోసం వచ్చారనుకుని మర్యాదగా నవ్వుతూ ఆహ్వానించాను. సూటు వేసుకున్న మనిషి కుర్చీలో కూర్చున్నాడు. ఒక కోరమీసాలవాడు వీధి తలుపు మూసేశాడు. నాకు భయం వేసింది...ఎందుకు తలుపు మూస్తావు అన్నా...కోరమీసాలవాడు నవ్వాడు మెల్లిగా...రెండో కోరమీసాలవాడు నా దగ్గరకువచ్చి చేతులు విరిచిపట్టుకున్నాడే!" మరియమ్మ గుండె బాదుకుంటూ క్రింద ఆవేశంతో దొర్లింది.

మరియమ్మ ప్రవర్తన రాణికి అసహ్యం కలిగించింది. విషయం విపులంగా మామూలుగా చెప్పక యింత రాద్ధాంత మెందుకని విరుచుకుపడింది రాణి.

'అప్పుడు సూటు వేసుకున్నవాడు లేచాడు...చేతిలో బాకు తళతళలాడింది... నేను కెవ్వున అరిచాను...కేకలు పెట్టాను... కోరమీసాలవాడు నా నోరు నొక్కేశాడు...డబ్బు డబ్బు అంటూ సూటు వేసుకున్నవాడు బాకుతో నన్ను ఝళిపించాడు...పెట్టెను చూపించాను......రెడ్డన్న యిచ్చిన వంద రూపాయల కాగితం జేబులో ముడిచాడు సూటువాలా...ప్రక్క యింటివారు నా కేకలువిని తలుపుగట్టిగా కొట్టారు... నేను గిలగిల తన్నుకున్నాను... అరుస్తే పొడుస్తానంటూ వచ్చాడు సూటువాలా... చేతులు అడ్డుపెట్టాను...వేళ్ళు కోసేశాడే సూటువాలా!" మరియమ్మ రక్తంకారే వేళ్ళు పట్టుకుని బాధతో క్రిందమీద గంతసాగింది.

తరువాత ఏమి జరిగిందని రాణి చికాకుగా చూసింది.

"తలుపు చప్పుళ్ళు విని ప్రక్క యింటి మనుష్యులు వచ్చారని నన్ను మంచానికి కట్టేసి దొడ్డదారిని పారిపోయారే...ఎలా పోయారో నాకు తెలియదు, దొడ్డివైపు వెళ్ళి చూస్తే...!" గుండె బాదుకుని లబలబ

అన్వేషణ

మొత్తుకుంది మరియమ్మ. మరియమ్మ స్థితి చూసి ఏడవాలో నవ్వాలో తెలియలేదు రాణికి. తక్షణం డాక్టరు దగ్గరికివెళ్ళి కట్లు కట్టించి, యింటికి తీసుకువచ్చింది తల్లిని రాణి.

ఇంట్లో జొరబడిన శత్రువు లెవరో రాణికి అనూహ్యమై పోయింది. పోలీసులకు రిపోర్టు పంపింది. ఎవరో మాత్రం తన తల్లిమీద తన మీద ఒక కన్నువుంచి రాకపోకలు, బ్రతుకు జాగ్రత్తగా పరీక్షిస్తున్నారనిమాత్రం రాణికి అనుమానం కలిగింది. మరియమ్మ బ్రతుకు భోగంకొంపల వాసనలతో నీచమైనది కావడంతో తనకుకూడా ఆ వాసనలు వెన్నంటు తున్నాయని రాణి క్షోభపడింది. సాంగత్య దోషంలోనే ప్రవర్తన, బ్రతుకురీతులు నిర్ణయింపబడతాయనడంలోని సత్యం గ్రహించింది రాణి. మరియమ్మకు ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో, యింతకాలం గడిపినా రాణి తెలుసుకోలేకపోయింది. అందుకు మరియమ్మ గడిపే గూఢమైన మోసపు బ్రతుకే కారణమని ఆమెవల్ల తనకుకూడా ఎప్పుడో ప్రమాదాలు వాటిల్లగలవని భయపడింది.

ఒక వారంరోజులు గడవగా మరియమ్మ గాయాలు మాయమైపోయాయి. గాయాలు మానడంతో మరియమ్మ, రాణి గతం మరిచిపోయారు. యథారీతి జీవితం మామూలుగా గడపసాగారు.

ఒకరోజు సాయంత్రం జగదీశ్వర్ పని కట్టుకుని రాణి యింటికివచ్చాడు. జగదీశ్వర్ రాణిమీదచేసిన ప్రచారంతో తక్కిన సంఘులకు రాణిపై అనుమానం కలిగి అసహ్యించుకుని దూరంగా ఉండసాగారు. తన ప్రచారంవల్ల రాణినిమెచ్చుకొనే పురుషులు కొన్ని తగ్గాయని, రాణిస్నేహం అభివృద్ధిచేసుకోవడంలో తనకుఎక్కువ అవకాశా లేర్పడ్డాయని సంతోషించాడు జగదీశ్వర్.

రాణి చిరునవ్వుతో జగదీశ్వర్‌ను ఆహ్వానించింది. కథాగీతి సినిమాకురమ్మని రాణిని వేధించాడు జగదీశ్వర్. రాణి ఒప్పుకుంది. బషీర్‌బాగ్ మీద హోటల్లో రుచికరమైన ఫలహారాలు సుష్టుగా భుజించి యిద్దరూ సినిమాకి వెళ్ళారు. నాంపల్లిలోని సినిమాహాలు నుంచి బయటకువచ్చిన జనం తిప్పు మరెవ్వరూ లేరు. రాణి సాంగత్యం తనివితీరని జగదీశ్వర్ కాస్సేపు పబ్లిక్ గార్డెన్సువైపు వాహ్యాళి వెడదామన్నాడు, తన సుఖాలు తనతో చెప్పినట్లయితే ఆర్థికంగా ఎంతో సహాయం చెయ్యగలనని, యీ మధ్యనే ఆఫీసులో తనకు ప్రమోషన్ వచ్చి జీతం హెచ్చయిందని, ఆ సంతోష సూచకమంటూ రాణిచేతిలో పది రూపాయలు ఉంచాడు జగదీశ్వర్. రాణి వాహ్యాళికి ఒప్పుకుంది. నిశీధంలో విద్యుద్దీపాల వెలుగులో పబ్లిక్ గార్డెన్సుముందు ఎదురువీధిలో రిక్షావాడు క్రిందకుదిగి మెల్లిగా నడిపిస్తున్నాడు. ఒక సందుమొగలో నిలుచున్న యిద్దరు దృఢకాయులు మెల్లిగా రిక్షావైపు వచ్చారు.

'లోపల ఎవరున్నారు?' రిక్షావాడిని ప్రశ్నించారు.

రిక్షావాడు బెదిరిపోతూ సమాధానం చెప్పలేక తబ్బిబ్బైపోయాడు.

చేతిలోని లాఠీలు తీసి, రిక్షాటాపుమీద గబగబ బాదేరు ఆ దృఢకాయులు. ఒకడు జగదీశ్వర్‌ను, మరొకడు రాణిని వెనుకనుంచి పీక నొక్కబోయారు.

రిక్షావాడు బెదిరిపోయి "పోలీస్" అంటూ గట్టిగా కేకలు వేశాడు. దారినపోయే ఒక మోటారుకారు యీ గలభాచూసి ఆగింది. అందులోంచి యిద్దరు సూటులో ఉన్న ఆఫీసర్లు దిగారు. వాళ్ళనిచూసి దృఢకాయులు ప్రక్కనున్న సందులోకి పరుగెత్తి, కారుఎక్కి పారిపోయారు.

ఆఫీసర్లు రాణి జగదీశ్వర్ వైపు పరీక్షగా చూశారు.


'నా భార్యతో సినిమానుంచి యింటికి వెడుతూంటే...' జగదీశ్వర్ మాటలు నమిలాడు.

'ఇప్పుడైనా జాగ్రత్తగా యింటికి పొండి!' నవ్వేరు ఆఫీసర్లు.

రాణికి భయం ఎక్కువైపోయింది. తన బ్రతుకు ప్రతినిముషం ఎవరో పరీక్షిస్తున్నారని, తన్ను ప్రమాదాలకు గురి చెయ్యాలని యత్నిస్తున్నారని అర్థం చేసుకుంది. తక్షణం యింటికి పోతానంటూ రాణి రిక్షా త్రిప్పించింది. ఆ ప్రమాదంలో మగవాడై చెదిరి తన అశక్తత చూపినందుకు జగదీశ్వర్ కించపడ్డాడు. రాణిని వదిలేసి బస్సుస్టాండు వైపు నడిచాడు ఒంటరిగా.

ఇంటికి వచ్చినా రాణికి గుండెదడ తగ్గలేదు. జగదీశ్వర్‌నుకూడా పీక పిసకడంతో బహుశా తన ప్రవర్తనంవల్ల అన్యాయకల్గిన మనుష్యు లెవ్వరో యీ కుట్ర పన్నివుంటారనుకుంది రాణి. తనచుట్టు ఉన్న స్నేహితులంతా తనగురించి ఒకరికొకరు చెప్పుకుని అన్యాయతో, ప్రతీకారంతో కుట్రలుపన్ని తన్ను హత్యచెయ్యడానికి పూనుకున్నట్లు ఊహించింది రాణి.

(ఇంకా వుంది)



అమూల్య....

పాలడుగు దుర్గాప్రసాదరావు

ఆరోజు పంతులుగారు వచ్చారు.

పాపాయి గంతులేసింది. పదేళ్ల పాపాయికి యీ పడుచు పంతులు గారంటే అమితప్రాణం. ఎందుక నంటే కథలతో కల్పనలతో హాస్యాలతో ఛలోక్తులతో ఆయన నవ్విస్తూ వుంటారు.

నిజం చెప్పాలంటే యీ పంతులుకు పాపాయికి వున్న గురుశిష్యసంబంధం సాధారణ భయాలలోనూ, కేవలం పాఠాలలోనూ పరిమితం కాలేదు. అతను ఆమెను ప్రేమించి ఆదరించి అనునయించి పాఠాలు బోధిస్తారు. పాపాయి పంతులుగారిమీద భక్తి లోనూ, గురుభావంలోనూ చదవటంలో ఏమాత్రం లోపం కలిగించదు. ఒక వేళ లోపం కలిగినా శిక్షించే



పద్ధతే వేరు.

ఓరోజు ఏం జరిగిందంటే పాపాయికి పాఠం రాలేదు.

"పాఠం వచ్చిందా!" అన్నారు పంతులుగారు.

"రాలేదు." అన్నది పాపాయి మెల్లిగా.

"రాలా!" అన్నారు పంతులు గారు గంభీరంగా.

"రా... లేదు" అంది శిష్యురాలు నిబ్బరం తగ్గుతూ.

"తప్పేనా!" అని గర్జించాగు వేస్తారు—యీ గర్జనతో పాపాయి గడగడలాడింది. భయంతో క్రింది వైపు చూస్తూ నిలుచుంది. పంతులు

గేయకథామంజరి

సన్మానం

మణిపురమ్ములో పండిత
మణి యొక్కడు కలడు—
ఆర్యభట్టు పునర్జన్మ
అతని పేరు హరిశర్మ.

గణిత శాస్త్ర పారంగతు
డని యతనికి పేరు
అతని కెదురు ఆపురాన
అనలే లేరారు.

పేరు చేత అతనిలో
పెరుగసాగె గర్వం—
ఇలలో తానొకడె
తెలిసిన వాడని సర్వం;

రాజుగారు ఒకరోజున
రంజుగ సభ చేయించి
అపూర్వమా సన్మానం
హరిశర్మకు జరిపారు.

ఆ సభలో హరిశర్మకు
అతిశయమ్ము పెరిగి—
గణితంలో ప్రశ్నలడగ
మని జనులను కోరాడు.

మింటిపైన తారలనీ
వంటిలోని నాడులనీ
గుణించి చెబుతా ననగా
జనులు విస్తుపోయారు.

పండితులేవో ప్రశ్నల
వర్షం కురిపించారు—
బదులిచ్చిన హరిశర్మకు
వందనాలు చేశారు.

అంత నొక్క పల్లియుడు
చెంత కేగి హరిశర్మను
తన గుప్పిటిలో యిసకను
గుణించమని అడిగాడు.

తెల్లబోయె శర్మముఖం,
ఎల్లరుగల సభాముఖం;
ఆందోళన-ఆశ్చర్యం
కలవరించె శర్మలో.

అహంకార గర్వానికి
అంతటితో స్వస్తిచెప్పి
'తెలియద'న్న శర్మజూచి
కలకలమ్ము రేగె సభను.

పల్లెటూరి రైతుకూడ
తెల్లబోయెనా మాటకు
అంతా తెలుసన్నారే
ఇంతేనా తెలిసిందని—

'పిడికెడు ఇసకను చెప్పగ
తడబడ నేలా స్వామీ,'
అని రైతనగా గొల్లున
అంతా నవ్వేశారు.

తనతప్పును తెలుసుకున్న
శర్మకదే సన్మానం.
సరసమైన గుణపాఠం
సభకే ఒకసన్మానం...

వి. మునికుమార్.

★ ఆమాల్యా ★

గారు చెయ్యెత్తారు. శిక్షతప్పదను కొని బిక్కమొహం వేసిందిపాపాయి.

పంతులుగారు ఎత్తిన చెయ్యి తనవీపు మీద నే చరుచుకొన్నారు.

పాపాయి ఆశ్చర్యపోయింది.

"తప్పేనా!, యీసారి తప్పకుండా చదువుతావా!" అంటూ తన వీపు మీదనేమరి రెండు చరుచుకొన్నారు. పాపాయికి సిగ్గూ అభిమానం బాగా వేశాయి. "యీసారి తప్పకుండా చదువుతానని" చెప్పి చెంపలు వేసికొంది. "నీకు చదువురాకపోతే నాకు అవమానం. అందుకని నీకు పాఠం రాకపోతే నాకే దెబ్బలు తగులుతాయి, గుర్తుంచుకో" అని. అంతే ఆ రోజునుంచి యీరోజువరకు పాఠం రానిరోజు లేదు.

"మేష్టారూ" అంది పాపాయి.

ఉలిక్కిపడ్డారు పంతులుగారు. సంబాళించుకొని "ఏమిటమ్మా!" అని అడిగారు.

"ఈరోజు అలా వున్నారేమిటండీ!" అమాయికంగా అడిగేసింది పాపాయి. నవ్వుతూ "ఎలా—నాలాగనే వున్నానే సరిగా - చూడు" అన్నారు పంతులుగారు. అంతే ఏ విషయాన్నైనా అలా హాస్యంలోకి మలచి మరపిస్తారు-తరువాత అడగలేకపోయింది పాప-లేదా ఏంమాట్లాడాలో అర్థంకాక అలావుండిపోయిందనాలి.

పాఠం మొదలయింది. పంతులుగారు చెప్పుకుపోతున్నారు. పాపాయికి యీరోజు ఎందుకనో పాఠం అర్థం కావటంలేదు. పంతులుగారి మొహంలో ఆ నిరాశ...ఆలోచనలు విచ్చుకొనే పాపాయి మనస్సులో ఎక్కడో గుచ్చుకొన్నట్లున్నాయి. ఏదో తెలియని తేలని చిన్నచిన్న ఆలోచనలు ఆ బుర్రలో పరుగెడుతున్నాయి. ఆ చిన్నారిపాప జ్ఞాపకశక్తినుంచి ఓ రోజు వాళ్ళ అమ్మా-నాన్నా అనుకొన్నమాటలు బయటకు పోవటంలేదు. ఆ మాటలే యిప్పుడు మళ్ళీ మళ్ళీ గుర్తుకువస్తు

న్నాయి. పంతులుగారు ఒక్కొక్కప్పుడు భోజనంకూడ లేకుండ వస్తువనుకుంటారట. అబ్బ ఆకలికి ఎలా ఓర్చుకుంటారో గదా! అంతకీ ఒక సారి వాళ్ళ అమ్మను అడిగింది. "అమ్మా! పంతులుగార్ని పిలిచి మనయింట్లో భోజనం పెట్టరాదటమ్మా!" దానికి సమాధానంగా వాళ్ళమ్మ "తప్పమ్మా! పిలవకూడదు. ఆయనకు చాల అభిమానం. మనం యిచ్చేడబ్బులకంటే ఎక్కువిద్దామన్నా ఆయన పుచ్చుకోడు" అని చెప్పింది. ఏమిటో ఆవిషయా లన్నీ ఆమె చిన్నబుర్రలో యిప్పుడు గిర్రున తిరుగుతున్నాయి.

ఇంతలో మేష్టారడిగారు "ఏయ్, విన్నీ, పాఠం అర్థం అవుతోందా?" అని.

పాపాయి గాబరాగా ఆలోచనలలోనుంచి తేరుకొంటూ "ఆ-ఆ!" అంది.

మాష్టారు కనిపెట్టారు పాపాయి పాఠం వినటం లేదన్న సంగతి. కొద్దిగా కోపంగా "నీవు వినకపోతే నేను పాఠంచెప్పటం మానేస్తాను. ఆటలమీదకు పోతోందా మనసు ఏమిటి?" అన్నారు.

"లేదు మాష్టారూ! వింటున్నాను చెప్పండి" అన్నది పాపాయి గాబరాగా.

మేష్టారికి ఏదోగుర్తువచ్చి "ఆ!... మీ నాన్నగారున్నారా?" అని అడిగారు.

"లేరండి" అంది పాప.

"అమ్మగారో!" అన్నారు మరల మాష్టారు.

"ఇవ్వాళ వాళ్ళిద్దరూ సినిమాకు వెళ్ళారండి" అంది పాప.

"మరి నువ్వెందుకు వెళ్లలేదూ!" అన్నారు మేష్టారు. "మీరు వస్తే పాఠం పోతుందని" అంది సగర్వంగా. "అదా సంగతి. అలా చెప్పు మరి. ఏమయింది ఆ శ్రద్ధ. కొంపదీసి అది కాస్తా సినిమాకు వెళ్లలేదుగదా" అన్నారు నవ్వుతూ. పాప తలవంచుకొని లేదు. "యిక వింటాను చెప్పండి మాష్టారూ!" అంది.

మళ్లీ పాఠం మొదలుపెట్టబడింది. కాని మౌనంగానే సాగుతోంది. యింతలో ఓ చిన్నకుర్రాడు వచ్చి "మాష్టారూ-మీ అమ్మగారికి

కథలాటి కథ

ఓ రోజున మా పెద్దత్తయ్య భోజనాలయినాక రాత్రిపూట వెన్నెలలో దెయ్యాల కథలు చెప్పటం మొదలుపెట్టింది. నేనూ, యోగీ, నందూ అందరం ఆ కథలు విని భలే భయపడిపోయాం. దెయ్యాలకు పాదాలు వెనక్కి తిరిగి ఉంటాయని, జుట్టు విరబోసుకుని ఉంటాయని ఏవిటేవిటో చెప్పింది అత్తయ్య.

బాగా పొద్దుపోయిందని కథలు చాలించి వెళ్ళి పడుకున్నాం. నేనొక్కదాన్నీ కింద ఇరుక్కగా ఉంటే మేడఎక్కి పడుకున్నాను. విన్న కథలతో నాకు దెయ్యాల ఆలోచనలు రాసాగినయ్. మేడచుట్టూ చెట్లు. ఆ చెట్లమధ్య గుబురు గుబురుగా చీకటి. నాకు కొంత సేపటికి ఆ చెట్లగుబుర్లలో ఆకుల చాటున వెన్నెలలు పడి పెద్ద దెయ్యం కళ్ళార్చినట్లు, వికృతంగా నవ్వినట్లు కనిపించి గుండె జారి ఒక్క దూకున లేచి మెట్లుదిగబోయి మోకాళ్ళు విరిగేలా క్రింద మెట్లగదిలో పడిపోయాను.

గదిలో పడ్డానో లేదో దభేలుమని నా వీపుమీద రెండు చీపురుకట్ట దెబ్బలు పడ్డాయి. 'అమ్మో చచ్చానోయ్' అని నేను గగ్గోలు పెట్టాను. నాన్నారూ అత్తయ్యా అంతా లేచి పరుగెట్టుకొచ్చారు. గదిలో లైటు వేసిచూస్తే-నేను, చేతులో చీపురుకట్టతో అమ్మానూ.

ఏవిటే యిదంతా అంటే పైన భయమేసి పరుగెత్తుకు రావటంలో జారిపడ్డానని నేను చెప్పాను.

'పాడుపిల్లిని కొట్టబోతే పైకి పోయింది - అది మళ్ళీ వస్తుందని కాసుకూర్చుని, చప్పుడయ్యేప్పటికి పిల్లి అనుకుని కొట్టాను' అంది అమ్మ.

అంతా విస్తుపోయారు. వీపుకూ, మోకాళ్ళకూ పాపం అమ్మే సున్నంబెల్లం పట్లు వేసింది.

'దెయ్యాలు ఉండక్కర్లేదు. లేకపోయినా ఉన్నంత పని చేశాయి' అనుకున్నా నేను. ఇది కేవలం 'కథ' అని మీరంటే నాకు చాలా కోపంవస్తుంది గనుక కథా అనకుండా 'కాదు' అనకుండా 'కథలాటి కథ' అంటే బాగుంటుందని నేను అంటానని మీరనుకుంటారని నే ననుకుంటాను.

వి. యస్. ఇందిర.

[illegible] చెప్పుకోండి

(1) కావ్యానుగ్రహ కవిత్రయంలో ఒకడుగా ప్రసిద్ధుడైన తెలుగు కవి:

(2) చెకో-స్లొవేకియా ప్రధానమంత్రి పేరు.

(3) గండకీనది ఏనదికి ఉపనది?

(4) అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడైన తొలి ఆంధ్రుడు.

(5) వరదా ఇంచుమించుగా ఒక పండుగలో ఉండి.

(6) నాగార్జునసాగర్ కడుతున్న కొండల పేరు.

(జవాబులు 64-వ పేజీలో)

★ ఉపాధ్యా ★

ముందుకు రాస్తాయి పంపిస్తానన్నా కదలదంటి" అన్నాడు. మాస్టారికి కొద్దిగా కోపం వచ్చింది. ఆకోపాన్ని కుర్రాడి మీద చూపిస్తూ "అదా. అందుకా వచ్చింది. ఛో. ఛో. నేను వస్తున్నానని చెప్పు" అని కసిరి కొట్టారు. వచ్చిన కుర్రాడు మొహం చిన్నబుచ్చుకొని మెల్లిగా వెళ్ళిపోయాడు. యిప్పుడర్థమయ్యింది పాపకు. మేష్టారు నాన్నగారంటే పిల్లలకి తిరిగి కోనేవారనీ - వాళ్ళమ్మకు ఇష్టంగా వుండదనీ మాత్రం.

ఆగిన పాఠాన్ని కాస్తంత విసుగుతో మరల ప్రారంభించారు పంతులుగారు. కాని కుంటికుంటిగానే సాగుతోంది. పాప ఏదో ఆలోచిస్తూ ఆలోచిస్తూ సభాలున ఏదో గుర్తుకు వచ్చినట్లయి "యిప్పుడే వస్తాను మేష్టారూ" అంటూ మేడ పైకి తుర్రుమంది. పైకి వెళ్ళే పాప వంక తెల్లబోతూ చూస్తూ కూర్చున్నారు పంతులుగారు.

అయన తలలో ఎన్నెన్నో ఆలోచనలు పరుగెడుతున్నాయి. ఉండి వుండి యీ పాప యింత హఠాత్తుగా పైకి ఎందుకు వెళ్ళింది, పాప తెలివితేటలు—కార్యాచరణ చూస్తుంటే ఒక్కొక్కప్పుడు మాస్టారికి చచ్చేంత ఆశ్చర్యమేస్తుంది. ఒకరోజు పాపాయి పంతులుగారి చారల చొక్కా వంక చూస్తూ "మేష్టారూ! మీరు రోజూ యీ చొక్కాయే తొడుక్కొని వస్తారు. యింకోటి లేదాఅండి?" అని అడిగింది. మేష్టారు పాపను మోసం చేద్దామనే వుద్దేశంతో "ఎందుకు లేవూ? అరడజనున్నాయి. కానీ అన్నీ యిటువంటివే. అందుకనే నువ్వు పొరపాటుబడ్డావు రోజూ ఒకే చొక్కా తొడుక్కుంటున్నానని" సమర్థించుకొని చెప్పారు. పాప మేష్టారి చొక్కా మీద నున్న ఒకమాసిమురకను చూపిస్తూ "అయితే మేష్టారూ! మీ ప్రతి చొక్కా మీదా నూనె మరక యిక్కడే పడిందాండి" అని అడిగేసరికి తెల్లబోయాడాయన. ఆ తరువాత పాప పుట్టినరోజు మిఠాయి [illegible] బట్టలు [illegible] కదిలించింది ఆ కుటుంబం. "యిదెందుకండీ?" అని పంతులుగారంటే పాప చిన్నబుచ్చుకొని గారాబంచేసింది. ఈ విషయాలన్నీ ఆయన మనస్ఫీతంలో క్షణంలో గిరగిరా తిరిగి మళ్ళీ ఏం కొంపముంచే పనిచేస్తుందో అని భయపడ్డాడు. పంతులుగారు తన దీనతకు తనే తిట్టుకొన్నాడు కాసేపు. "ఛీ ఛీ వెధవగవర్నమెంటు B. A చదివినా తనకు వుద్యోగం చూపించలేక పోయింది. బతకలేక బడిపంతులని యీ పంతులు గిరీ చేయాల్సివచ్చింది." అని యింకేమేమో తలపుల కలతలో నతమతమాతుంటే ఎదురుగుండా పాపవచ్చి నిలబడ్డది. కాసేపు మౌనంగా నిలబడింది. పాపవంక చూస్తే పంతులుగారిని ఎందుకో ఒక్కసారిగా భయమావహించింది.

పాప భయంభయంగా బిడియంగా "పంతులుగారూ!" అంది. ఏమిటమ్మా!" అని ప్రశ్నించారాయన.

పాప అదోలా మొహంపెట్టి "ఏమీ లేదు. మేష్టారూ! నాదగ్గర రూపాయివుంది" అని చెయ్యి తెరచి అక్కడ బల్లమీద పెట్టింది. మేష్టారి హృదయం మీద వెయ్యి కత్తులు దిగబట్టయ్యాయి.

"రూపాయి ఎందుకూ?" అన్నారు పంతులుగారు కాస్త కటువుగా. "మీకు అవసరంగదా-తీసికోండి" అంది పాప జంకుతూ. మాస్టారిమనస్సు క్షణంలో వశావిశలయ్యింది.

"ఛీ, తనకెంత గతి పట్టింది. ఓ

(62-వ పేజీ చూడండి)

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

23-12-1959 బుధవారం మొదలు

29-12-1959 మంగళవారం వరకు

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ సమయంలో కార్యభారం విశేషంగా ఉండటంవల్ల విశ్రాంతి లభించదు. ఎప్పటి కప్పుడు మిమ్ములను ప్రోత్సాహపరచే మనుష్యులు ఉంటారు. కాని తగినంత సహాయం లభిస్తుందని అనుకోవద్దు. ప్రయాణ సూచనలున్నవి. అవకాశాన్ని బట్టి వాయిదా వేయటానికి ప్రయత్నించటం మంచిది. బంధువర్గంలోని వారు ఒకరిద్దరు మీతో విరోధాత్మకంగాను, నిష్ఠురంగాను ప్రవర్తిస్తారు. వృత్తి ఉద్యోగాలలో బుద్ధిబలంతో జాగ్రత్తగా మసలుకోవటంవల్ల చిక్కులను తప్పించుకుంటారు. వారం మధ్య భాగంలో అపవాదులు రాగలవనే ఆందోళన కలుగుతుంది. దైవబలంవల్ల అటువంటి పరిస్థితి తొలగిపోతుంది. ఆదాయం సాధారణంగా వుంటుంది. కుటుంబంలో శుభకార్య సందర్భాలలో ధనవ్యయం విశేషంగా చేస్తారు. సంతానంవల్ల సుఖసంతోషాలు లభిస్తవి. ఇతరులతో కలిసి చేయు పనులు మొదట నిరుత్సాహంగా తోచినా నిదానంగా అనుకూలించగలవు. 27, 28 తేదీలలో భయము, వస్తునష్టము, కలహ ప్రసంగాలు.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ముందు ఎప్పుడో విశేషంగా లభిస్తుందనుకుంటూ కాలక్షేపం చేయుటంకన్నా లభించిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రశాంతంగా వుండటం మంచిది. తోటివారితో అభిప్రాయభేదాలు వచ్చి వెంటనే సర్దుబాటు అవుతవి. మనస్సులో ఎంత ఆందోళన వున్నా పైకి మాత్రం నిగ్రహంతోను ప్రశాంతంగాను వుండగలుగుతారు. అందువల్ల మీ గౌరవం పెరుగుతుంది. కార్యసిద్ధి పొందగలుగుతారు. వృత్తిలో అభివృద్ధి నిమిత్తం మీరు చేసే ప్రయత్నాలు సుముఖంగా వుంటవి. ఒకానొక పెద్ద మనుష్యుని సహాయంతో మీ ముఖ్య సమస్యలు పరిష్కారం అవుతవి. అకస్మాత్తుగా జరుగతగు ప్రమాదంనుంచి అదృష్టవశాత్తు తప్పించుకోగలుగుతారు. జంతువులవల్ల గాని, బండ్లు మొదలైన వాటివల్ల గాని బాధకలుగవచ్చు. ప్రస్తుతం ఆడంబరాలకు పోయి బాధ్యతలను పైన పెట్టుకోతగిన సమయంకాదు. బంధువుల రాకపోకలు అధికం. 25, 26 తేదులలో కలహ ప్రసంగాలు, అధికశ్రమ, పనులలో అలస్యం.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మీ సమర్థతవల్ల లోగడ కొంత కాలం నుంచి బాధిస్తున్న చిక్కులను దాటి వున్నతస్థితికి పోగలుగుతారు. డబ్బు కొరత క్రమంగా తీరిపోతుంది. రాజకీయ వ్యవహారాలలో మీ అభిప్రాయాలకు విలువ లభిస్తుంది. మిత్రులు మీకు చెప్పిన మాట ప్రకారం సమయంలో సహాయం చేస్తారు. దేహశ్రమ మాత్రం అధికంగా ఉంటుంది. అసూయాపరులు కొందరు మిమ్ములను గురించి చెడుగా ప్రచారంచేయటానికి ప్రారంభిస్తారు. అందువల్ల మీకు ఏవిధంగాను ఇబ్బంది కలుగదు. ముఖ్య స్నేహితుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. కుటుంబంలోని వారి అనారోగ్య కారణాలవల్ల ఖర్చులు అధికం మనశ్శాంతి లోపిస్తుంది. బాహ్యవిషయాలలో చాలా ఉత్తమమైన సమయం. వృత్తిలో అభివృద్ధి కనుపిస్తుంది. అయితే తరచూ ఇతరులతో పోటీ మాత్రం తప్పదు. మీ సలహా సహాయం నిమిత్తం అనేక మంది మీదగ్గరకు వస్తారు. వారాంతంలో వంచనవల్ల డబ్బుగాని, వస్తువులు కాని పోకుండా చూచుకోవటం అవసరం. 25 26 ల్లో పుణ్యకార్యాలు ధన ప్రాప్తి.

> **గ్రహస్థితి**
>
> కన్యలో రాహువు, తులా వృశ్చికాలలో శుక్రుడు, వృశ్చికంలో కుజ బుధ గురువులు, ధనుస్సులో సూర్య శనులు, మీనంలో కేతువు. కన్యా తులా వృశ్చిక ధనుస్సులలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈవారం గ్రహబలం చాలా అనుకూలంగా ఉన్నది. కుటుంబంలో విలాస వినోదాలతో సమృద్ధిగా ఉంటుంది. మీ ప్రయత్నం విశేషంగా లేకపోయినా అనేక వ్యవహారాలలో విజయం పొందగలుగుతారు ప్రయాణాలు అనుకూలంగా జరుగుతవి. ధనలాభం, కార్యసిద్ధి ఉంటవి. కోర్టు కచేరీలలో అసంతృప్తికరమైన పరిస్థితులు తొలగిపోతవి. మీరు మెలకువతో తప్పుకుందామని ఎంత ప్రయత్నించినా మిత్రుల కార్యభారం కొంతవరకు పైన వేసుకోవక తప్పదు. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. మీ మనస్సులో అనేక యోచనలు ఉంటవి, కాని అవి అన్నీ కార్యరూపం పొందటానికి ఆలస్యం కావచ్చు. అంత మాత్రంచేత ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ధన విషయంలో కలహ ప్రసంగాలు వస్తవి. మీ మాటకే ప్రాధాన్యత కనిపిస్తుంది. పుణ్యపురుషుల దర్శనం లభిస్తుంది 28 29 తేదీలలో అనారోగ్య భయం. ఇష్టవస్తు ప్రాప్తి, ధనలాభం.

* * *

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం.)

మీరు తలపెట్టిన ప్రతిపనీ నిరాటంకంగా జరుగుతుంది. ఉత్సాహవంతమైన సమయం. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యవహారాలలో అనుకూలమైన సమయం. ఖర్చులు శ్రమమాత్రం అధికంగానే కనుపిస్తవి ఈ సమయంలో మీరు ముందుగా యథార్థం తెలుసుకోకుండా సాటివారిని చిన్నచూపు చూడటంవల్ల అనంతరం పశ్చాత్తాపపడవలసివస్తుంది. వృత్తివ్యాపారాలలో మీ ఆలోచనలు ఫలించి జయప్రదంగా జరుగుతవి. అకస్మాత్తుగా సేవకులతో కలహాలు వచ్చి వెంటనే తగ్గిపోగలవు. విద్యావంతులతో పరిచయం లభిస్తుంది అధికారులవల్ల కావలసినపనులు కొంత నిదానంగా జరుగవచ్చు. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి. విలువగల వస్తువులకోసం ప్రయత్నాలు అనుకూలించవు. వారాంతంలో ఇతరుల కలహాలలో మీరున్ను పాల్గొనవలసివస్తుంది. 23 24లలో ధనసంబంధమైన కలహాలు, మీరు చేయు పనులలో పొరపాట్లు.

* * *

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈవారం అన్ని విషయాలలోను విజయం సాధించగలుగుతారు. సమయానుకూలంగా మాట్లాడి ఇతరుల మనస్సుకు నొప్పికలుగకుండా వారివల్ల మీ కార్యం సాధించుకోగలుగుతారు. కుటుంబంలో సంతోషప్రదమైన సమయం ధనాదాయం పెరగటం మాత్రమే కాకుండా మనస్సుకు ప్రశాంతంగా కాలం జరుగుతుంది. అధికారులవల్ల అపకారం జరుగుతుందేమోనని సందేహం కలుగుతుంది. చివరకు ఫలితం అనుకూలంగా

ఉంటుంది. నరముల బలహీనతవల్ల మీ ఆరోగ్యంలో కొద్దిమార్పు రాగల అవకాశా లున్నవి. ఇంతకుముందు మీకు ఏవిధంగాను సంబంధంలేని పనులలో స్నేహితుల బలవంతంమీద ప్రవేశించవలసివస్తుంది. ముందు ముందు మీ హోదా పెరగగల అవకాశా లున్నవి. ప్రస్తుతం ఎవ్వరికీ ధనరూపమైన సహాయం చేయవలసిన బాధ్యతలు పైనవేసుకోవటం మంచిదికాదు. సేవకులతో గాని, తక్కువ అంతస్తులో ఉండే ఇతర వ్యక్తులతో గాని కలహాలు రాగలవు. 27,28 తేదులలో సంతోషవార్తలు, మీ ప్రయత్నాలలో సందేహాలు, త్రిప్పట.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

హృదయంలో కారణం తెలియనిబాధ, ప్రతిపనిలోను ముందు సందేహాలు వస్తూ ఉంటవి. అయితే చివరకు ఫలితంమాత్రం అనుకూలంగా ఉంటుంది. ఆదాయం మీరు ఊహించినంతగా పెరగకపోవచ్చు. వ్యవహార విషయాలలో జాగ్రత్తగా ఆలోచించి ప్రవేశించటం మంచిది. బంధువులవద్దనుంచి వచ్చేవార్తలుమీకు ఏవిధంగాను ఉపయోగించవు. ప్రయాణంచేయవలసివస్తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండకపోవటం వల్ల మనస్సుకు చికాకు, ధనవ్యయం కనిపిస్తవి, కొన్ని సమయాలలో మీరు ఇతరులకు చెప్పినమాటను జరుపలేకపోవటం వల్ల పశ్చాత్తాపపడవలసివస్తుంది. అనేక సందర్భాలలో ఇతరుల ప్రోత్సాహంఉంటే గాని కార్యరంగంలో ప్రవేశించలేకపోతారు. సుబ్రహ్మణ్యస్తోత్రపారాయణం చేసుకోవటంవల్ల క్షేమారోగ్యాలు, మనో బలం లభిస్తవి, 25,26 లలో సంఘంలో గౌరవం,అధికారులతో మైత్రి, శుభవార్తలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈవారం వ్యాపారవ్యవహారాలలో మీ ఆలోచనలు నిరాటంకంగా కొనసాగుతవి. బాహ్యవిషయాలలో ఆడంబరం పెరుగుతుంది. ఒకప్రక్కనుంచి మీ బాధ్యతలను తగ్గించుకొంటూ ఉంటే మరొకప్రక్క కార్యభారం పెరుగుతు ఉంటుంది. మానసికంగా చికాకులు తొలగిపోతవి. అనేకరకాలమనుష్యులతో సంప్రదింపులు జరుపుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుంటుంది. ధనవిషయంలో ఇపుడున్న చిక్కులు తొలగిపోయి క్రమక్రమంగా అనుకూలత ఏర్పడుతుంది. మిమ్మలనుగురించి ఇతరులు వ్యతిరేకప్రచారం చేస్తున్నసూచనలు తెలుస్తవి. అంతమాత్రంచేత ఆందోళన చెందవద్దు. మీధర్మాన్ని మీరు నిర్వంచుకుంటూ నిశ్చింతగా ఉండండి. ప్రయాణ సూచనలున్నవి. వారాంతంలో జీర్ణశక్తి లోపించటంవల్ల అనారోగ్యంచేస్తుంది • ఒకి రాబోతున్నట్లు కనుపించే మంచి అవకాశం అకస్మాత్తుగా తప్పిపోతుంది. 24, 25, 26 లలో వృత్తిలో శ్రమ, పైవారివల్ల ఆదరణ, శుభకార్యాలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా(

ఈవారం అన్నివిధాలా ప్రకాశవంతమైన సమయం, మీ శక్తిసామర్థ్యాలతో ఇంతవరకు మిమ్మలను వేధిస్తున్న చిక్కుసమస్యలను, సులభంగా పరిష్కరించుకోగలుగుతారు. ఆదాయం క్రమక్రమంగా పెరగగల అవకాశాలున్నవి. దేహశ్రమమాత్రం అధికంగా ఉంటుంది. ఇతరుల వ్యవహారాలలో బుద్ధికుశలతతో వ్యవహరించటంవల్ల పేరు ప్రతిష్ఠలు లభిస్తవి. తీర్థయాత్రలు, దైవ కార్యాలు మొదలయినవాటి నిమిత్తం ధన వ్యయం చేస్తారు. తలవని తలంపుగా కలహప్రసంగాలు రావటంవల్ల ఆందోళన చెందవలసివస్తుంది. కుటుంబంలో శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. మీరు శ్రమపడి సాధించి సిద్ధంగా ఉంచిన ఫలితాన్ని మీ స్నేహితులనిమిత్తం వదులుకోవలసివస్తుంది. పైకిమాత్రం పటాటోపంగా కనుపిస్తారు. గాని, అంతరంగంలో తీరని లోటు అందువల్ల మీరు స్వయంగా నిర్వహించవలసిన పనులలో అశ్రద్ధ కలుగుతవి. 26, 27, 28 లలో సంచారం, అభిప్రాయ భేదాలు, మిత్ర వియోగం.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

చాటున ఎలా ప్రవర్తించినా మిమ్మలను చూడగానే మీ విరోధులుకూడా ఆదరాభిమానాలతో మాట్లాడతారు. లోగడ మీ వల్ల సహాయంపొందిన మనుష్యులు విశ్వాసంతో సహాయంచేస్తారు. రాజకీయవ్యవహారాలలో సమయానుకూలంగా ప్రవర్తించి మీ హోదాను నిలబెట్టుకోగలుగుతారు. అయితే ఇతరులతో పోటీకి ఆగటం శ్రమకరంగా తోస్తుంది. కుటుంబంలో స్వల్పంగా కలతలు వచ్చి తగ్గిపోతవి. అధికశ్రమవల్ల మీ ఆరోగ్యం కొంతవరకు చెడే అవకాశాలున్నవి. నిద్రాభంగం, ఆహారమునందు అయిష్టత పైత్య సంబంధమైన బాధలు కనుపించవచ్చు. ఆహార విహారాలలో తగు జాగ్రత్తగా ఉండటం అవసరం. వారాంతంలో మీ మంచితనాన్ని అసమర్థతగా భావించి మీ మీద పెత్తనం చెలాయించటానికి ప్రయత్నించే మనుష్యు లుంటారు. జాగ్రత్త. వ్యాపారాది వృత్తులలో అభివృద్ధికరంగా ఉంటుంది. క్రొత్త మనుష్యుల పరిచయం. వారివల్ల ధనలాభం ఉంటవి. 25, 26 తేదులలో వినోద కాలక్షేపం, ఇతరుల ప్రోత్సాహంతో కార్యసిద్ధి.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం,
పూ. భాద్ర 1, 2, 3 పా)

మీకు అన్నివిధాలా ఉత్సాహం కలిగించి మిమ్మలను ఉన్నతస్థితికి తీసుకుని రాగల మిత్రవర్గం లభిస్తుంది. బంధువుల మూలంగా తగినంత సహాయం లభిస్తుంది. మీ మాటలు మొదట్లో కఠినంగా కనుపించటంవల్ల కొంత మంది ప్రతికూలంగా ఉంటారు. కాని నిదానంగా యధార్థం తెలుసుకున్న తరువాత మీతో స్నేహభావంతో ప్రవర్తిస్తారు. ఆప్త మిత్రుల ఎడబాటు కలుగవచ్చు. వ్యవహార రంగంలో మీకు అనుకూలమైన కాలం. వృత్తిలో గౌరవం, పలుకుబడి లభిస్తవి. సాధు సత్పురుషుల సాంగత్యం లభిస్తుంది. లోగడ ఎంతప్రయత్నించినా జరుగకపోవటంవల్ల విసుగుదలతో ఊరుకున్నటువంటి పనులు ఈ సమయంలో అనుకూలంగా జరుగుతవి. పెద్దమొత్తాలు ధనలాభం ఉంటుంది. వారాంతంలో పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. ఇండ్లు భూములు మొదలయినవి కొనే ప్రయత్నాలకు అనుకూలమైన కాలం. మీరు మీ బంధుమిత్రులకు వ్రాసే ఉత్తరాలలో అవతలివారి మనస్సుకు బాధ కలుగకుండా చూచుకోండి. 25, 26 లలో మనస్సులో విచారం, పనులయందు అశ్రద్ధ.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

గౌరవం కోసం ప్రాకులాడుతు శ్రమను, నిష్ఠురాలను భరించుకుంటూ ముందుకు పోవలసిన సమయం. ఇతరుల నిమిత్తం ఎంత ఒద్దిగా పనిచేసినా ఎదటివారు ఆ విశ్వాసాన్ని చూపకపోవటం వల్ల అశాంతి కలుగుతుంది. ప్రస్తుతం మీ చిక్కులను ఇతరులకు చెప్పటానికికూడా అవకాశం లభించదు. ఆదాయంమాట ఎలా ఉన్నా విశ్రాంతిలేని కార్యక్రమాలు, సంఘ కార్యాలు మిమ్మలను చుట్టుకుంటు ఉంటవి. ఆరోగ్యం మాత్రం కొంత లోపిస్తుంది. కాని అందువల్ల పనులకు ఆటంకాలు కలుగవు. బంధువుల రాకపోకలు అధికంగా ఉంటవి. వృత్తికి సంబంధించిన దూరపు ప్రయాణాలు చేయవలసిన అవసరం కలుగుతుంది. అధికారులతో విరోధం రాకుండా చూచుకోండి. వారాంతంలో శుభవార్తలు తెలుస్తవి. ఇతరులవద్దనుంచి రావలసినధనం వస్తుంది. డబ్బు సంబంధమైన లెక్కలు, వ్యవహార పత్రాలు వ్రాయటం మొదలయిన సందర్భాలలో పొరపాట్లు వస్తవి. 27, 28, 29 లలో చికాకు, వృధా ఖర్చులు. ★

★ త్యాగం ★

(36 వ పేజీ తరువాయి)

మా పరిస్థితులు కనుగొంటూ కఠినంగా ప్రవర్తించకండి. మేము కూడా మీ లాంటి మానవులమే.

జగ్గ : కరుణా లేదు. గిరుణా లేదు. అమీను గారూ! వీళ్ళను బైటకు నెట్టి ఇంటికి తాళం వేయించండి.

గోపా : (జగయ్య కంఠస్వరం విని కోపోద్రిక్తుడై కండ్లు రక్తంతో నిండి పళ్లు పటపటా కొరుకుతూ బలవంతగా లేచి) ఓరీ ద్రోహీ! నిలువునా నీ గొంతునులిమి చంపినా పాపంలేదు! పాపాత్ముడా! (శక్తినంతా చేతుల్లో ప్రవేశపెట్టి జగ్గయ్యమీదికురుకుతూ) వందరూపాయల బాకీని పదివందలుగామార్చి మాలాంటి బీదలరక్తాన్ని పీల్చుక్రాగుతావా, రాక్షసుడా!

జగ్గ : (వికటంగా నవ్వుతాడు.)

కమ:(పెద్దగా)నాన్నా! హైరాణపడకు. దేవుడున్నాడు. సత్యమే జయిస్తుంది. ఎవరి పాపఫలం వారు ఏనాటికైనా అనుభవించక తప్పదు నాన్నా! (తండ్రిని ఆపబోతుంది.)

గోపా : వదులమ్మా వదులు వీడి పేగులు తీస్తాను. (ఆగకుండా జగ్గయ్యపైకి పోతాడు. జగ్గయ్య అతన్ని బలంగా నెట్టివేస్తాడు. గోపాలం తూలుతూ కూతురు వేపు పోబోయి, హఠాత్తుగా కేక వేసికిందపడిపోతాడు.)

కమ : (పెద్దగా ఏడుస్తూ) నాన్నా! నాన్నా (ఇటూ అటూ కదలించి గుండె మీద చేయి వేసి చూస్తుంది. నాన్నా అని పెద్దకేక వేసి ఏడుస్తూ తండ్రి గుండెమీద కూలిపోతుంది అంతలోనే తిరిగిలేచి జగ్గయ్య వేపు కోపంగాచూసి) జగ్గయ్యా! ఇంతటితో నీ మనస్సు తృప్తిపడిందా? మా నాన్నగారి వంతకముచేసి నీఋణంసరిపుచ్చుకొన్నావా? రాక్షసుడా! నీవిలా ఎంతమంది పొట్టలో పెట్టుకుంటావు? (తిరిగి నాన్నా! అంటూ తండ్రిపైబడి ఏడుస్తూ వుంటుంది,)

జగ్గయ్య : నోర్ముయ్! (అమీనతో) అమీనుగారూ! త్వరగా జపు కానివ్వండి!

అమీ: అరే సున్నా! అలా స్తంభం లాగా నిల్చున్నావేం? వెళ్లి సామానులన్నీ ఒక చోట చేర్చు.

సున్న : చిత్తం చిత్తం. (నమస్కరించి సామానులన్నీ ఒకచోట చేరుస్తాడు.)

కమ : (దేవుని ఫోటో వద్దకు వెళ్లి) భగవాన్! భగవాన్! నీ ప్రపంచంలో న్యాయ పరిపాలన ఇదేనా? ప్రభూ! రాత్రింబవళ్ళు నీ ఆరాధన చేసి పూజించినంగులకు ఇదియేనా ప్రతిఫలం? ప్రభూ! పవిత్రుడవు దయామయుడవు. నీవు నిర్మించిన మానవులు ఎంత నీచమైన కార్యం చేస్తున్నారో చూడు! చూస్తూ నీవిలా మౌనంగా వున్నావేం ప్రభూ! నీలోనిశక్తంతా ఏమయింది? ఎక్కడికిపోయింది? నీవు నిర్బలుడవా? అన్యాయానికి అడ్డు తిరుగలేవా? ప్రభూ! ప్రభూ!

అమీ : ఏమయ్యా జగ్గయ్యగారూ! ఈ శవం సంగతో?

జగ్గ : మీరేం భయపడకండి. అది నేను చూచుకుంటాను. (డబ్బుఉన్నట్టు వేళ్లు మీటుతు) ఇది మనదగ్గర వుందంటే చాలు అన్నిపనులూ నెరవేరుతాయి. ఇందండి కాస్త మీవద్ద వుంచుకోండి. శ్రీరామరక్ష.

అమీ : ఆల్ రైటు...ఒరేయ్ సున్నా! ఈ శవం సంగతి తర్వాత ఆలోచిద్దాం. ముందామెను బైటికి నెట్టి ఇంటికి తాళం వెయ్.

సున్న : చిత్తం సార్! (కమలవద్దకెళ్లి) పదమ్మా బైటకు తర్వాత మొక్కుకుందువు గాని. (దేవుని ఫోటో, కమల చీర, రవిక, దండాన వుంచగా తీసి కమలకివ్వబోతాడు)

అమీ : (సున్నవైపు చూసి అవి వద్దూ అన్నట్లు సైగచేస్తాడు)

సున్న : (బాధ అణచుకుంటునే వణుకుతూ పటాన్ని, గుడ్డలను తెచ్చి మిగతా సామాను కుప్పబోసినచోట పడేస్తాడు.)

కమ : ఓరీ! పాపాత్ముడా! నీ హృదయమెంతపాషాణమైనది. నీవు మానవుడవు కావు, కలియుగ రాక్షసుడవు.

జగ్గ : కమలా! ఇకనైనా నవ్వు కాస్త ఆలోచించి మాట్లాడు. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. నీకిప్పుడెవరు దిక్కు? నా మాట విని నా వెంటరా. నిన్ను దేవతగా భావిస్తాను. మీ నాన్న చనిపోయాడని వ్యాకులపడకు. ఎన్నటికైనా చావు తప్పదు. అయినా ఆయన బ్రతికివుండి నిన్నేం సుఖపెట్టాడులే.

(రా)సభవిషయం

ఒక పార్టీ సభలో అధిపతి లేచి తన చెప్పినమాట వినని సభికులు 'ఉత్తగాడిదల్లా ఉన్నా ర'న్నాడు.

సభలో ఒకతనులేచి 'ఎవరి వాళ్ళ సంగతి వాళ్ళకు తెలీడం సహజం' అని జవాబిచ్చాడు.

కమ : ఛీ! నీచుడా! నోరుముయ్! నా తండ్రినిచంపి నన్ను చెరపట్టాలని చూచావు! కానీ నా ప్రాణాలు పోయినా నేను ధర్మం తప్పను.

అమీ : ముందు బైటికెళ్లమ్మా! తర్వాత నీఏడుపు ఏడుదువుగాని.

(గోవిందంగారు వస్తాడు).

జగ్గయ్యను, సున్నను, అమీనును చూచి హఠాత్తుగా ఆగిపోతాడు.

కమ : (గోవిందును చూచి దుఃఖంతో చిన్నాన్నా!

గోవిం : (దగ్గరకు తీసుకుంటూ) ఏం కమలా! అరె! ఇదేమిటి అన్నయ్య ఇలా పడిపోయాడేమిటి?

కమ : (మీదపడి యేడుస్తూ) అడుగో! కాలయముడు! తన ఋణంకోసం (జగ్గయ్యను చూపుతూ) నాన్నను పొట్టనెట్టుకున్నాడు. అంతటితో ఆకలి చల్లారక వంద రూపాయల బాకీ పదివందలుగా మార్చి ఇల్లు జప్తుచేయిస్తున్నాడు. ఇంకా నన్ను పరాభవింప...(గోవిందు అన్న పైబడి కడుపు పగిలిపోయేటట్లు ఏడుస్తాడు:)

కమల : (తండ్రి పైబడి యేడుస్తూ) నాన్నా! చిన్నాన్న వచ్చాడు. ఒకసారి మాట్లాడునాన్నా! ఒకసారి చూడునాన్నా!

గోవిం : అన్నయ్యా! నీవు ప్రతివ్యక్తిపై విశ్వాసముంచి ప్రతివారూ నావారే నన్నావు. నీవారే నిన్ను భక్షించి కూర్చున్నారన్నయ్యా! ఏది? ఈ లోకంలో న్యాయం? ధర్మంవుందా? ధనమదాంధులై మానవత్వాన్ని మరచి పశువుల్లా ప్రవర్తించే నీచులకు న్యాయధర్మాలెక్కడివి? (లేస్తూ జగ్గయ్యతో) జగ్గయ్యా! అన్నయ్యను మ్రింగి నీ ఆకలి తీర్చుకన్నావా? ఓరీ! రాక్షసుడా! ఇదిగో నీడబ్బు తీసికెళ్లి సుఖపడు. పశువా!

జగ్గ : (ఉద్రేకంతో) నీకూ మతిపోయిందా? గోవిందం! మా మధ్యలో కెందుకు వస్తున్నావు? నీకేం సంబంధముంది? నే నెవ్వరినో ఎరుగుదువా?

గోవిం : ఎరుగకేం? బాగా ఎరుగుదును. నీవి బీదలకు చేసిన అన్యాయం, ఈ ఘోర నేరం అప్పుడే మరుపుకు వస్తుందా? సాక్షాత్తుగా కనులకు కనపడుతూనే వుంది. గోపాలంగారిహత్య అమ్మాయి ఆవేదన-చేతులో అబద్ధపు జప్తునామా!

జగ్గ : అతన్ని చంపిందినేనా? వ్యాధిగ్రస్తుడైన సంగతి నీకు తెలియదా?

గోవిం : తెలియకేం లోభి! అది కూడా నీవల్ల వచ్చిపడ్డ అరిష్టమే. తక్షణం వెళ్లిపో ఇక్కడినుండి. పో! (సింహంలా గర్జించుతూ పైకి దూకబోవును)

జగ్గ :
అమీ : } (అదిరిపడి వణుకుతూ డబ్బు తీసికొని వెళ్లిపోతారు)
సున్న :

త్యాగం

3 వ రంగం

[స్థలం: సూర్యాపేట; సమయం: ఉదయం 9 గం॥ గోవిందరావుగారి ఇల్లు. ఒక బల్ల, మూడు కుర్చీలు, వుంటాయి. ఒక కుర్చీలో గోవిందరావు కూర్చుని పత్రిక చదువుతూ వుంటాడు పురుషోత్తం—ప్రభాకరం వస్తారు. చేతుల్లో మిఠాయిపొట్లం వుంటుంది]

పురు:
ప్రభా: } నమస్కారమండీ మామగారూ!

గోవిం: (పత్రిక ప్రక్కకు తీస్తూ) ఎవరూ?...అరె నువ్వట్రా పురుషోత్తం! పట్నంనుండి ఎప్పుడొచ్చావు? రా నాయనా! కూర్చో-

పురు:
ప్రభా: } (కూర్చుంటారు.)

గోవిం. అంతా క్షేమమేనా?

పురు: తమ దయవల్ల ఇంతవరకూ క్షేమంగానే వున్నాం మామగారూ.

గోవిం: ఆఁ! మానవుడి దేముందిలే నాయనా! అంతా పరమాత్ముని దయగాని. (ప్రభాకరాన్ని చూచి) ఈ అబ్బాయి ఎవరూ పురుషోత్తం?

పురు: అదేవిటే మామగారూ! మీ రెరుగరా? మా తమ్ముడు ప్రభాకరం.

గోవిం: (ఆశ్చర్యంగా) అరరే! సుశీలమ్మ కొడుకా? ఎంతలోనే ఎంత పెద్దవాడయ్యావు! పాపం తల్లి చనిపోయినప్పుడు నాలుగేండ్ల పిల్లవాడు. దిక్కు మొక్కు లేని పిల్లవాణ్ని దగ్గరకుతీసి, ఇంత పెద్దవాణ్ని చేసినందుకు మీ తలిదండ్రులకు మొక్కాలిరా పురుషోత్తం. సరేగాని మీ పరీక్ష ఫలితాలు తెలిసాయా?

ప్రభా: మామయ్యా! అన్నయ్య బి. ఏ. పరీక్షలో ఫస్టు క్లాసులో ప్యాసయ్యాడు.

పురు: మామయ్యా! ప్రభాకరు ఇంటరు పరీక్షలో ఫస్టుగా ప్యాసయ్యాడు.

గోవిం: (పట్టరాని సంతోషంతో) కళ్యాణమస్తు. అసలు ఈ రోజు నే లేచిన ఘడియే మంచిది. అందుకే ఇంత సంతోషమైన వార్త విన్నాను. అమ్మా! కమలా! ఏం చేస్తున్నావు? ఇక్కడెవరొచ్చారో చూచావా? త్వరగా కాస్తటీ పట్టుకురా.

కమ: (తెరలో) ఇప్పుడే తెస్తున్నా. ఎవరైనా చుట్టాలు వచ్చారా? (ప్రవేశించి పురుషోత్తమును చూచి సంతోషంతో) ఓహో! బావగారా! ఎప్పుడో పట్నంనుండి టపీమని వూడిపడ్డారే? (టీలు అందించును)

పురు: రాత్రి పదిన్నర బండికి ఇదిగో నీకు ప్రజంటేషన్.

కమ: ఏవరి పెళ్లి సందర్భంలో?

ప్రభా: మీ పెళ్లి సంబంధంలోనే. అన్నయ్య బి. ఏ పరీక్షలో ఫస్టుగా ప్యాసయ్యాడు తెలుసా?

కమ: (సిగ్గుతో) చాలే వూరుకో. ఈ బిస్కట్టు చప్పరిస్తూ. (బిస్కెట్ ఇస్తుంది)

పురు:
గోవిం: } (నవ్వుకుంటారు)

కమ: తీసుకోండి చిన్నాన్నా. పురుషోత్తంగారి ప్రసాదం...మీరు కూడా స్వీకరించండి (పురుషోత్తంకు ఇస్తుంది)

గోవిం: కమలా! నీ వెళ్లి వంట తయారు చెయ్యమ్మా. అబ్బాయిలకు ఆకలేస్తూ వుండాలి.

పురు: వద్దండీ మామగారూ! మా యింటికెళ్లి భోంచేస్తాం.

కమ: అదంతా అనవసరం. మీ రీపూటకిక్కడే భోంచేసి తీరాలి (వెళ్లిపోతుంది)

ప్రభా: వదినగారూ; టీ త్రాగించారు గాని పాటెప్పుడు వినిపిస్తారు?

కమ: (నవ్వుతూ), ఇప్పుడే వినిపిస్తానండీ మరిదిగారూ (లోపలకు వెళ్తుంది)

గోవిం: అల్లుడు మాత్రం అసాధ్యుడుగానే వున్నాడు. కొత్త చిలిపి పిల్లనే అంట గట్టాలిరా పురుషోత్తం!

కమ: (తాంబూలం తెస్తూ) అలా అంటగట్టకపోతే అమాయకురాల్ని బ్రతుకనిస్తాడా. ముక్కుపట్టి మూడు చెర్ల నీళ్లు త్రాగిస్తాడు మహానుభావుడు (అందరికి తాంబూలా లందిస్తుంది. (అందరు నవ్వుతారు)

పురు: మామగారూ! ఇంక వెళ్ళొస్తామండీ (లేవబోతాడు)

గోవిం: వెళ్దురుగానిలే బాబూ భోంచేసి, అంత వేగిరమైన పను లేమున్నాయ్? మానవునికి విశ్రాంతి కూడా చాలా ముఖ్యం ...అన్నట్లు అసలు విషయమే మాట్లాడలేదు. నాయనా! కమల తలిదండ్రులు లేని పిల్లయని నీకు తెలుసు. ఆమె శాంతిస్వభావము నీ వెరుగంది కాదు. అదీ గాక కాస్తో కూస్తో చదువుకుంది. మీ ఇద్దరికీ మంచి ఈడు జోడుగా వుంటుంది. మీ పెళ్లయిందంటే నా కపరిమితానందం కలుగుతుంది. మరి నీ వేమంటావ్?

పురు: నే నేమంటానండీ మామగారూ! ఉద్యోగానికి అర్జీపెట్టాను. ఉద్యోగం దొరికి పరిస్థితులు కుదుటపడడం తర్వాత పెళ్ళి విషయం ఆలోచిద్దాం. ప్రస్తుతం ఇప్పుడు చేతిలో చిల్లిగవ్వకూడా లేదుగదా!

గోవిం: ఆ ఆలోచన నీ కెందుకులే. అన్ని వ్యవహారాలు నేనే చక్కబెట్టుకుంటాను. మరేమంటావ్? చెప్పు.

పురు: (తలవంచుకుని) మామగారూ! ఎప్పుడైనా మీ మాట కాదన్నానా?

గోవిం: అని నే నన్నానా? (సంతోషంతో) నీమీద నాకెంతో విశ్వాసం వుంది. అమ్మా! కమలా! (కండువా. కర్ర తీసుకుని కళ్ళద్దాలు సర్దుకుంటూ) వంట అయేటప్పటికి నేను రాకపోతే అబ్బాయిలకు భోజనాలు వడ్డించు. నే నిప్పుడే వచ్చేస్తాలే. అలా పురోహితునివద్ద కెళ్ళొస్తాను. ★

(ఇంకా వుంది)

★ ఉపకార సమాప్తి ★

(31 - వ పేజీ తరువాయి)

"అలా నీలు తీకొయ్యొద్దా బాబాయ్ ఇవ్వేదా పీసా వస్తుందిగా" అన్నాను. "నష్టమేమీ లేదురా. విశేషంలాంటి పీసా. మనింట్లో దీన్ని వాడేవాళ్ళు లేరావిమిటి?" అన్నాడు ఎంతో ధీమాతో.

ఓ పొడుగుపాటి వ్యక్తి పత్నీ సమేతంగా విచ్చేశాడు. బాబాయి అతి వినయ విధేయతలతో లేచినిల్చుని "ఏం కావాలండీ" అన్నాడు. ఆమె "యీరకం గాజులున్నాయండీ" అంటూ బ్యాగ్ లోంచి ఓ గాజు తీసి చూపింది. బాబాయి వెతకడం ప్రారంభించాడు ఏమీ లాభంలేకపోయింది. అలాంటి రకం లేదు గాబోలు! ఓ పది నిమిషాల తర్వాత విరామంతో పైకిలేచాడు. చెమటతో చొక్కా తడిసిపోయింది. ఆసమయంలో బాబాయి ముఖం చూడగానే అప్రయత్నంగా నా దృష్టి ప్రక్క అలమారులోని చిట్టాముదం సీసాలపైకి పోయింది!

"అవి లేవండి చూడండి,..ఇల తిన్నగా వెడితే 'కన్నగన్ హాలు' అని వుంది. అక్కడ బహుశా దొరకవచ్చు. వాళ్ళ వద్ద అన్ని రకాలూ వుంటాయి లెండి" అని వాళ్ళకు దారికి షాపునుగురించిన సకల వివరాలు యిచ్చాడు.

బాబాయి అమాయకత్వానికి లోలు వాళ్ళు నవ్వుకుంటూ వెళ్ళిపోయారు, లేకంటే వ్యాపారస్తుడన్న తర్వాత వున్న వాటినే ఎలాగో వచ్చిన వారికి నచ్చచెప్పి అమ్మి సంపురాలే గాని మరోషాపును సూచించి ప్రచారం చెయ్యడు,

"విఫలది కొంతెంగూడా గాలిరాదురా యీకొట్టోకి ఓ టేబుల్ ఫ్యానైనా కొనాలి" అన్నాడు చెమటలు కారే తన శరీరాన్ని జాలిగా చూస్తూ.

"కొంటావు బాబాయ్ ఒక్క టేబుల్ ఫ్యానేనా ఫియట్ కారు మాత్రం కొనవూ యిలాగే వ్యాపారం చేస్తుంటే. ఈరోజున కనీసం నాలుగు రూపాయలకైనా అమ్మకం జరిగిందా?"

అబ్బాయ్. కారంటే జ్ఞాపకం వచ్చింది. ఈ మధ్య పూజోళ్ళ మనింటి ప్రహరీ మళ్ళీ కట్టించాను. గేటు బాగా వెడల్పుగా కారు పట్టేందుకు వీలుగా పెట్టించాను. కాని మామయ్యావున్నాడే..."

బాబాయికో మామయ్యవున్నాడు. ఆయన తన తదనంతరం నలుగురు కూతుళ్ళకూ తలా ఓ రెండెకరాలు చెందేట్టు వ్రాస్తానన్నాట్ట. ముసలాడు చచ్చిన మరుక్షణం లో తన భార్యకు చెందవలసిన భూమిని విక్రయించి ఆ డబ్బుతో కారు కొనేయాలని ఈయన ప్లాను!

మామయ్య చావనూ లేదు, భూమి అమ్మనూ లేదు, పైకం రానూ లేదు—కాని బాబాయి గేటును మాత్రం వెడల్పు చేయించి వూరుకున్నాడు. ప్రతిరోజూ తపాల బంట్రోతు నాలుగు మూలలా నల్లసిరా వేయబడ్డ కార్డు ఎప్పుడు తెస్తాడా—అని ఎదురు చూస్తూ కూర్చోటం అలవాటయిపోయింది ఈయనకి! ఇల్లూ, భార్యా, సంసారం అంటే ఏ మాత్రం పట్టించుకోని బాబాయికి ఎన్నికల్లో ఏ పార్టీవాడైనా 'మరి కాస్త సాయం చేయండీ' అని ఓ కార్డుముక్క వ్రాస్తే, యిక ఇరవై నాలుగు గంటలూ అదే ధ్యాసలో పడి సర్వం మరచిపోగలడు. రాజకీయాలు మాట్లాడుతూ నిద్రాహారాలనే విస్మరించగల శక్తి గలవాడు బాబాయి!

ఉన్నట్టుండి బాబాయికొట్టు ఓవారం మూతబడింది. ఇంట్లో విచారిస్తే మద్రాసు వెళ్ళాడన్నారు. వారంరోజుల తర్వాత బాబాయి దారిలో కనిపించి మద్రాసు విశేషాలు చెబుతూ అంగడివైపు నడిచారు. "ఏం వ్యాపారాలురా' మద్రాసుకు నాకి వారానికి నూరురూపాయలు ఖర్చయినయి. కాని నేను కొనుగోలుచేసింది తొంబయి రూపాయలగాజులుమాత్రమే! - రాత్రివచ్చి అంగడిలోనే గాజుల పెట్టెలన్నీ పెట్టి యింటికెళ్లాను" - అంటూ తలుపు తెరిచాడు. లోపల ప్రవేశించగానే కళ్లబడిన ఆదృశ్యం చూచి నాతల తిరిగిపోయింది. ఒకదానిపై ఒకటిగా పెట్టబడినగాజుల పెట్టెల్ని ఏమూషికరాజమో వచ్చి పరామర్శించి వుంటుంది. పెట్టెలు క్రిందపొర్లి గాజుల్లో సగానికిపైగా పగిలిపోయాయి.

బాబాయి గట్టిగా నవ్వి హుషారుగా అన్నాడు.

"ఈడిసన్గా వాడు వట్టి అప్రయోజకుడు! ఏవేవో కనిపెట్టాడు - కాని ఎలుకల పుట్టుక నిరోధించేవుపాయం కనిపెట్టలేక పోయాడురా! ఈ గాజులున్నయ్యే - ఇవి ఎన్ని పగిలినా పరవాలేదు. వుండేవాటి నమ్ముకుంటే చాలు లాభం!"

తర్వాత రెండురోజులు జ్వరంవచ్చి. అంగడివైపువెళ్ల లేకపోయాను. మూడోనాటి సాయంత్రం అలా వెళ్ళాను. రోడ్డుమలుపు తిరగ్గానే కనుపిస్తుంది కొట్లోని అందాల షోకేసు. కాని ఆనాడు అది కనుపించలేదు. ఆతురతగా "ఏమైంది బాబాయ్ షోకేసు" అన్నాను.

"లోపలుందిరా. అదిచేసినవాడు నన్ను మోసంచేశాడ్రా" అన్నాడు.

"ఏం జరిగిందో చెప్పు" అన్నాను.

"ఆ సుందరంగాడు నిన్న ఏదో మాటల్లో యీ షోకేసుపైన అద్దం గట్టిది కాదన్నాడు' చేతనైతే ఒకేసుద్దులో దాన్ని బద్దలుచెయ్- యిదు రూపాయలిస్తానని పందెంకేశాను. కోపంతో అంతే! ఒకేసుద్దుతో అద్దం బ్రద్దలయింది. అడినమాట తప్పటం మన యింటా వంటా లేదుగా! ఐదురూపాయలూ విసిరి పారేశాను" అన్నాడు సత్య హరిశ్చంద్రుని పేరు తనే నిలబెట్టిన వాడిలా.

"నీ వ్యాపారం బాగా సేవుంది బాబాయ్! మూడువందల రూపాయల షోకేసు ముక్కలయింది గాక మళ్ళీ అయిదురూపాయలిచ్చి సత్కరించావా ఆ పీడకుణ్ణి! అసలు నువ్వింత వరకూ కొట్టు బాడుగైనా సంపాయించావా?" నిలదీసి అడిగాను.

"లేదమకో! వ్యాపారం లాభంకోసం చేస్తున్నా ననుకుంటున్నావట్రా - ఏదో ఆత్మ సంతృప్తిగానీ! అసలు దీనివల్ల భూలోక వ్యవహారా లల్లాగే నిలిచిపోయాయి. మళ్ళీ పంచాయితీ బోర్డు ఎన్నికలొస్తున్నాయి గూడా" అన్నాడు ఏదో ఆలోచిస్తూ.


ఆ తర్వాత ఏదో ఇంటర్వ్యూకోసం హైదరాబాదు వెళ్ళి పదిరోజుల తర్వాత వచ్చాను. వచ్చీరావడం నేరుగా అంగడికే వెళ్లాను. తలుపు బార్లా తెరిచివుంది యుద్ధం ముగిసినతర్వాత యుద్ధభూమిలా వుంది లోపల! ప్రక్క టెయిలర్ని "బాబాయ్ ఫ్యాన్సీస్టోర్ ఏమయింది?" అని అడిగాను.


"ఆయన కెంపుకొండీ వ్యాపారం ఎత్తేశాడు. ఈరోజే వూరెళ్తారని గూడా చెప్పాడు" టెయిలర్.


బాబాయి వాళ్ళయింటికి వడిగా వెళ్ళాను. రెండు మూడు బుట్టలు అక్కడ వున్నాయి. ఇంటిముందు కూలీలు బండ్లలోకి సామాను చేరవేస్తున్నారు. అందరూ ప్రయాణానికి సిద్ధంగా వున్నారు. నన్ను చూడగానే బాబాయి "సమయానికి వచ్చావురా—వ్యాపారం మానేశాను. అయినా మనలాంటివాళ్ళు వ్యాపారం చెయ్యలేరురా! ఆ అలమార్లు అవీ కొట్టుయజమానికిచ్చి బాడుగలోకి చెల్లువేసుకున్నాను" అంటూ 'ఏ కేస్ అట్టపెట్టె తెరిచి మనవాడికి నాలుగు సబ్బులూ, రెండు హేరాయిల్ సీసాలూ యివ్వు" అని కేకేశాడు భార్యని.


వెనకాల బుట్టలో తన భారీకాయాన్ని చేరవేస్తూ "ఇక మూడేళ్ళపాటు మాయింటికి సబ్బులూ, హేరాయిల్లూ కొనవలసిన అవసరంలేదురా" అన్నాడు. వడిగా అల్లంత దూరాన పరుగెత్తే బుట్టలోంచి బాబాయి నన్ను చూచి యికిలించిన పలకాలు త్రిడైమెన్షన్ చిత్రంలోలా కనిపించాయి. బాబాయి యీ సరికొత్త అవతార చిహ్నంగా నా వద్ద నిలిచిపోయిన సబ్బుబిళ్లలు, హైరాయిల్ సీసాలు "యిన్నాళ్లకు తమకు బంధవిముక్తి కలిగిందిగదా!" అన్న సంతోషాన్ని అణచుకోలేక గాబోలు తమ వాసనల్ని నా ముక్కుపుటాల దాకా గుప్పుమంటూ విరజిమ్మాయి!! ★

వనితాలోకం











ఊలుతో చేతిసంచి

నాగరత్నం రామకృష్ణ

పది పదిహేను రూపాయలు పెడితే మంచి హాండ్ బాగ్ కొనుక్కోవచ్చు. మీ ఇష్టం వచ్చిన రకం దొరుకుతుంది. కాని, మీరు ఇష్టపడి మీ అంతట మీరే తయారు చేసుకుంటే, ఆ తృప్తి వేరు, ఆ సంతోషం వేరూను. కేవలం ఈ సంతోషం కోసం మీకు తీరిక లేకపోతే పనిమనిషి కూర్చుని తయారు చేసుకోవచ్చు; వసాట్లో లేకపోతే తీరు బాటుగా చేసుకోవచ్చు. ఇక్కడ నేను ఒక రకం ఊలు హాండ్ బాగ్ చేసే పద్ధతి ఇస్తున్నాను. మీరు శ్రద్ధపెట్టి తయారుచేస్తే మీ స్నేహితురాళ్లంతా మెచ్చుకుంటారు.

దీనికి ఒక కర్రచట్రం కావాలి. నిడివి 16 అంగుళాలు, వెడల్పు 9 అంగుళాలూ ఉండాలి. చట్రంలో బద్దీ ఒక అంగుళం మందంగా ఉండాలి. బాగా చేతనైతేతప్ప మీరు చేయవద్దు. ఎందుకంటే సంచి మంచి హద్దులు దీనిమీద ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఇది చాలా బలంగా దృఢంగా ఉండాలి. మూలలు గట్టిగా బిగించి వుండాలి. తరవాత ఊలు పట్టీలను బిగించినపుడు ఇది విరిగిపోకుండా తట్టుకోవాలన్నమాట. ఈ చట్రంపైన బద్దీ పొడుగునా సరిగ్గా అంగుళానికి ఒక మేకు చొప్పున వరసగా నిలువున 16 మేకులూ, అడ్డాన 7 మేకులూ కొట్టాలి. మొత్తం 46 మేకులన్నమాట. ఇది బలంగా, కొత్త బలంగా ఒకటిన్నర అంగుళం అయినా పొడుగ్గా వుండాలి. చట్రంలోకి అరంగుళం మేర దింపి, ఒక అంగుళం పైకి ఉండేలా చూసుకోవాలి. సంచి అంతా దీని బలంమీద నిలవాలి. కాబట్టి ఈ మేకులను వంకర లేకుండా కొలతప్రకారం వరసగా కొట్టాలి. ఇది చాలా ముఖ్యం. ఇందుకోసం ఈ చట్రం శేకుబడలతో చేయించడం మంచిది. అలా అయితే ఒక్క చట్రం నాలుగయిదు సంచీలు అల్లడానికి అవుతుంది. తరవాత మేకులు వదులు అయి పట్టు వదిలిపోతుంది.

ఇక అల్లడం: ఊలును తీసుకొని ఒక మూల మేకుదగ్గర ఆరంభించి ఒక్కొక్కదానికీ చుట్టుకుంటూ ఈ చివరనించి ఆ చివరదాకా వెళ్లాలి. అంటే ఒక్కొక్క మేకుచుట్టూ నాలుగు పొరలు పోసినట్టవుతుందన్నమాట. ఈ పుటలో పై ఫోటో చూడండి.) ఇలా అడ్డంగా ఇట్నించి ఆ చివరవరకూ వెళ్లాక, పోసిన వరసలు గట్టిగా బిగలాగి, ఆపైన నిలువునా ఉన్న మేకులు చుట్టూరా పోసుకుంటూ రావాలి. అదీ పై ప్రకారమే మేకుకు నాలుగు పొరలు పడాలి. (రెండవ ఫోటో చూడండి.) ఇంతవరకూ ఒక రంగు ఊలు వాడాలి. తరవాత ఇంకో రంగు ఊలు తీసుకొని, దాన్ని ఇందాకటిలాగే మొదట ఆరంభించిన మేకుదగ్గర నుంచి నాలుగేసి పొరలూ పోసుకుంటూ అడ్డంగానూ నిలువుగానూ వేసుకురావాలి. అలాగే మరోరంగు ఊలుతో మూడో వరస పొయ్యాలి. మొత్తం మూడురంగులన్నమాట. మీ అభిరుచినిబట్టి రంగులు ఏరుకోవచ్చు. ఒక్కొక్క రంగు పూర్తి అయినపుడు పోసిన పొరలను చక్కగా గట్టిగా బిగలాగి ముడివేయాలి.

అడ్డమూ నిలువూ పూర్తి అయ్యాయి కాబట్టి ఈసారి ఐమూలలగా ఊలు చుట్టుకు పోవాలి. దీనికి వేరే రంగు ఊలు వుంటే, ఆనక కత్తిరించినపుడు రంగురంగుల కుచ్చులు వచ్చి కంటికి నదరుగా ఉంటుంది. ఇలా నాలుగు పొరలూ అయినమీదట, తిరిగి ఎదురు పక్కనించి మళ్ళీ ఐమూలలగా చుట్టుకుంటూ రావాలి. (మూడవ ఫోటో చూడండి). ఇప్పటికి మొత్తం ఎనిమిదిపొరల వల తయారైందన్నమాట.

ఇప్పుడు జాయింట్లన్నిటినీ ముడులువేసి బిగగట్టాలి. అడ్డంగా నిలువుగా ఐమూలగా వచ్చే ఊలు దారాలు అన్నీ కలుసుకునే ఒక్కొక్క జాయింటునీ సాధ్యమైనంతగట్టిగా బిగుతుగా ముడివెయ్యాలి. ఇందుకు ఇద్దరు కలిసి పూనుకోవడం మంచిది. ఈ ముడి ఎంత గట్టిగా ఉంటే సంచి అంత బింకంగా కుదురుతుంది మరి.

ముడివేసే పద్ధతి: ఊలు ఒక్కొక్క జాయింటు దగ్గర ఎనిమిది పొరలుంటుందిగదా. వాటిలో ఏదో ఒక రంగు గల గట్టి దారాన్ని (40 కౌంట్లది బలంగా ఉంటుంది) పొడుగు పాటి సూదికెక్కించి, పై నుంచి దిగువకు పోనిచ్చి ఆ పక్కనుండి తిరిగి పైకిలాగి బిగించి ముడివేయాలి. ఇలా అన్ని జంక్షన్లకూ ముడులువేసి బిగించాలి. ముడి కొస దారాలు పావు అంగుళం వదలి కత్తిరించాలి. నాలుగవ బొమ్మ చూడండి.

ఊలు బిగించి ముడులు వేసిన తరువాత చట్రం ఎలా ఉంటుందో 49 వ పుటలో పై బొమ్మ చూస్తే తెలుస్తుంది. ఈ జాయింట్ల పైన చక్కని పూసలు, దారానికిపోసి బిగించి కుట్టుకోవాలి. వీటి ముడులు కూడా ఇందాక ముడులున్న వేపు (అంటే మేకులు ఉన్న వేపు) రావాలి. పూసలు అటుంటాయి. ఈ


పూసల చిల్లులు సన్నం కాబట్టి చిన్న సూదితో కుట్టుకోవాలి.

తరవాత కత్తిరింపు. ఇది చాలా జాగ్రత్తగా చెయ్యాలి. ఆరవ బొమ్మ చూడండి. మంచి పదునుగల చిన్న కత్తెర తీసుకొని, చట్రంవెనుక వేపు (మేకులు లేనివేపు) నుంచి, పట్టుకుని పూసకీ పూసకీ మధ్య ఉన్న ఊలు దారాలను సరిగ్గా మధ్యకు జాగ్రత్తగా నీట్ గా కత్తిరించి వేయాలి. ఇలా కత్తిరించినప్పుడు ఉన్న తీ దారాలలోను అట్ట అడుగున ఉన్న ఐమూల దారాలుమాత్రం కత్తిరించకుండా వదిలి పెట్టాలి. ఆ దారాలే మీ చేతి సంచికి లోపలి వేపు 'గోడ' అవుతుంది. కత్తిరించకుండా వదలవలసినది ఇంకోటి కూడా ఉంది. ఏడవ బొమ్మను జాగ్రత్తగా పరిశీలించండి. చట్రం నాలుగు వేపులా ఒద్దిల కంబడే ఉన్న ఊలు ఏకొండిగానే ఉంది. అది కత్తిరించకూడదన్న మాట. కర్ర చట్రం మీంచి తీసే వేళకి ఆ ఊలుపటకాలే కత్తిరించినజాయింట్ల పాలిట చట్రం అవుతుంది.

ఇపుడు పై విధంగా జాయింట్లన్నీ కత్తిరిస్తే ఊలు నక్షత్రాలు నక్షత్రాలుగా విడిపోతుంది (ప్రతిదానికి మధ్యన ఒక పూస తళతళ మెరుస్తూ ఉంటుంది.


ఇంక, ఊలును కర్రచట్రం మీదనుంచి తీసివేయవచ్చు. మంచి పదునుగల కత్తెరపట్టుకుని, ఒక్కొక్క మేకునే చుట్టుకొని వున్న ఊలును సరిగా అక్కడే జాగ్రత్తగా కత్తిరించుకోవాలి. ఇలా 46 మేకుల దగ్గిరా కత్తిరించాలి. ఇది చాలా కష్టం. వేళ్ళు నొప్పి పెడతాయి. అయినా కాస్త ఓర్పుగా, చాల నేర్పుగా కత్తిరించాలి. తొందరేమీ లేదు. కాసేపు విశ్రాంతి తీసుకోండి. కత్తెర బాగుండాలి. పోగులు అడ్డదిడ్డంగా తెగకుండా, ఏదీ ఊడి కొసలు జారకుండా చూసుకోవాలి. ఇలా చట్రంనుంచి వేరుచేసిన ఊలు చట్రాన్ని తొమ్మిదో బొమ్మలో చూడవచ్చు. ఇందులో ఎక్కడేనా ఊలు పొంగి, వదులై కొసలు ఇవతలికివస్తే వాటిని కత్తిరించి (తెంపబోకండి) అందంగా తీర్చిదిద్దాలి.

తరవాత—మీ ఇంట్లో కుట్టుమిషనుఉండి మీకు చాతనైతే సరే, లేకపోతే టైలరును పిలిపించండి. దీనికి లోపలవేపున (పూసలున్నది బయటివేపన్న మాట) శాటిన్ గుడ్డ వేసి కుట్టించి సగానికి మడవాలి. సంచి నిబ్బరంగా నిలబడ్డం కోసం ఆ శాటిన్ పొరకూ, ఊలుకూ మధ్యగా పల్చటి అట్టముక్కలు చొప్పించాలి. ఆ పైన అంచులు కుట్టించాలి. సంచి మూతకి జిప్ వేయించాలి. సంచి అల్లకానికి వాడిన ఊలులో అన్నిరంగుల ముక్కలూ కలిపి కుచ్చుకట్టి, దానినే హేండిల్ గా చేయించి అమర్చుకోవచ్చు. అన్ని రంగులు ఇష్టం లేనివారు అంతటికీ ఒకేరంగు ఊలు వాడుకోవచ్చు. ఇక్కడితో సంచి పూర్తి అయిందన్న మాట. మీరు పడ్డ శ్రమకి అందమైన, సంతోషకరమైన ఫలితం తయారైంది. ఆ వేళకి మీ నేస్తాలు దగ్గరగా వుంటే









ఆహా, ఏం నాగరికత పరువు కాపాడుతోంది..

వి. శివకామేశ్వరి

ఈమధ్య వనితాలోకంలో చాలా మంది రచయిత్రులు ఆడవారి హక్కులు రక్షించాలంటూ, లేనివి సాధించాలంటూ చాలా వ్యాసాలు రాస్తున్నారు. నాకటుకు నాకనిపిస్తుంది "వీళ్లకు లేనివి ఏమిటి కావలసినవి ఏమిటే అని."

నేనూ ఆడదాన్నే, వాటివాళ్లతోపాటి దాన్నే—అయినా ఈ మాట అనవలసి వస్తున్నది.

పురుషులను ఎత్తిపొడుస్తూ, వారేదో స్త్రీజాతిని తొక్కిపెడుతున్నట్టు, లోపాలెన్నుతారు. ఉన్న లోపాలన్నీ వనితల్లోనే ఉన్నాయి.

రెండు జడలు


[illegible] అదిశేషువుకు [illegible] లుంటేని, ధూళాళమంతా కాసే వాడనీ, కథలయితే వింటున్నాము. ఈ కాలము ఆడపిల్లలకి పవరాతో పద్మదీర్ఘ సంధులాగా (కాచుపాముల్లాగా, రెండుజడలు, (మూడు జడలింక వచ్చినట్లులేదు) ఫేషన్ అయింది. కడితే నైలాన్ కట్టు మరొకటి కడితే ఒట్టు. వేస్తే రెండుజడలే వేయాలి. రాస్తే పోన్లే రాయాలి. ఇదీ వరస. ఈ అమ్మాయిలకుంటే, ముక్కుచివర కోపము నిక్కులకూ, నీటుకి తక్కువుండదు. కాలేజీలో ముందు బెంచిలో కూర్చొని, ఫేషన్‌గా ఏ తలో ఒరగా తిప్పితే, ఒకటికి రెండు జడలూ ఏకమై వెనక బెంచిలో కూర్చొన్న శతమర్కటంగారి చెంప చెళ్లుమనిపిచ్చటం, ఏ విద్యార్థిగారి కళ్లజోడో పటాలుమనిపించడం సర్వసాధారణం. ఇది చాలక జడలబర్రె అని, బ్రిగేడియని, బ్రహ్మచారులు పెట్టేపేర్లకి మూతులు, ముక్కులు యింతింత పొడుగు చేసుకొని మగజాతిని శపించడం!

ఇదెక్కడి శోభ. నిజానికి ఇలా ఎన్నిచోట్ల జరగటంలేదు? ఇందులో బాధ్యత మరెవరిది?

నాగరికత పెరుగుతున్న కొద్దీ అది తరుగుతున్న సంగతికూడా మనకు అనుక్షణం ఈ విషయాలవల్ల తెలుస్తుంది. లేకపోతే పల్లెటూళ్ల నుంచి బస్తీలదాకా జబర్దస్తీగా నైలాన్లు కట్టే బాలామణులేరీ!! వెనకంటికి గుప్తమయినప్పుడే సౌందర్యానికి సార్థకత అని అంతా అనేవాళ్లు—వినేవాళ్లు. ఒంటినిండా బట్ట కట్టుకుంటే కంటినిండా కనిపిస్తుందని స్త్రీని అనేవారు. ఎంతెంతో ఖరీదుపెట్టి బట్టలు కొనడం, పెట్టిన ఖరీదులు ఫలం లేకపోగా కట్టిన అందంఉండి చాలని బట్టలు వచ్చి సభ్యతకూ, సౌందర్యానికి

ఎప్పుడూ ఇంతే—12

శంకర్



ఊలుతో చేతిసంచి

చప్పట్లు కొడతారు. ఎవరూ లేకపోతే మీరే కొట్టవచ్చు సగర్వంగా. (తయారైన సంచీని 48-వ పుటలో శీర్షికమీద చూడండి.)

ఇక, దీనికి ఖర్చెంత? మొత్తం అయిదు ఔన్సుల ఊలు కావాలి. రంగు రంగులైతే ఒక్కొక్క రంగుకు ఒకటింపావు ఔన్సులు. ఇది సుమారు ఐదు రూపాయ లవుతుంది. కొరి పూసలు. ఇం 60 కావాలి. మహా అయితే అర్ధ రూపాయ అవుతుంది. దర్జీవాడికి మజూరీ, కాటిన్, జిప్పుల ఖరీదూ అంతా రెండు రూపాయలు కావచ్చు. మొత్తం ఖర్చు ఏడున్నరా ఎనిమిది రూపాయలు. మీ శ్రమ అంటారా. అది అమూల్యం. దాని ప్రతిఫలమైన ఆనందమూ అమూల్యమైనదే గదా.

మరొక్క విషయం. ఊలు బిగించిన కంచట్రం—పేక కర్ర, మేకులూ, వ్రసంగి మజూరీ కలిపి రెండు రూపాయలవుతుంది. ఒక్క చట్రం చేయించితే మీరూ మీ ఇరుగుపొరుగులూ కలసి వాడుకోవచ్చు. ఒక్క చట్రం నాలుగైదు సంచీలు అల్లడానికి పనికొస్తుంది. ★

(ఫోటోలు: ఎన్. రామకృష్ణ.)

తీగని కళంకము తీసుకొస్తున్నాయి.

పిల్లలు, ఏమీ తెలీనివారు. ఇరవై ఏళ్లు వచ్చినాసరే ఇది వర్తిస్తున్న దనుకోండి. మరి పెద్దవాళ్లేమయినట్లు? బొట్ట లేది చెరిగిపోయినా, కట్టయినా నిలిచిందనుకుంటే దానికే వచ్చింది ఈనాటికి నటు. ఇది పూర్తిగా పెద్దవాళ్ల లోపం. కొనిచోట సంఘానికే బాధ్యత? ఈ విషయాలు తెలుసుకుంటూంటే మగవారే నయమని ఆడవారికే అనిపిస్తుంది. అందుకు బాధ్యులు ఆడవారే!

ఏది ఏమైనా పెళ్లిళ్లు కానివాళ్లు వాళ్లూ, పెళ్లీ మితిమీరుతున్నది. నిలకడలేదు, నిలబడి సమాధానమూ చెప్పడంలేదు. నిక్కులకూ, నీటులకూ లోటే లేదు.

వీరా పెళ్లిళ్లు చేసుకొనేది? మొగుడుతో కాపురం చేసేది? ఈ మాటలు యీలా అనిపించడం తప్పదు. ఒకటిమాత్రం నిశ్చయం ఆడదై పుట్టినాక అణుకువ చాలా అవసరం. ఈ హెయిర్‌స్టైల్సులు వేషాలు చూస్తుంటే అణుకువ లోపించినట్లు తెలుస్తుంది.

ఇటీవల ఒక భావకవి "సాయంకాలము బీచ్ వొడ్డున సాటిలేని వనితల కరతాళ ధ్వనుల మధ్య ముద్దయిన బొచ్చుకుక్క పటకా ముచ్చటగా పట్టుకొని సగం మొండి జడలతో బొట్టులేని మొహంతో బస్కెట్లవంటి షిఫాన్‌లు కట్టి సెలయేరులా జారిపోవడం కన్న నేటి వన్నెలవిసనక్రలకు పరమార్థం వేరేలే" దన్నాడు.

నేటి యువతి లీలామానవ విగ్రహం యిది! ఇలా తిరగవిగే వారీమణులు కొన్ని విషయాలు ముఖ్యంగా జ్ఞాపకముంచకోవాలి. అందులో ఒకటే ప్రాయమున్నంత కాలమే ఈ షోకులు తిప్పు, ప్రాయపు పొద్దు పడమరకు తిరిగితే ఈ షోకులన్నీ చూసే వాళ్ళకు హేళనగా ఉంటుంది. హేళన పాలు కావటానికియించిన అభిమానము స్త్రీకి లేకలేదు. ఈరకం వన్నెల విసనక్రలవల్ల సంఘంలో నైతిక ధర్మాలుసన్నగిలుతూన్నాయంటే విచారించవలసిన విషయం. విద్యా ప్రమాణాలు కూడా పడిపోతున్నాయి. బ్రహ్మచర్యం కూడా లోపిస్తూంది. ఆడపిల్లల్ని చూడడం పనిగా పెట్టుకొన్న అబ్బాయిలంతా చదువూ సంధ్య లేకుండా పోయి పోతున్నారు. ఈ అబ్బాయిలు ఈలా చెడిపోతే ఉత్తరోత్తరా పోదా, అదాగల పెండ్లికొడుకులే దొరకరు. కనీసం యిందుకైనా ఆడపిల్లలు జాగ్రత్తపడడం అత్యవసరం.

ఇలా వ్రాశానని నామీద ఎంతమందికి కోపమొచ్చినా నిజం గ్రహించేవాళ్ళు ఒకరైనా ఉంటారని ఆశిస్తున్నాను.

★

నేరమూ శిక్షా

(13 వ పేజీ తరువాయి)

అని నిర్మొహమాటంగా అడిగేశాడు అల్లుడు.

"అలాగే నాయనా" అన్నాడు వర్ధని తండ్రి. "మీరొక్కరే యిక్కడ ఏం వుంటారు. మీరు కూడ ఆ పదిరోజులూ పిల్లలతో గడిపేసి వద్దురు గాని రండి" అని వర్ధని ఆడబిడ్డని కూడా ప్రయాణం చెయించాడు తండ్రి.

పండగ పదిరోజులూ కులాసాగా గడిపేసింది వర్ధని పుట్టింట్లో. ఈ పదిరోజుల్లోనూ పక్కింటి పిన్నిగారికి, ఆడబిడ్డకూ బాగా స్నేహం ఏర్పడింది లక్ష్మమ్మగారితో స్నేహమైన దగ్గర్నుంచి మరదలతో చిటపట లాడటం మొదలెట్టింది ఆడబిడ్డ.

ఒకరోజు నోడో ఏదో పనిచేసుకుంటోంది వర్ధని. ఆమె అదృష్టానికి మురిసిపోతూ ముచ్చట్లాడుతోంది తల్లి. గదిలో అక్కా తమ్ముల మధ్య ఏదో వాదం జరిగింది. భర్తకు కాఫీ తీసుకొచ్చిన వర్ధని, "నోర్మయ్" అన్న కేకతో గుమ్మంలోంచే వెనక్కు తప్పుకుంది.

"పాండి బాబూ...మీకూ మీకూ యిష్టమైనప్పుడు నాకేంపట్టింది. ఇంతకూ ఆ పక్కింటావిడకు నీపెళ్లాం మీద చాడీలు చెప్పవలసిన అగత్యం ఏంవచ్చిందీ అంట. 'ఏదో' వుంచబట్టే అంది కాని. అది సరిగ్గా చెప్పనే లేదు. మీకూ మాకూ కలహాలు పెట్టిన దాన్నవుతాను, మధ్యను నాకెందుకమ్మా అని వూరుకుంది పాపం" అంది ఆడబిడ్డ.

"లోకులు కాకులక్కా" అన్నాడు ఆనందరావు.

వంటింట్లో కూర్చుని ఏడుస్తున్న వర్ధనికి, 'ఏమన్నా మనదే లోటు. నువ్వు కాఫీ తీసుకెళ్ళియ్యమ్మా.' అంది తల్లి. అప్పట్నుంచీ భర్తకెదురుగా తలెత్తి మాట్లాడానికే సిగ్గుపడసాగింది వర్ధని. ఆనందరావు మట్టుకు మామూలుగానే ప్రవర్తించసాగాడు. తరువాత నాలుగు రోజులకు ఆనందరావు పట్టు మీద అంతా వూరికి బయలుదేరారు. వెళ్ళేటప్పుడు వర్ధనితల్లి మరీమరీ చెప్పి పంపించింది ఆడబిడ్డతో. తల్లివైనా నువ్వే ఆడబిడ్డవైనా నువ్వే అని రెండుచేతులూ పట్టుకుంది. ముందువెళ్ళిన సంతోషం ఈ సారి వర్ధనిలో లేదు. మనస్సు కీడునే శంకించసాగింది.

ఈ సారి ఆడబిడ్డ ఆదరాభిమానాలెక్కువగా లభించకపోయినా భర్తతో బాగానే గడచి పోతోంది వర్ధనికి.

ఆ రోజు ఆదివారం. భోజనాలు అయ్యేసరికి వంటిగంట అయ్యింది. వంటింట్లో సామానన్నీ సర్దివచ్చి భర్త ప్రక్కని మంచం మీద కూర్చుంది, వర్ధని. ఆడబిడ్డ పొరుగింట కాలక్షేపానికి వెళ్ళింది.

తమలపాకుల చిలకలు భర్తకందిస్తూ కళ్ళల్లోకి చూస్తూ కూర్చుంది. ఆయనకళ్ళల్లో ఏదో వెతకటానికి ప్రయత్నిస్తోంది.

"ఏమిటి అంత దీర్ఘంగా నా కళ్ళల్లోకి చూసేస్తున్నావ్. దిష్టి తగిలేను జాగ్రత్త" అన్నాడు ఆనందరావు ఆనందంగా.

"మరీ..."

"ఊ! మరీ?"

"మరి మీకు అబ్బాయి కావాలా, అమ్మాయి..." సిగ్గుతో యింక చెప్పలేక అలాగే అతని గుండెలమీద వాలిపోయింది.

"ఏమిటి! అంతపనే!" అని నవ్వేశాడు ఆనందరావు. అతని ఆనందం కట్టలు తెంచుకు ప్రవహించటానికి సిద్ధంగా వుంది. ఇద్దరూ ఒకరికళ్ళల్లోకి ఒకళ్ళు చూసుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

* * *

ఒకరోజు ఆనందరావు అన్నాడు వర్ధనితో, "మా ఆఫీసులో గుమాస్తా ఒకాయన మనింటికి వస్తానన్నాడు భార్యతోసహా. అన్నిఏర్పాట్లూ చెయ్యి. మళ్ళీ ఆదివారం వస్తారువాళ్లు." అన్నాడు.

ఆ 'మళ్ళీ' ఆదివారం రానేవచ్చింది. తోటి గుమాస్తా కుటుంబంతోసహా వచ్చేడు. గుమ్మంలో నిలబడ్డ 'ఆవిడ'ను చూడగానే నిర్ఘాంతపోయింది వర్ధని. గుండెదడపట్టుకుంది. కాని గుమ్మంలో వున్నవాళ్లను మర్యాద చెయ్యాలన్న విషయం గుర్తుకురాగానే గబగబా మూలనున్న చాప తీసుకొచ్చి వేసింది. ఆ వచ్చినావిడ కూడా వర్ధనిని గుచ్చి గుచ్చి చూడసాగింది. కాస్సేపట్లో ఏదో గుర్తుపట్టినట్టు చిన్న చిరునవ్వు నవ్వింది. వర్ధని అందరికీ కాఫీలు తీసుకువచ్చిన తర్వాత అంతా కబుర్లలో మునిగిపోయారు. వర్ధని ఆడబిడ్డ చేతులు తిప్పుకుంటూ వాళ్ళ తాతల దగ్గర్నుంచి, వీళ్ల తాతలవరకూ చెప్పుకుపోసాగింది.

"మా మరదలికి ఏదో నెలండి" అంది ఆడబిడ్డ నోరు నొప్పెట్టేవరకూ చెప్పి, ఇదే ఆఖరువిషయమన్నట్లు. ఆవిడ ఓక చిరునవ్వు విసురుతూ, "ఈసారికూడా మీ అమ్మగారింటికే పంపుతారా, ఇక్కడే పోసుకుంటారా" అంది వర్ధనివైపు తిరిగి. వర్ధని గాభరాపడి మాటలుదొరక్క నేలచూపులు చూస్తోంది.

"అదేమిటండీ. ఇదేగా మొదటి పురుడూ. ఇక్కడెట్లా వుంచుతారూ. వాళ్లమ్మగారే తీసుకెడతారు" అంది ఆడబిడ్డ.

"ఈవిడకి ముందోసారి ఆడపిల్ల పుట్టి

పోయిందిగాదూ?" అంది వచ్చినావిడ. వర్ధనికి ఆమాటలేమీ వినిపించలేదు. తల తిరిగినట్టయింది. గభాలునలేచి గదిలోకి పరుగెత్తింది.

అప్పటికికానీ ఆ వచ్చినమ్మాయి విశాఖపట్టణంలో ఇల్లుగలవారమ్మాయని తెలుసుకోలేక పోయింది వర్ధని. అక్కడేవున్న ఆనందరావుకూడా ఆశ్చర్యంతో విన్నాడీమాటలు.

"చూశావా, నే చెప్పినమాట నమ్మవ్" అన్నట్టు మొహం పెట్టింది ఆడబిడ్డ తమ్ముడివైపు చూస్తూ.

వచ్చినావిడకి యీ వాతావరణంలోని అంతరార్థ మేమిటో అర్థంకాలేదు.

ఆవిడభర్త చిరాగ్గా లేచి నిలబడి "ప్రొద్దుపోతోంది, వస్తాం" అన్నాడు.

అయోమయంలోవున్న ఆనందరావు సర్దుకుని, "భోంచేసి వెడుదురుగాని, వుండండి" అన్నాడు.

"అబ్బెబ్బే! ఎందుకండీ" అంటూ లేచారు వాళ్లు.

వాళ్ళు వెళ్లిందేతడువుగా ఇటు తమ్ముణ్ణి యాదేకినట్టు ఏకి వదలిపెట్టింది ఆడబిడ్డ.

"నే చెబితే విన్నావుట్రా. అదసలు సంసారాకి సంసారయితే ఆ దట్లా గదిలో ఎందుకు దూరిందిరా?" ఆమె వాగ్ధాటిని భరించలేక ఆనందరావు చికాగ్గా వీధిలోకి వెళ్లిపోయాడు. తమ్ముణ్ణి కుమ్మందాటనిచ్చిన అక్క, అంత దూకుడుగానూ గదిలోకివచ్చి పడింది. ఆమెదెబ్బకు వాషలిపోయిన వర్ధని పెదిమ విప్పటానికకూడా భయపడింది.

రాత్రి ఎప్పుడువచ్చి పడుకున్నాడో ఆనందరావు. భార్యతో ఒక్కమాటకూడా అనలేదు.

ఎంత ఆదర్శపురుషుడయినా పతిత అని తెలిసిన భార్యను భరించడానికి మగవాడు పడే భయమూ, పొందే క్రోధం, చూపే అసహనమూ ఎన్నిదారులు తొక్కివచ్చినా తన కళ్ళతో చూసికూడా చిరునవ్వుతో ఆదరించగల ఆడదాని సహనము అపేక్ష తొలిసారిగా అవగతమైనాయి వర్ధనికి.

మనసుపట్టలేని ఆనందరావు మరునాడు ఆఫీసులో తోటిగుమాస్తాని అడిగి సంగతంతా పూర్తిగా తెలుసుకున్నాడు. ఆరోజునుంచి ఎంతప్రయత్నించినా భార్యతో మాట్లాడలేకపోయాడు. ఎంత బలమున్నా, బలగమున్నా, భర్తసహాకారంలేని ఆడదాని బ్రతుకెంతలో వుందో చూడమన్నట్టు ఆడబిడ్డ వర్ధనిమీదకు అన్నివేళలా దాడి సాగించటం మొదలెట్టింది. ఇదంతా వినీకూడా విననట్టు చెయ్యి దులపరించుకొని పోతున్న భర్తని చూచి వర్ధని చాలా విచారించింది. తనభర్తకు ఏమని సంజాయిషీ యివ్వగలదు. ఎలా అతన్ని క్షమాపణ వేడుకోగలదు. అయోమయస్థితిలో పడిపోయింది.

ఇంటిపనంతా వర్ధనిమీద పడిపోయింది. ఆడబిడ్డకు వదినని తిట్టిపొయ్యడానికే వున్న

★ నేరమూ శిక్షా ★

ప్రొద్దు చాలటంలేదు. ఈమన్య ఆడబిడ్డ వదులుతున్న బాణాల్లో, "ఇక్కడ నుంచి ఎంత తొందరగా కదిలితే అంత మంచిది. లేకపోతే తమ్ముడి చేతికి పని కలిపించవలసి వస్తుంది." లాంటివి దూకుడుగా వర్ధని హృదయంలోండా దూసుకుపోవటం మొదలెట్టాయి. భర్తసహకారం లేని ఈ యింట్లో యిహ ఒక క్షణం వున్నా మర్యాద దక్కదనుకుంది. తొందరగా పుట్టింటికి చేరుకోవాలనే ఆతృత ఆమెలో ఎక్కువైంది. ఒక రోజు రాత్రి ఈమాటే భర్తదగ్గర జారింది. ఎక్కడో వింటున్నట్లు నటించిన ఆనందరావు, జీవితంలో, పడ్డబాధంతా ఒక్కసారి ముఖంలో ప్రస్ఫుటిస్తూ, "వెళ్తావా. సరే. జాగ్రత్తగా వెళ్ళు. అవసరానికి వుంటాయి, ఇవి దగ్గరుంచుకో" అని రెండు పదిరూపాయల నోట్లు ఆమె చేతిలో పెట్టి ఇక అక్కడ నిలవలేక వెంటనే బయటకు వెళ్ళిపోయాడు.

"ఆహా! జాగ్రత్త! ఈ జాగ్రత్తనే పదార్థానికి గురీ, ఆ పదానికి ఒక అర్థం తెలుసుకుంటే ఆనాడు ఈ స్థితిలో నిలబడవలసిన గతికి వచ్చేదికాదు" కానీ ఈ కుళ్ళిపోయిన సంఘాన్ని చూస్తుంటే ఆమెకు ఎక్కడలేని కోపం ముంచుకొచ్చింది. తన ఈ స్థితికి కారణభూతుడైన బావను ఈ సంఘం ఏమీ అనదేం? పైగా అతన్నే పెద్ద మనిషిగా కూడా చూస్తోంది.

మానని గాయాన్ని పుల్లతో కెలికినట్లు ఆనాటి దుర్ఘటన ఆమె మనస్సులో మెదిలి ఆమెను మరింత బాధ పెట్టసాగింది.

ఇలాంటి సంఘంలో బ్రతికటంకంటే చావటం మేలనే నిశ్చయానికి వచ్చింది వర్ధని. ఇంతలోనే అమ్మా, నాన్నా జ్ఞాపకం వచ్చారు. అవును, అమ్మ. ఎన్ని తిట్టినా, ఎంత కొట్టినా తనకోసం, తన సౌఖ్యం కోసం అహోరాత్రాలు ఏడ్చి కష్టపడ్డ అమ్మ. అమ్మను ఒక్కసారి చూడాలని ఆమె హృదయం తహ తహ లాడింది

వెంటనే బట్టలన్నీ చిన్న పెట్టెలో సర్దుకుని పక్కింటి కుర్రాడితో బండి తెప్పించుకుంది.

* * *

స్టేషనులో దీపాలు మసక మసగ్గా వున్నాయి. మెల్లగా స్టేషనులో ఆగింది బండి. బయట కాగడాతో స్టేషను పేరు పెట్టి పిలుస్తున్న పోర్టరు కేకవిని వులిక్కిపడి లేచింది వర్ధని. గబ గబా పెట్టె తీసుకుని బండిదిగింది అర్ధరాత్రి. కారు మేఘాలు క్రమ్ముకుని ఆకాశం భయంకరంగా వుంది. సన్నగా తుంపర పడుతోంది. ఆమెకు ఎటు పోవటానికీ తోచలేదు. స్టేషనులో దీపాలు గుడ్డిగా మినుకు మినుకు మంటున్నయ్. దూరంగా ఆకలికి కుక్క ఏడుస్తోంది. మెరుపు మెరిసింది. వెంటనే వురిమింది ఆకాశం చెవులు బ్రద్దలయ్యేలా. త్రుళ్ళిపడి రెండు చెవులూ గట్టిగా మూసుకుని, గుండెల్ని గట్టిగా అదిమిపట్టుకుంది. తల తిరిగి పోతోంది. వాంతిఅయింది. చలిలోకూడా చెమటలుపోశాయి. ప్రాణం లేచిపోతోంది. వళ్ళు తూగిపోతోంది.

రైలుపట్టాలు దాటి వెళితే ఇంటికి అడ్డదారిన వెళ్ళవచ్చు. లేకపోతే వంతెనదాటి చుట్టు తిరిగి వెళ్ళాలి.

పెట్టె చేత్తో తీసుకుని దూరంగా వస్తున్న గూడ్సు యింజను లైటు ఆధారంగా పట్టాలు దాటుతున్న వర్ధని కాలుజారి పట్టాలమీద 'అమ్మా' అని అరచింది అమ్మ పలకలేదు. వళ్ళుతెలివితప్పిన వర్ధని మళ్ళీ పిలవనూ లేదు ... ఆమె మీదనుంచి వెళ్ళిపోయిన గూడ్సుబండి యింజను అల్లంతదూరంలో ఆగిపోయింది. డ్యూటీలోవున్న స్టేషనుమాస్టరు 'కేక' విని లైటుతో పరుగెత్తుకొచ్చాడు.

ఆ భయంకర బీభత్స దృశ్యంచూచి. "అబ్బ రెండు ప్రాణాలు" అని కంట తడి పెట్టుకున్నాడు.

పూర్తిగా వూరుచేరని వర్ధనికి అంతిమ యాత్ర ముగిసింది. ★

★ రాజధాని క...

(3 వ పేజీ తరువాయి)

అభ్యుదయం ఏమిటో ఫ్లడ్ కాగడాలు పెట్టి చూసినా ఎక్కడా కనబడలేదు. ఇతివృత్తం ఒక రాజకీయపక్ష దృక్పథంనుంచి పరిశీలింపబడిన అభిప్రాయాలకు చెందినది. ప్రాసల, అనుప్రాసల, యతిప్రాసల భాష-ఆ భాష విషయంలో అదికూడా చెప్పడానికి వీల్లేదు. యుద్ధకులుగా 'రాక్ ఎన్ రోల్' భంగిమలు కొంతవరకు ప్రవర్తించినా, శ్రీ జతిన్ బెనర్జీ, బి నారాయణ చక్కగానే నటించారు. సైనికుడుగా శ్రీ వై. రామాంజనేయులు నటన కూడా బాగానే ఉంది. నేపథ్యంనుంచి శ్రీ•త్రీశ్వ పతి కంఠం నిండుగా ఉంది. మిగిలిన వారు 'సో1 సో2'.

పల్లెపట్టు బావుంది. చాలా బావుంది. కుమారి డి. దుర్గాభవాణి, ఇందిర, అండాళు, లక్ష్మి ప్రదర్శనకు ప్రాణంపోశారు. కుమారి రాజామణి, బెనర్జీ, నరసింహమూర్తి గార్ల నేపథ్యగానం, రామామజం దళంవారి సంగీత నిర్వహణ బాగానే ఉన్నాయి కాని—'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ'ను బుర్రకథగా చెప్పబూనడం పొరపాటు. కూచిపూడి నాట్యం చేసిన కుమారి గీత కుమారి ఉషలకు భవిష్యత్తు ఉంది—అది పెద్దలు గుర్తించగలిగితే! కాని నాట్యానికి నేపథ్యగానం చేసేవారి కంఠం అథమం చెవులకు ఇంపుగానైనా ఉండాలి 'కన్యక' పాటలో మాట లేవో తెలియలేదు. మరెవ్వరైనా పాడితే తప్పక తెలిసేవేమో!

న్యాయస్థాన నాటకసూత్రధారులు

కోర్టులో ప్లీడరు ఎలాఉండాలనే సరికి—పెర్రీ మేసన్ జ్ఞాపకమొస్తాడు ఈ రోజుల్లో. నాటకంలో నాయకుడులా నుంచుంటూ, కూచుంటూ, తిరుగుతూ, మాటాడుతూ, మానేస్తూ వాదిస్తాడు అతడు. జూరీని, జడ్జిని, ప్రేక్షకుల్ని మూడో క్రీగంట చూస్తూంటాడు.

పెర్రీమేసన్ కీ, ఆర్సన్ వెల్సకీ—దండం పెట్టి హిందీ, తెలుగు సినీ న్యాయవాదులు వాదిస్తూంటారు. వారిని చూసి మన నవ న్యాయవాదులు అనుకరించే ప్రమాదం లేకపోలేదు. ఈ ప్రమాదాన్ని నివారించడానికి గట్టిప్రయత్నం చేశారు అడ్వకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు ఇటీవల.

శ్రీ నరసరాజు ప్రశాంతంగా ప్రసంగిస్తారు. ఆయన ఆంగ్లభాషా ప్రసంగాలు విన సొంపుగా ఉంటాయ్. ఈ వాక్యాలు రాజధానిలో ఎందరిని గురించి రాయగలం! సాంక్ రామ్ భగవాన్‌దాస్ కళాశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ బారీ కౌన్సిల్ ఆధర్యాన అప్రెంటిస్‌లకు జరిగిన వీడ్కోలు సమావేశానికి శ్రీ నరసరాజు అధ్యక్షత వహించారు. లాకాలేజి కార్యదర్శి శ్రీ డి. నారాయణస్వామి ఉపన్యసించారు. బారీ కౌన్సిల్ పక్షాన శ్రీ ఈశ్వర వెంకటేశం అతిథులకు స్వాగతం పలికారు. కౌన్సిల్ కార్యదర్శి శ్రీ పి. వి. రమణరావు అతిథులను ఆహ్వానించారు.

దృక్పథాల మార్పులనుగమనించి ప్రవర్తించాలి న్యాయవాదులు—మేధావులైన న్యాయవాదులు న్యాయస్థానాల్లో వాదిస్తూంటే, వినేవారికి అద్భుతంగా ఉండవచ్చు, కాని న్యాయవాదుల లక్ష్యం అదికాదు. న్యాయమూర్తుల ఆలోచనా ధోరణిని అర్థం చేసుకోడం, ఆ ధోరణికి తగినట్లు తన తలపుల్ని మలచుకోడం, తన తలపులకు తగినట్లు న్యాయమూర్తుల తలపుల్ని మలచడానికి యత్నించడం—ఇవీ న్యాయవాది లక్ష్యాలై ఉండాలి: న్యాయవాదులు ఓడిపోడం కూడా జరుగుతూంటుంది. ఓటమి నుంచి నీతిని నేర్చుకోడం, జయాపజయాలను లెక్కించక పోవడం న్యాయవాదులకు అవసరం—అన్నారు శ్రీ నరసరాజు. ★

సినిమా

రెండు చిన్న గొప్ప చిత్రాలు


ఉత్తమ చలనచిత్రాభిమానులకు సంతోషపెట్టిన రెండు గొప్ప చిన్నచిత్రాలు ఇటీవల విడుదలయ్యాయి.

ఒకటి ఇంగ్లీషు చిత్రం. మరొకటి ఫ్రెంచిచిత్రం.

రెండింటిలోనూ ఒకటోది మరీ ఒకటో రకమైన చలనచిత్రం. దానికి భాష అక్కరలేదు; దానికి లొంగనూ లొంగదు. పేరు "ది కాట్ అండ్ ది గోల్డ్ ఫిష్". (కొలంబియావారు దీన్ని లండన్‌లో విడుదల చేశారు) 24 నిమిషాలలో జరిగే ఈ చిత్రకథ చావుబతుకులకు అన్ని రంగాలలోనూ, అన్ని అంతస్తులలోనూ లోకమంతటా క్షణక్షణం జరిగే సమరం. ఒక పదేళ్ల పిల్లడు సంతలో ఒకపాటిలో చక్కటి 'గోల్డ్ ఫిష్' సంపాదిస్తాడు. ఆప్యాయంగా ఆ చేపను ఇంటికి తెచ్చుకుని ఒక గాజుకూజాలో వేసి బళ్లోకిపోతాడు కూజాపక్కనే పంజరంలో ఉన్న చిలక, చేపనిచూసి పొంగిపోతుంది. చిలకని చూసి ఎంతో మురిసిపోయి ఇంకెంతో ఉప్పొంగి ఇవతల పడిపోతుంది. రెండిటికీ పొంగు చల్లారిపోతుంది నేలమీద చేపకి ఊపిరాడక ప్రాణం కొట్టుకు పోతూ ఉంటుంది చిలక ఏమీ చెయ్యలేక, ఊరుకోలేక విలవిలలాడుతూ ఉంటుంది. అంతలో ఒక నల్లపిల్లి భయంకరంగా వస్తుంది.—అలవాటు ప్రకారం అందని చిలకను మాని లొట్టలు వేసి పోదామని అంతలో దానిచూపు నేలమీది చేపమీద పడుతుంది. పొంగిపోయి కలా, నిజమా అని నమ్మలేక నమ్మి మెల్లగా అది చేపవేపు అడుగు వేస్తుంది పంజరంలో చిలక గిలగిలలాడిపోతుంది.

కెమెరా అక్కడ ఆ ఘట్టంలో కన్ను మూసుకుని, మళ్లీ బళ్లో పిల్లాడిదగ్గర తెరుస్తుంది వాడు బడి వదలగానే ఇంటకెళ్లి చేపను చూసుకోవాలని ఉత్సాహంతో ఉరకలు వేస్తూ బయలేరుతాడు వాడు వచ్చేదాకా చేప ఉంటుందా?

నరాలను తెంపేసే ఉత్కంఠతో నడిచే ఈ చిత్రంలో కథ ముగింపు ఎలకనిపెట్టే



సింధుఫిలింస్ వారి 'నమ్మినబంటు' చిత్రంలో సావిత్రి, నాగేశ్వరరావు...



పద్మశ్రీవారి 'శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం'లో సావిత్రి, రామారావు.

పిల్లిలా, ఎవరికోస్తే భ్రులిగా పొంచి పొంచి చూస్తూ ఉంటుంది

ఇక్కడ శిలమీద చేపను పిల్లి గోళ్ళతో పొడిచి, కలకాదని, దొరికేదని తెల్సుకుని నోట పట్టుకుంటుంది.

మృత్యు గహ్వరంలో నిలచి బతికి బయటపడటం ఎలాగా జరగదనుకున్న చేప, తెగించి ఆఖరి ప్రయత్నంగా ఒక్కసారి మెట్టుగిడపలా తన్నుకు విదిలించుకుంటుంది. పిల్లి నోటిపట్టుతప్పి చేప ఆ విసురుకి ఎగిరితిరిగి బల్లమీద గాజు కూజాలోని క్షేమంలో భద్రతలో జీవితంలో పడుతుంది

అంతలో పిల్లడు ఇల్లు చేరతాడు. వాడినిచూడగానే పిల్లి మామూలుగా అన్ని పిల్లులలాగే పారిపోతుంది. చేపకి పెద్ద గండం తప్పించానని వాడికి తెలీదు

అంతే ఈ చిన్న కథను సినిమాకే సాధ్యమైన బిగింపుతో, సినిమాలో అరుదుఅయిన ఉత్కంఠతో తీశారు.

కాని నిజంగా ఆ కథలో చేప బతికి బయటపడిందా? ఏమో సినిమాలో చేప మాత్రం బతకలేదు. షూటింగ్ పూర్తి కావడానికి పిల్లి ఒక్కటే సరిపోయింది కాని చేపలు 72 బలి అయ్యాయి. కథలో పిల్లిలా సినిమాలో పిల్లి డైరెక్టరుమాట వినలేదు. మానవాళికి ఆశావాన్ని మహత్తర సందేశాలను ఇవ్వాలన్న ఊహా అంతకన్న లేదు. చేపదగ్గరకు వచ్చినప్పుడల్లా పిల్లి దాన్ని భోంచేస్తూనే వచ్చింది,

ఈ సంగతి తెలిస్తే ఇది జీవితం, అది సినిమా అని ఆశ్చర్యం కలుగుతుంది; కాని సినిమా చూస్తే అమాట అనిపించదు

అద్భుతమైన ఈ పన్నికేళం నిర్మించడానికి 365 రోజులూ, రెండులక్షలపైన రూపాయలూ ఖర్చుఅయ్యాయి

* * *

రెండో ప్రోగ్రాంలో సన్నకారు కుటుంబాల జీవితం సెట్ మీద షూట్ చేసినది. ఏమంత మహాపతివ్రతకాని ఒకస్త్రీకి, ఒక కొడుకు వుంటాడు. భర్త అవేవ దుకూడా ఉంటే మంచిదని, కానుపువేళ పెళ్ళి చేసుకుంటుందామె అంచేత ఎవరిబతుకు వాళ్ళు బతుకుతారు మహాఅయితే తల్లి, తీరుబాటు వున్నప్పుడు పిల్లడిని తిట్టి తన్ని తగితే సరే వుంటుంది వాడేఆటంకంలేకుండా ఇల్లు వెళ్ళగొట్టి పెపద విదిలించుకుందామనుకుంటుంది. అందుకని పిల్లడు, దొంగతనంలో ప్రబతుకు తెరువు చూసుకుని మెల్లిగా వీధినపడతాడు. ఒకసారి తండ్రి ఆఫీసులో పెర్రెటుకు ఎత్తుకుపోయి, అమ్ముకోవడం తెలీక, మళ్ళీ

రెండు చిన్న చిత్రాలు

తెచ్చినచోట పెట్టేస్తూవుండగా పట్టుబడతాడు. బుద్ధిచెప్పించాలని తండ్రి పోలీసులకు ఒప్పగిస్తాడు. కోర్టువారు సంస్కరణ కేంద్రంలో వుంచుతారు; వారు పిల్లల పెద్ద బుద్ధులను అరగతీసే బాగులను సుత్తితో కొట్టి వాడి లోపలికి చితగ్గొడతారు. తల్లి వచ్చి నీకూ నాకూ సంబంధం లేదిక అని చెప్పిపోతుంది.

పిల్లడు వాడి లోబాధని అణుచుకోలేక, దుల్పుకోలేక ఒంటరిగా తన్నుకుని, గోడలకు తుడులోంచి చావులోకి తుళ్ళిపడతానని తప్పించుకుపోతాడు. అలా పరుగెత్తిగా పరుత్తిగా ఓ చోట నేల అయిపోతుంది. కాలపైన సముద్రం భయంకరంగా అడుతుంది ఇంకో లోకంలోకి పోకుండా. ఇక్కడ చోటు లేక; 'అక్కడికి దారి లేక' ముందుకు చూస్తే చావు వెనక చూస్తే 'బతుకు' అయిపోయి పిల్లడు కొయ్యబారిపోతాడు నెమ్మదిగా, గత్యంతరం లేక, వెనక్కి మన వేపు; జీవితం వేపు, సమాజం వేపు చూస్తాడు. వాణ్ణి చూడలేక కెమెరా కన్ను మూసుకుంటుంది. ఈ కథని ఆ కంట్లోంచి చూసిన మనకి "ఇందుకు బాధ్యులం మనమూను" అనిపిస్తుంది.

కొత్తతరం ఫ్రెంచి దర్శకుల కోవలోని 27 ఏళ్ళ యువకుడు ఫ్రాంక్వా ట్రూఫాట్ ఈ చిత్రం రూపొందించాడు. కెమెరా ముఖం ఎరగని కుర్రవాడి మొహంతో, బాగా పరిచయం ఉన్నా ఏమీ ఎరగనట్టే నటించిన తలిదండ్రులతో కనిపించని శక్తితో ఉద్వేగంతో యథాలాపంగా తీసిన ఈ చిత్రం కాన్స్ ఉత్సవంలో బహుమతి పొందింది.

ఈ కథను, ఇందులో అంశాన్ని చెప్పడంలో దర్శకుడి ధీమాకు నిదర్శనం—దీనికి శాస్త్రీయ ఉపమానంగా చూపించిన అద్భుతమైన సన్నివేశమే.

ఈ ఉపమానంలో ఒక పెద్ద పార్కు. అందులో ఒక సెంట్రిఫ్యూజ్ తిరుగుతూ ఉంటుంది. అందుమీద ఒక పిల్లవాడు. దాని వేగం బాగా హెచ్చేసరికి వాడు క్రమంగా జరిగిపోయి ఆ వలయం గోడలకు అంటిపెట్టుకు తిరుగుతూ ఉండిపోతాడు. అంతవరకూ వాడిని నేలమీద నిలబెట్టిన భూమ్యాకర్షణ ఈ వేగానికి అర్థంలేనిదై పోయి, భ్రమణ వేగంవల్ల సెంట్రిఫ్యూజ్ కి వచ్చిన కొత్తశక్తి వాడిని ఆకర్షించి నిలుపుకుంటుంది. అప్పుడు వాడి భూమి మారుతుంది. దాని కేంద్రం మారుతుంది. గిరగిర తిరుగుతున్న ఆ గోడమీద అతడు నడుస్తాడు! ఆ లోకం వేరు. పరిస్థితులు ఇందులోంచి అందులోకి తోసేశాయి. ★

వార్తావరణం

శ్రీ ప్రొడక్షన్స్ వారు ఒక చిత్రం శతదినోత్సవాలు జరుపుకొంటూ, కొత్తచిత్రం విడుదలకు సిద్ధం చేస్తున్నారు.

ఈ వారం వారి 'శబాష్ రాముడు' విజయ కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకొంటోంది. వీ రింతకుముందు తీసిన 'మంచి మనుసుకు మంచిరోజులు' కూడా మంచిమాట అనిపించుకుంది. ఈ రెండిటికీ దర్శకత్వం వహించిన సి. ఎస్. రావుగారే మూడో చిత్రం 'శాంతినివాసం' తీస్తున్నారు. సంక్రాంతికి విడుదలఅన్న విషయం విదితమే.

డిసెంబరు 16 నుండి 21 వరకు మైసూరులో కొన్ని ఔట్ డోర్ దృశ్యాలు తీసే నిమిత్తం 'శ్రీ' బృందం—సి. ఎస్. రావు, నటులు నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, సహనిర్మాత అశ్వత్థనారాయణ 15న బెంగుళూరు వెళ్ళారు.


* * *

మద్రాసులో శతదినోత్సవాలు జరుపుకొన్న 'కల్యాణపరిసు' సింహళంలో కూడా అపకే నడుస్తోంది అందుకని, అందులో హీరో జెమినీగణేశన్, ఉత్సవాలలో పాల్గొనడానికి వెళ్ళారు. ఆయనభార్య సావిత్రి గణేశన్ కూడా అక్కడ వారి ఆహ్వానాలు పురస్కరించుకుని వెళ్ళింది

ఎస్. వి. రంగారావుకూడా, సింహళం చూడాలన్న ఉత్సాహంతో పాస్‌పోర్టు తెప్పించుకొని, ఆ రోజున వారితో కలిసి వెళ్ళారు.

* * *

చాప్లిన్ భార్య ఊనా డిసెంబరు 8వ ఆడపిల్లను ప్రసవించింది 70 ఏళ్ళ వయసువాడు చార్లీచాప్లిన్ కు ఈ అమ్మాయి తొమ్మిదో సంతానం పదహారేళ్ళ క్రితం వివాహం చేసుకున్న ఊనావల్ల ఏడుగురు అంతకు పూర్వంఉన్న పిల్లలిద్దరు



హైదరాబాద్ మూవీస్ వారి తొలిచిత్రం "జల్సారాయుడు" నిర్మాణానికి ఇటీవల శ్రీ సారథీస్టుడియోలో ప్రారంభోత్సవంజరిగింది. కెమెరా స్విచ్ ఆన్‌చేస్తున్న బి. బి. లల్లా. దర్శకుడు చాణక్య. నటుడు జగ్గయ్య మొదలగువారిని చూడవచ్చు.

నవతారా 'పథం'

తెర తారాపథంలో సినిమా నిర్మాణం నడపడం చాలా ఖర్చుతో, అసాధ్యమైనపనితో కూడినదని భయపడి, బాధపడి, కొందరు కొత్తతారలను తయారుచేశారు. పలువురు ఆ కొత్తవారితో తీశారు. నాలుగడుగులు వేసేవరకే ఇది అంగీకర్యాను అని తేలిపోయింది. ఎటొచ్చీ దీనిపేరు వేరుట. నవతారాపథం. ఇందులో తారల రుసుములుకూడా తారాజువ్వల్లా పైకిలేచి ఆరంకెల రంకెలు ఆరంభించాయి.

ఈ కొత్తవాళ్ళలో చాలామందికి ఇంకా ఒక్క చిత్రం కూడా పూర్తికాకపోయినా పరిస్థితులనుబట్టి, వారి సామర్థ్యం గురించిన సదభిప్రాయంబట్టి గిరాకీ పెరిగిపోయింది. ఒక్కొక్కరికి పదారేసి చిత్రాలు ఉన్నాయి. అందుకని రుసుము పెరిగిపోయింది. ఈ రేట్లు నాలుగేళ్లనాడు, అప్పటి అగ్రశ్రేణి తారలు ఊహించుకున్నవి మాత్రమే.

కొత్తవారిలో ఆశాపరేఖ్ ఇప్పుడు లక్ష రూపాయలు తీసుకుంటోందని తెలుస్తూంది. ఆరేటుకు కొంచెం 'ఇటుగా' సయీదా ఖాన్ పుచ్చుకుంటుంది. 'లవ్ ఇన్ సిమ్లా' చిత్రంలో నాయిక సాధనకూడా ఈ దరిదాపుల్లోనే ఉందిట.

శ్రమపడి, సాహసించి ఈ కొత్తవారిని తెచ్చినవారుకూడా, ఇకనుండి ఈ ప్రకారమే ఇచ్చుకోవలసివస్తుంది. ఇకనుంచి పెద్దతారలకోసం తిరిగి వెంటపెట్టుకున్నట్టే వీరికోసమూ తిరగాల్సివస్తుంది. వీరూ మేటితారల పారంబాట్లలోనే సాగబోతున్నారు.

* * *

కొత్తనటులను పైకితెచ్చే వారిలో ముఖర్జీ ఫిల్మాలయ తరువాత చెప్పుకోతగ్గది అనుపమ్ చిత్ర. 'తలాక్'లో వీరు కామినీకదమ్‌ను మనోహరంగా తీర్చిదిద్దారు.

పృథు, జెక్స్‌కేర్ సినిమాస్కోప్‌లో తలపెట్టిన భారీచిత్రం 'రామాయణం'లో అన్నిపాత్రలకూ కొత్తవారినే తీసుకుంటారట. ఒక్క వేషానికికూడా పాతవారిని తీసికోరట.

* * *

కె. ఆసిఫ్ సాహసయాత్రాఫలం 'మొగలీ ఆజామ్' కుపడదోయేను. ఎన్నేళ్ళనుండింతో కచ్చితంగా తెలీదు. ప్రస్తుతం వాయిదాలమీద నడుస్తున్న ఈ చిత్రం తెరమీద కెక్కడానికి ఈయేడాది రెండుమూడు ముహూర్తాలు పెట్టి వాయిదా వేసుకున్నారు. కొత్తభాగాలు తీస్తున్నారు. కొన్ని మళ్ళీ తీస్తున్నారు. దానాదీనా, దిలీప్‌కుమార్ స్వంతచిత్రం 'గంగా జమునా' విడుదల అయేదాకా దీని ఆపుచేయాలని తీర్మానించారు ఇటీవల. ఆ రెంటికీ ఏమి సంబంధమంటే? రెండిటికీ పెట్టుబడిదారు ఒకరే. ★



'శోభా' ఫిలింస్ వారి తొలిచిత్రం 'తల్లి బిడ్డలు' డిసెంబరు 8 వ పారమౌంట్‌లో ప్రారంభోత్సవం జరిగింది. నటులు నాగయ్య, లింగమూర్తి, హేమలత, దర్శకుడు శ్రీనివాసరావు, రచయిత యాసవల్లి ఉన్నారు.

తమిళ నటుడు


ఎల్. నారాయణరావు మృతి

తమిళ చలనచిత్ర రంగస్థల హాస్య నటుడు ఎల్. నారాయణరావు తమ 65 వ ఏట డిసెంబరు 7 వ కాలధర్మం చెందారు.

నాటక రంగంమీద నుంచి పేరు గడించిన తరువాత, ఆయన సినిమాలో చేరి చాలా చిత్రాలలో నటించారు. ఆయన చిత్రాలలో చింతామణి, అపూర్వ సహోదరర్గళ్, అవ్వయార్ ఎన్నతగ్గవి.



బిన్నీ దుస్తులు ధరించే వనిత-నమితా సిన్హా అనుభవం





"ఆహా! సుందరీ! ఏ చీర ఎంత మనోహరంగా ఉంది! ప్రాగ్దేశ కళా వైభవమంతా దానిలో ఉట్టిపడుతున్నది" అని వెనీస్‌లో రయాల్టో బ్రిడ్జివద్ద నా వెంట ఉన్న ఒక ఇటాలియన్ కౌంట్ అన్నాడు. ఇటలీ దేశస్తులు మంచి చురుకైనవాళ్లు, ఉద్రేక స్వభావులు. కళా రసజ్ఞులు. ఆ రోజు నేను కట్టుకున్న చీర ఏదో తెలుసునా? అందమైన నా బిన్నీ సిల్కు చీరలలో ఒకటి. అందువల్ల ఆయన అంతగా మెచ్చుకున్నందుకు నేను ఆశ్చర్యపడలేదు!

ఏ సమయంలో అయినా మీరు అందంగా కనపడేటట్టు రాణించేది

బిన్నీ శుద్ధమైన సిల్కు చీర

జార్జెట్, క్రేప్, మెత్తని సిల్కులలో లభిస్తాయి!

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్ అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-2.

మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కో (మద్రాస్) లిమిటెడ్.

★ హరివంశం ★

(28-వ పేజీ తరువాయి)

గాయి. మోపరులను కలుపుకుంటూ ఆ గిత్తలు ఇప్పుడు వేగం తగ్గిస్తున్నాయి. అయినా ప్రయాణం శీఘ్రగతిని సాగుతోంది. యమునకు అన్ని వైపులా కోరళ్ళు వేసిన దొడ్లు; దొడ్లలో మేత మేసి వచ్చి 'ంతంగా సుఖంగా శయనించి, తిని వచ్చిన మేతను నెమరువేసుకుంటూ అరగన్నులు పెట్టిన ఆవులు; చుట్టూ వున్న ఎలలో నేమి, దూడల వంతులను నేమి గంతులు వేస్తూ దానితో ఒకటి పోరాటం ఆడుకుంటూ, కుమ్ముకుంటూ సంచరిస్తున్న దూడలు;—ఇట్లా మార్గం అంతా నయనానందదాయకంగా ఉంది. సూర్యుని కిరణాలు ములుకుల్లా పచ్చని ఆకులను పొడిచి, ంగులు చేసుకొని, ఉంగరాలుగా క్రిందికి వచ్చి, బండిమీద. బండిని లాగుతున్న గిత్తలమీద పడి, ములుకుత్తో నిమిత్తం లేకుండా త్తేజకు చురుకు పుట్టిస్తున్నాయి.

మధురలో మేడలమీద నిలబడివుండి చూస్తే, దూరంగా గోవర్ధనగిరి కొమ్ములు మేఘాలు స్థిమితాలై నిల్చినట్లు కన్పిస్తూ ంటాయి. ఆగిరి సమీప దేశంలో నే మంద వుంది. ఇప్పుడు ఆ దేశం నందునికి నయనతర్పణం చేస్తోంది. మందకు గూడా ఎటు చూచినా అడవులే—విరుతిశ్యాపదాలు, లతావల్లీ మహాద్రుమాలు, రమ్యాలు. గుమ్మళ్ళు మొదలైన అడవిపాదులు నేలమీద ప్రాకి, తర్వాత చెట్లమీదకు ఎగబ్రాకి, గోస్తనీ లతలతో దారిపోడుగునా వేసిన పందిళ్ళ వలె సుఖసంతర్పణ కారులై, ప్రయాణ పరిశ్రాంతాప నోదవాలై వున్నాయి. నదిలో కొన్ని కొన్ని చోట్లు రేవులు తేలి నతీర్థాలై, జలావతరణ మార్గాలై, గోవులకు సమ్ప్రచార సాధ్యాలై న్నాయి. ఆ అడవిలో కొన్ని పట్టులలో సింహాలు, సృగాల గాలు, వసామోదాసినిలు, వున్నట్లు చెబుతూ వుంటారు. అక్కడ డీ వేగంగా, శబిక మోపరులు అంతకన్నా వేగంగా ప్రయాణం గారు. కొన్ని చోట్ల వనం యావత్తు శార్దూల శబ్దాభిరుతము, నానా పక్షి సమాకులము అయి, విచిత్ర స్వర మేళాను కోశిగా వుంటుంది.

ఇంతలో అడవులు విరళాలై, సమీప జనపదావాసాన్ని తెల్పుతూ, గోవృష వత్స సంచార రమ్యమై, శబికాశకట గమిక్రియకు సుఖమై, నేల సమమై తోచింది. ఎటు చూచినా అంభారవాలు విన్పిస్తున్నాయి. ఆలకగాపులు అక్కడా, అక్కడ, స్వేచ్ఛగా పడుకొని వున్నాయి. తల్లుల నుంచి వేరై పోయిన దూడలను కాపరులు పేరు పేరునా పిలుస్తున్నారు. అవి పంచితిల్లుతూ, ఉల్లసిలి హుంకారాలు చేస్తూ ఉన్ముఖలైన తల్లులకు అభిముఖాలై హర్ష ప్రతినినాదాలు చేస్తూ, పొదలనుండి, ఒండొంటిని దాటుకుంటూ, కలుస్తూ, ఉత్సవసంచారాలు చేస్తున్నాయి. పెదలైన ఆవుల పశువుల బాగరు మిగిలి గరుకెక్కిన మెడలతో, వలుస మూపులతో, పెడద వీపులతో తోరంపు గంగడోళ్ళతో, ఒకటిని ఒకటి చెరనీయక గట్టిగా రంకెలు వేస్తూ కాలు ద్రవ్వి క్రోడాడుతూ అంబోతులు దర్పవికారాలు ప్రదర్శిస్తున్నాయి. ఆవుల పాలుపిడకాలని కొందరు ప్రేతలు మసిపట్టిన కుండలు పట్టుకు వస్తున్నారు. ఆమసి వారి శరీరానికి అంటుతున్నది. పాలుపిండుతుంటే, ఆవుల నోళ్ళ నుంచి నురువులు వారిమీద పడుతున్నాయి. పెయ్యలు రణాలు వేస్తే అది వారికి ఒంటికి అంటుకుంటోంది. ఆనుసులు, ఆ నురుగులు, ఆ రేణువులు వాళ్ళకు పెట్టని అలంకారాలౌతున్నాయి. వాళ్ళు పాలు పిదుకుతున్నారు. ఆపని పూర్తి అయిన తర్వాత పోరుత్రాళ్ళు, పలుపులు తలకు మెడలకు చుట్టుకుంటున్నారు. ఈలోగా దూడలు ఇటు అటూ పారిపోతున్నాయి. వారు వాటిని మళ్ళీ వెనుకు వస్తున్నారు.

అడవి గ్రామాల నుంచి కోడెలను కొనడానికి జట్టిగాళ్ళు వస్తారు. ఆకోడెలు ఒకపట్టాన అందవు. ప్రేతలు వల్లియలు వేసి వాటిని పట్టుకొని ఆ జట్టిగాళ్ళకు అప్పగిస్తున్నారు.

జబ్బు చేసిన పశువులు వుంటే, వాతలు వేసేందుకు చూడు గోడుంపులు, నోళ్ళు పగలదీసి మందులు పోయడంకోసం వాదోళ్ళు, కైత్యము చేసి మందగోడిగా వున్న పశువులకోసం ముకుబంతులు పుచ్చుకొని వచ్చి కొందరు ప్రేతలు వైద్యాలు చేస్తున్నారు.

కొన్ని ఆవులకు దూడలు వుండవు. కొన్ని దూడలను దగ్గరకు రానీయవు. అటువంటి ఆవుల పాలు పిండాలంటే అసలు వాటికి

★ హరివంశము ★

చేపు వచ్చేట్లు చెయ్యాలంటే, బ్రహ్మప్రళయం అవుతూ వుంటుంది. అప్పుడు క్రేపులు పిఱ్ఱవెట్టి, ముంగలుదల్లి, ఆ ఆవులను దుఃఖపరిచి చేపు ఎరింగిస్తున్నారు.

క్రేతలలో కొందరు నిత్యం కావళ్ళు మోయవలసి వుంటుంది. మోయగా, మోయగా, వాళ్ళ వలుదమూపులు కాయలుకాచి, కంగిపోతాయి. వాళ్ళ గోడా ముగుసవెన్నతో ఆ మూపులు మర్దనం చేసుకుంటూ వుంటారు. ఆ వెన్న తలకు రాచుకుంటూ వుంటారు. ఆ వెంట్రుకలు ముంగు మెత్తకపడేట్లు కవ్వించి తర్వాత గరుకెక్కుతాయి అప్పుడు వాళ్ళు ఆవెన్నను పిండివేస్తారు. తలలు మురిగ్గా వుంటాయేమో, ఆ వచ్చిన మడ్డి, నీచుకంపు కొడుతుంది. అప్పుడు వాళ్ళు యమునలోపడి ఈతలాడుతారు. ఒండ్రు మట్టితో తలలు రుద్దుకుంటారు.

మందలో నివసించే క్రేతల జీవితం అంతా అనుకున్నట్టు వుండదు. అడవి దొంగలువచ్చి అప్పుడప్పుడు మందలమీద, ఊళ్ళమీదపడి దోచుకుంటూ వుంటారు. వారితో పోరాటాలు జరుగుతూ వుంటాయి ఈ పోరాటాలలో దెబ్బలు తగిలినవాళ్ళు చాలామంది వున్నారు. ఈ దెబ్బలతోడు పోట్లపశువులు పొడిచినందువల్ల, అడవిక్రింపల క్రూరుడువల్ల, ఒడలెల్లా గంటుపడి వారి శరీరాలు గరుకుదేలి వున్నాయి. ఆ క్రేతలంతా అజానుబాహులు. ఎఱ్ఱ నెరల కన్నులవాళ్ళు. కపిలకన్నుల గోరోజనపు మూపులవాళ్ళు మంచెలో ఎలిసల చెడిదంపు గొంగెలులుంగులకట్టి పిల్లంగా క్రుమ్మెత్తూ వుంటారు.

క్రేతలలో జఘనస్త్రీలు ఇత్తడికడియాలు ధరిస్తారు. కంచు ఉంగరాలు పెట్టుకుంటారు. అవి చిలుమెక్కి చేతులను కెందామరలమీద ప్రాకిన నాచుతీగల్లాగా భాసిస్తూ వుంటాయి. ఆ పడుచులు ఆ చేతులతో కడవలు పట్టుకొని మంచినీళ్ళకోసం యమునకు పోతారు. స్తనవల్కలాలచేత కుత్తాలైన పయోధరాలను బిగించి కట్టిన కారణంచేత వారి బాహుమూలాలు రుచులు తేలి అద్దంకులను త్రెంచుకొని జిగిసొంపుల ఇంపులు నింపుతూ వుంటాయి. వారి ముఖాలకు ఒక్క గ్రుడితో కాలి పసిపోతుంది. చిల తెమ్మెరలువచ్చి చికిచికి వెంట్రుకలను కదులుస్తాయి. అవి వారి ముఖాలమీద అల్లలాడుతూ, చిరుమొగిలు మొలకలై బలిసిన కొరతలుపాటిగా నీటులపోతాయి. అలసటవల్ల ఆ ముఖాలు చెమర్చగా, ఆ చెమర్పులు తురంగలిస్తూ వుండగా, వారిలో గరువంపు వప్పి ఇట్టిదని తెల్పుతూ నిదుర ఊరుపులు తీయపులు చెలుతూ వుంటాయి. వారిలో వారు మాట్లాడుకుంటూ వస్తూ వుంటారు. పోతూవుంటారు. ఒంటరిగా ఎవ్వరూ రారు. జట్లు జట్లుగా వస్తారు. జట్లు జట్లుగా పోతారు. వారిలో వారు మాట్లాడుకుంటూ వుంటారు. ఆ మాటలలో వారిలోని తమకం ఇనుమడి అవుతూ వుంటుంది. అది ఇనుమడికాగా, పయోధరాలు వసివసి వణికిపోతాయి. పిఱుదులు భారమై బాధచెందుతాయి. చూపులు దీర్ఘ ప్రసారరమ్యాలవుతాయి. వ్యాపిస్తాయి. లోపల ప్రవేశిస్తాయి. ఇట్లా ఆ జఘనవ్రజసుందరీమణులు జలవాహికావృత్తి నవలంబించి, చూపరజంగమస్థలపద్మభ్రాంతిని, జంగమజలపద్మభ్రాంతిని కలిగిస్తు వుంటారు.

గరిమ కుటుంబినుల తీరు వేరు. అక్కడ కాంచనకంకణ ఝణఝణత్కారములు; కంఠసూత్ర సంఘటనములు; బాహా ఆందోళనలు; పయోధర సంఘర్షణములు; శ్రోణి సన్నాహన మృగుతగీతి మాధుర్యములు; మనోహర దధిమథనవ్యాపార జనితాయాసవదనాలగ్నఘనసముద్భూత అద్భుత సౌందర్య విప్రభాసముదీర్ణతలు; ఘృతతక్ర విక్రయములు; గృహ సేవములు; శిశు సమాశ్వాసనములు; బాలకభృత్యక భుక్తులు; మొదలైన పనులవల్లన చిడిముడిపాటు చెందు కుటుంబినులైన గోపికల ఉదాత్త చేష్టితములవల్ల మంద మందగాక, క్షీరసాగరకన్యకా కృపా కటాక్ష వీక్షామాలికాజాలికా మోహానంగా వుంటుంది. సర్వ ప్రకారంగా వుంటుంది. ఇట్లు తన తృణచ్ఛన్న ద్వారకవాటాలై, అనలక్షితవాసు సీమాలై, వాకిళ్ళ విశంకట శకట నికటార్పిత మకాలై, కాముపున్న చేతివా.నలచెత్తర్పితము, క్రొంకుతూవుం పాలవలన కలిగిన చూత్కార ధ్వనులచేత ముఖరితము, పసిలేగ కోసలు కొరికి వదిలి పెట్టిన కసవుచేత, ముసుసి కకేసములచేత, గబింగుమందర వేదికములచేత, జానపదులు మహానందకందళ్ళా! అచ్చు జీవన కేళిసాధోసములై, ఉదధికన్యా హృదయ మంథర సంచార యోగ్యతాసుందరాలై వున్నాయి.

మందనుండి అడవులదాకా భూమి యావత్తూ శకటాన్న విపులమై వుంటుంది. దారిపొడుగునా కంపలకొరళ్ళతోడి వ్రేపాకాలు బలిసివున్నాయి. నందుని పట్టణంబండి ఆ మార్గాన్ని ఘోషంలో ప్రవేశిస్తున్నది. ఆ ఘోషం పైన వర్ణించినవిధంగా శోభాయమానంగా వుంది. ఇంకా ఇట్లా వుంది. ఆవులపేడ కలికళ్ళాపి చల్లడంవల్ల, గోమయచూర్ణంతో నిండిపినట్లున్న వీధులు; తుష్టులు, పుష్టులు అయిన జనం; ఆ జనంచేత ఆలయిన రచ్చలు; రచ్చలవద్ద కాకపక్షాలు ధరించి ఆడుకుంటున్న పిల్లలు; పిల్లలను చూస్తూ, వీధులు కాస్తూ, తిరుగుతున్న ఆరెకు ఆరెకులతో తీయపులు మాట్లాడుతున్న గోపికలు. ఇట్టి వీధులనుదాటుకుంటూ నందుని పాటబండి వ్రజంలో ప్రవేశించింది. పెద్ద గోపవృద్ధులు ఎదుర్కొన్నారు. అభినందించి నందుడు వారిని కుశలప్రశ్నలు అడిగాడు. అధిక హృద్యం వారితో మాట్లాడాడు. ఆదరించాడు. ఇట్లా మాట్లాడుతూ మాట్లాడుతూ నందుడు బండిని తనవాకిట్లో నిల్పాడు. గోపకులు కలిసి వుదించారు. యశోద బండిదిగి పిల్లవాణ్ణి చేతుల్లోకి తీసుకుంది. వృద్ధగోపికలు పుత్రసమన్వితమైన యశోదకు నూతికామంగళం ఆచరించారు. నందుని హృదయం ఉప్పొంగిపోయింది. ఇంతలో రోహిణి బాలార్కసన్నిభుడైన పిల్లవాణ్ణి ఎత్తుకొని అక్కడికి వచ్చింది. నందుడు ఆవిడకు ప్రత్యుత్థానం చేసి మర్యాదలు చేశాడు. ప్రేమం అలరగా సంభావనం చేశాడు. ఆవిడ యశోద చేతుల్లోంచి పిల్లవాణ్ణి తన చేతుల్లోకి తీసుకొని, యశోదను వెంటబెట్టుకొని ఇంట్లోకి తీసుకువెళ్ళింది. ★

అమూల్య

(42-వ పేజీ తరువాయి)

చిన్నపిల్ల తనకు సాయంచేయాల్సి వచ్చిందిగదా” అని అంతరంగంలో కుమిలి కుమిలిపోయాడు.

“తప్పమ్మా, అలా డబ్బులు తీసి కొని వచ్చి యివ్వగూడదు. నేను తీసికోగూడదు. లోపలికి తీసికొని వెళ్లి దాచేసెయ్” అన్నారు.

పాపాయి నిరుగారిపోయింది. “తీ...సి...కో...కూ...డ...దా! మేష్టారూ!” అంటుంటే పాపగొంతు గద్గదికమయ్యింది.

క్షణంపాటు మేష్టారి యిష్టాయిష్టాలు ముష్టియుద్ధం చేసికొన్నాయి.

“అమాయికమయిన పాప హృదయం నొచ్చుకొంటుంది. ఫరవాలేదు. తీసికో” అంటోంది కో

పు మానవత్వపు ధర్మం.


"బాధపడినా లెఖ్కచేయకు" -టూంది అభిమానం. అభిమా —మానవత్వా లొక్కుమ్మడిగా గత్తు...డాయి ఆయన హృత్పీఠంపై. తేల్చుకోలేని అవస్థలో పాప చూశారు మేష్టారు. డబ్బులు ...లేదన్న అభిమానం అవ ...నం బాధవల్ల పాపకంటిలో రు నిలబడినాయి. ...లుగారిహృదయం కరగి ...ుంది. ఒక్కసారిగాలేచి పాపను ...తుల్లోకి తీసికొని "నీవెంత కరుణా ...వమ్మా! బాధపడకు తప్ప తీసికొంటాను." అన్నారు.

పాప విలాపవదనంపై విలాసం లాస్యం చేసింది. పెదవులపై హాసం విరిసింది. పాప చేయితెరిస్తే కలువ పూవు వికసించినట్లయ్యింది. రూపాయి తీసికొన్నారు పంతులు గారు—హృదయంలో కోటికేలు పొందిన దానికంటే ఎక్కువ ఆనందం అనుభూతమౌతుంటే......... తీసికొన్నతర్వాత "ఎక్కడిదమ్మా నీకీరూపాయి?" అన్నాడు.

"అమ్మ నాకిస్తే నేను దాచేసుకొన్నానండి" అంది. "సరే యివ్వాళకి చదువు చాలులే-బాగాచదువు." అని చెప్పి బయటికి వచ్చారు.

ఏదో మహత్తరకాంతిపుంజం ముందు బయటికి వచ్చినట్లుగా వచ్చి కళ్లు నులుపుకొన్నారు పంతులు గారు. యింతలో అతని మిత్రుడొకడు కనుపించాడు. అతన్ని పిలిచి ఒక రూపాయి అప్పు పుచ్చుకొన్నాడు. యింటికివెళ్లి పాపాయి-రూపాయిని జాగ్రత్తగా తన పుస్తకాల పెట్టెలో పాప ప్రేమ చిహ్నంగా దాచుకొన్నాడు. ఆ రూపాయి విలువ అమూల్యం. అందుకనే అప్పటినుంచి పంతులుగారు పాపాయిని "అమూల్య" అని పిలుచుకొనేవారు............ ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 10



ఆధారాలు


అడ్డం

1. ఒకగోజులో కాని, వారంలో కాని తగలడిపోదు.
4. పద! వినయంగా స్థానాన్ని ఆక్రమించు.
6. ఎందుకనో ముద్దరాలు మాట్లాడదు!
7. దివిటీ.
9. వానుడిలో మాట.
11. తోడేలు చర్మం తయుతుందా?
12. వారకి కొమ్ము తిరిగింది.
15 తిరగేస్తే లక్షణంగా ఉంటుంది.
17. ఔటకారం చుట్టుముంటుం దన్న మాట.
19. చిలిపితనంతో రాత!
21. ఇందాక మనకి కావలిసినవారిపుడుశత్రువు కావచ్చు.
23. మాయయా? కాదు.
24. వేసవిలో సమృద్ధిగా దొరుకుతుంది.
25. కళ్లల్లో పిల్లలా!

నిలువు

2. 16 నిలువుకూడా ఇదే.
3. కొండని చెల్లాచెదరు చేస్తే ఒక పాడుకు కూరగాయ వస్తుంది.
5. జవాబ్! నేనల్లాగా నీకు మిగలను! అని మొదటినుంచి-చెబుతూవచ్చిన గళం.
6. ఊరును మంచి చేసేదంటారు
7. చేతికి కొమ్ము విరగకొడితే పడుస్తుంది!
8 ఇంటిమీద హంగా, ఆర్భాటమా?
10. మాటపడి లేచేసరికి తలక్రిందులయింది!
11. తృతీయా విభక్తితో యుద్ధం ముచిహ్నం.
13. నెత్తురు.
14. ఉలికి చివర తీసేస్తే కోసుకుతుంది!
16. పదుగురి మాటమీద పలుకుకి నమ్మకమా?
17. అడవిలో అవదు!
18 అలకలో ఎగిరి విరిగిప శేది ఉంది.
20. తరవాత చూడండి.
22. మీ ఇష్టం! మీకు రుచించినా మానినా అటునుంచి పుచ్చుకున్నా ఎటైనా మాకొకటే!
23. బలపంతో వ్రాయకుండా తిప్పితే నీటిలో తేలుతుంది.

9-వ నుడిగటుకు జవాబులు



ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

'గారి' గారు సంసారంలో సహకారం పై వెలిబుచ్చిన భావాలో ఏకీభవించటానికి ఎవరికీ ఎలాంటి అభ్యంతరము వుండాల్సిన అవసరంలేదు. ఆమె అసలా వ్యాసాన్ని ఎవళ్నుద్దేశించి రాసిందీ స్పష్టంగానే తెలుస్తోంది; వనితలోకానికి మాత్రం కానే కాదనీ, కేవలం 'పురుష శ్రేష్ఠులు' కోసమేననీ! నిజానికి ఆమె వాదన తిరుగులేనిదే! స్త్రీలను 'మరబొమ్మల్ని'గా పరిగణించే పురుషులంతా 'గారి' గారి హితోపదేశాన్ని తప్పకుండాశిరసావహించాల్సిందే! కాని, ఇంతకీ, నిర్మొహమాటంగా చెప్పాలంటే, 'సంసారంలో సహకారం' అనేది కేవలం భర్త ప్రవర్తన్నిబట్టే వుండదు. తమ భర్తల అభిరుచుల్ని ఆశయాల్ని అర్థం చేసుకోలేక, అభినందించలేక, చిరాకు కలిగించే అసూయతో ఆధారంలేని అనుమానాల్తో, మనసుల్ని నొప్పించే మాటల్తో, హృదయాల్ని గాయపరిచే వ్యాఖ్యానాల్తో, వారికి తమకి కూడా శాంతి సుఖాలు లేకుండా చేసే భార్యామణుల ప్రసక్తి తకపోవటంలో 'గారి' గారిపుద్దేశ మేమిటో? నూటిగా చెప్పక పోయినా. మొత్తంమీద భార్యలందరూ సుగుణఖనులేననీ, ఇక పోతే ఎటొచ్చీ, భర్తలే పరమ దుర్మార్గులనీ, 'గారి' గారి దృఢాభిప్రాయమైనట్లు నపడుతోంది. అంత మాత్రంచేతనే పక్షపాతాన్నామెను ఆపాదించటం ఒకవేళ అన్యాయమేమో ననుకున్నా, వున్న యథార్థంలో ఆమె కొంత వరకే బయట పెటిందనటం మటుకు సమంజసమే కాగలదు.

ఎస్. హెచ్. సీతారామశర్మ, (గుంటూరు)

* * *

'పరిశీ పలహా' నిజమేగాని ఇంకొక విషయం ఉంది. అదేమిటంటే పురుషుని కోసం స్త్రీ తన 'అహం' ఎలా త్యాగం చెయ్యాలో అలాగే స్త్రీకోసం కూడా పురుషుడు తన అహం కొంత త్యాగం చెయ్యాలి. ఒకరు రెండవ వారికన్న గొప్పవారనే భావం ఉంటే సంసారం నరకప్రాయం అయిపోతుంది. ఈ విషయం జ్ఞాపకం ఉంచుకొని, ఇద్దరూ సమానమే ననుకొంటే, సంసారంలో ఏ విధమైన భేదాభిప్రాయాలు రావని నా ఉద్దేశ్యం.

గా. జగన్నాథం, (యలమంచిలి).

చప్పున చెప్పుకోండి

42-వ పేజీలో ప్రశ్నలకు

జవాబులు

1. వేములవాడ భీమకవి, 2. విలియం సిరోకీ, 3. గంగా 4. పనప్పాకం ఆనందాచారా, 6. నల్లమలకొం

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.